వైఎస్సార్ రైతు దినోత్సవం

నేడు అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గంలో,
రాష్ట్ర స్థాయి రైతు దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని
పంట నష్టపోయిన రైతన్నలకు బీమా పరిహారం పంపిణీ,
నూతనంగా నిర్మించిన అగ్రి ల్యాబ్స్ ప్రారంభించనున్న
గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి.



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

8-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 158, పేజీలు : 10+4 వెల : 6.50



వైఎస్సార్ రైతు దినోత్సవం

నేడు అందిస్తున్న రూ.1,117.21 కోట్లతో
కలిపి ఈ నాలుగేళ్లలో మన జగనన్న
ప్రభుత్వం 54.48 లక్షల మంది రైతన్నలకు
"డా. వైఎస్సార్ ఉచిత పంటల బీమా"
క్రింద అందించిన
మొత్తం పరిహారం అక్షరాలా
రూ.7,802.05 కోట్లు..


మహానేత, రైతు బాంధవుడు, దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి జయంతి ని పురస్కరించుకొని ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న..



# వైఎస్సార్ రైతు దినోత్సవం

**రాష్ట్ర, జిల్లా, మండల మరియు రైతు భరోసా కేంద్రాల స్థాయిలో వేడుకగా ఉత్సవాలు..!**
**పంట నష్టపోయిన రైతన్నలకు బీమా పరిహారం పంపిణీ,**
**నూతనంగా నిర్మించిన అగ్రి ల్యాబ్స్ ప్రారంభం..**

నేడు అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గంలో, రాష్ట్ర స్థాయి రైతు దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని 2022 ఖరీఫ్ లో పంటలు నష్టపోయిన 10.20 లక్షల మంది రైతన్నలకు చెప్పిన మాట ప్రకారం క్రమం తప్పకుండా ఈ ఖరీఫ్ ప్రారంభంలోనే రూ.1,117.21 కోట్ల బీమా పరిహారాన్ని బటన్ నొక్కి రైతన్నల ఖాతాల్లో నేరుగా జమ చేయడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకాల నాణ్యత నిర్ధారణ కోసం రూ.63.96 కోట్ల వ్యయంతో నిర్మించిన 52 డా.వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లను కూడా నేడు ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి...

## వరుసగా నాలుగో ఏడాది..
## డా.వైఎస్సార్ ఉచిత పంటల బీమా..

నేడు అందిస్తున్న రూ.1,117.21 కోట్లతో కలిపి ఈ నాలుగేళ్లలో మన జగనన్న ప్రభుత్వం 54.48 లక్షల మంది రైతన్నలకు " డా. వైఎస్సార్ ఉచిత పంటల బీమా" క్రింద అందించిన మొత్తం పరిహారం అక్షరాలా రూ.7,802.05 కోట్లు..

దేశంలో ఎక్కడా లేని విధంగా రైతన్నలపై ఒక్క రూపాయి కూడా ఆర్థిక భారం లేకుండా,
రైతుల తరపున పూర్తి ప్రీమియం బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుని..
సాగు చేసిన ప్రతి ఎకరాన్ని ఈ-క్రాప్ లో మన గ్రామంలో మన ఆర్బీకేల ద్వారా నమోదు చేయించి,
నోటిఫైడ్ పంటలకు "డా.వైఎస్సార్ ఉచిత పంటల బీమా" ద్వారా బీమా రక్షణ కల్పిస్తూ..
ఒక సీజన్ లో జరిగిన పంట నష్టానికి మరుసటి ఏడాది అదే సీజన్ ప్రారంభంలోనే
క్రమం తప్పకుండా పరిహారం చెల్లిస్తున్న మన జగనన్న ప్రభుత్వం..



### పంటల బీమా చెల్లింపు వివరాలు

| గత ప్రభుత్వం (5 ఏళ్లలో) | | | జగనన్న ప్రభుత్వం (ఈ 4 ఏళ్లలోనే) | | |
|---|---|---|---|---|---|
| సంవత్సరం | లబ్ధిదారులు లక్షల్లో | పరిహారం రూ. కోట్లలో | సంవత్సరం | లబ్ధిదారులు లక్షల్లో | పరిహారం రూ. కోట్లలో |
| 2014-15 | 1.03 | 132.24 | మనం చెల్లించిన గత ప్రభుత్వ బకాయిలు | 6.19 | 715.84 |
| 2015-16 | 4.35 | 339.70 | 2019-20 | 9.48 | 1,252.18 |
| 2016-17 | 8.70 | 954.75 | 2020-21 | 13.00 | 1,739.00 |
| 2017-18 | 6.77 | 720.60 | 2021-22 | 15.61 | 2,977.82 |
| 2018-19 (పూర్తిగా చెల్లించలేదు) | 10.00 | 1,263.91 | 2022(ఖరీఫ్) | 10.20 | 1,117.21 |
| మొత్తం | 30.85 | 3,411.20 | మొత్తం | 54.48 | 7,802.05 |

## డా.వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్స్..

విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తదితర వ్యవసాయ ఉత్పాదకాల నాణ్యత నిర్ధారణ కోసం రూ. 213.27 కోట్ల వ్యయంతో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో 147, జిల్లా స్థాయిలో 10 పరీక్ష ల్యాబరేటరీలు, 4 రీజనల్ కోడింగ్ సెంటర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన జగనన్న ప్రభుత్వం..

ఇప్పటికే మొదటి దశలో 75 ల్యాబ్ ల ప్రారంభం.. నేడు ప్రారంభిస్తున్న 52 ల్యాబ్ లతో కలిపి ఇప్పటి వరకు 127 ల్యాబ్ లను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చిన జగనన్న ప్రభుత్వం..



వ్యవసాయ సంబంధిత సలహాలు, సూచనలు, ఫిర్యాదులకై
టోల్ ఫ్రీ నంబర్
**155251**
ను సంప్రదించండి

**రైతన్నల కోసం రాజన్న ఒక అడుగు వేస్తే.. జగనన్న మరో రెండడుగులు ముందుకు...**

మరిన్ని వివరాల కోసం త్రిప్పి చూడండి

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో రాష్ట్రస్థాయి "వైఎస్సార్ రైతు దినోత్సవం" కార్యక్రమంలో 8 జులై, 2023 నాడు ఉదయం 9.30 గంటలకు పాల్గొంటారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# వ్యవసాయాన్ని పండుగ చేస్తూ.. రైతన్నకు అండగా జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మక కార్యక్రమాలు..



## వైఎస్సార్ రైతు భరోసా-PM KISAN

దేశంలో ఎక్కడా లేని విధంగా సొంత భూమి సాగు చేసుకుంటున్న రైతులతో పాటు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కౌలు రైతులు, RoFR(అటవీ), దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న రైతన్నలకు కూడా పంట పెట్టుబడి ఖర్చు భారాన్ని తగ్గించేలా "వైఎస్సార్ రైతు భరోసా" క్రింద ఏటా 3 విడతల్లో (మే, అక్టోబర్, జనవరి నెలల్లో) మొత్తం రూ.13,500 రైతు భరోసా సాయం అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..



## రైతు భరోసా కేంద్రాలు

విత్తనం నుండి పంట విక్రయం వరకు రైతన్నకు అన్ని సేవలు గ్రామంలోనే అందించే వన్ స్టాప్ సెంటర్లుగా రాష్ట్రవ్యాప్తంగా 10,778 రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకే) ఏర్పాటు.. నకిలీలకు అడ్డు కట్ట వేస్తూ ఆర్బీకేల ద్వారా ప్రభుత్వంచే ధృవీకరించబడిన కల్తీలేని నాణ్యమైన విత్తనాలు, నాణ్యమైన ఎరువులు, నాణ్యమైన పురుగు మందులు, ఈ-క్రాప్, పంటల బీమా, సున్నా వడ్డీ పంట రుణాలు, పంట కొనుగోలు కేంద్రాల సేవలు.. సూచనలు, సలహాలు ఇస్తూ, చేయి పట్టుకు నడిపిస్తూ..



## వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాలు

చక్రవడ్డీల పద్మవ్యూహంలో చిక్కుకుని అన్నదాతలు అప్పుల ఊబిలో పడిపోకుండా వారికి అండగా నిలుస్తూ.. ఈ-క్రాప్ డేటా ఆధారంగా లక్ష రూపాయల లోపు పంట రుణాలు తీసుకునేందుకు సహకరిస్తూ ఏడాది లోపు ఆ రుణాలు తిరిగి చెల్లించిన రైతన్నలకు "వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల పథకం" క్రింద వడ్డీ రాయితీని నేరుగా రైతన్నల ఖాతాల్లో జమ చేస్తున్న జగనన్న ప్రభుత్వం..



## రైతన్నలకు ఇన్‌పుట్ సబ్సిడీ

ప్రకృతి విపత్తుల వల్ల పంట నష్టపోయిన రైతన్నలకు సత్వర ఉపశమనం కల్పిస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ సీజన్ లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగానే క్రమం తప్పకుండా "ఇన్‌పుట్ సబ్సిడీ" అందిస్తున్న జగనన్న ప్రభుత్వం.. ఈ-క్రాప్ డేటా ఆధారంగా శాస్త్రీయంగా పంట నష్టాల అంచనా.. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ సచివాలయాల్లో జాబితాలు ప్రదర్శించి మరీ వాస్తవ సాగుదార్లకు పంట నష్ట పరిహారం..





## ధాన్యం సేకరణ..

రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా, గతంలో ఎన్నడూ జరగని విధంగా రైతన్నకు కనీస గిట్టుబాటు ధర ఖచ్చితంగా వచ్చేలా చేస్తూ, దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఆర్బీకేలతో అనుసంధానించి నేరుగా కల్లం వద్దే ధాన్యం కొనుగోలు.. GLT (గోనె సంచులు, ధాన్యం లోడింగ్ కు హమాలీ ఖర్చులు, ధాన్యాన్ని కల్లం నుండి కేటాయించిన మిల్లుకు చేర్చే వరకు రవాణా) ఛార్జీలు రూపేణా క్వింటాల్ కు MSPకి అదనంగా మరో రూ. 300 కూడా ఇస్తున్న జగనన్న ప్రభుత్వం.. లంచాలకు తావులేకుండా 21 రోజుల్లోనే నేరుగా రైతన్నల ఖాతాలకు ధాన్యం డబ్బులు జమ..



## వైఎస్సార్ యంత్ర సేవా పథకం

ప్రతి ఆర్బీకేలో ఉండేలా, మీ గ్రామంలోనే తక్కువ అద్దెకే సాగు యంత్రాలు, పనిముట్లు అందుబాటులో ఉంచి, వారికి మంచి జరిగేలా రూ. 2,016 కోట్ల వ్యయంతో ఆర్బీకే స్థాయిలో ఒక్కొక్కటి రూ. 15 లక్షల విలువ గల 10,750 వైఎస్సార్ యంత్ర సేవా కేంద్రాలు, వరి ఎక్కువగా పండించే 20 జిల్లాల్లో ఒక్కొక్కటి రూ. 25 లక్షల విలువ గల కంబైన్ హార్వెస్టర్లతో కూడిన 1,615 క్లస్టర్ స్థాయి యంత్ర సేవా కేంద్రాల ఏర్పాటు.. రైతులే గ్రూపులుగా ఏర్పడి ఏ కంపెనీనుండైనా కొనుగోలు చేసుకునే స్వేచ్ఛనిస్తూ..



## వైఎస్సార్ ఉచిత వ్యవసాయ విద్యుత్తు పథకం..

వ్యవసాయానికి పగటిపూట 9 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్.. సరఫరాలో నాణ్యత పెంచేందుకు మరో రూ.1,700 కోట్లతో ఫీడర్లు, సబ్ స్టేషన్లను ఆధునీకరించి మరీ ఇస్తున్న జగనన్న ప్రభుత్వం.. రానున్న 30 ఏళ్ల పాటు రైతన్నలకు ఉచిత వ్యవసాయ విద్యుత్తుకు ఢోకా లేకుండా SECI తో ఒప్పందం చేసుకుని మరీ 10 వేల మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి చర్యలు.. ఆక్వా రైతులకు లబ్ధి కలిగేలా యూనిట్ కరెంట్ కేవలం రూ.1.50కే సరఫరా..



## జగనన్న పాల వెల్లువ ..

మూతబడిన సహకార డెయిరీలను సైతం తెరిపిస్తూ, పాడి రైతులకు మంచి చేసేందుకు దేశంలోనే అతి పెద్ద పాడి సహకార సంస్థ అమూల్ తో ఒప్పందం.. మధ్య దళారులు, కమీషన్ ఏజెంట్లకు స్వస్తి పలుకుతూ మహిళా డెయిరీ సహకార సంఘాల ద్వారా పాల సేకరణ.. పాలకు ప్రతి 10 రోజులకు ఒకసారి అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాలకు నేరుగా నగదు జమ.. "జగనన్న పాల వెల్లువ" ద్వారా పాడి రైతులకు లీటర్ గేదె పాలకు రూ. 22 వరకు, ఆవు పాలకు రూ. 11 వరకు అదనపు ఆదాయం.. గత రెండేళ్లలో అమూల్ 8 సార్లు ధరలు పెంచడంతో పెరిగిన రేట్లు..

## ఇది కేవలం రైతన్నల సంక్షేమం కోసం జగనన్న ప్రభుత్వం ఈ 4 ఏళ్లలో చేసిన వ్యయం..

## ఇదీ గత ప్రభుత్వ 5 ఏళ్లలో వ్యవసాయ రంగ దుస్థితి..

| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య లక్షల్లో | అందించిన మొత్తం రూ. కోట్లలో | పథకం వివరాలు |
|---|---|---|---|
| వైఎస్సార్ రైతు భరోసా - PM KISAN | 52.38 | 30,985.30 | లేదు.. రైతన్నకు సకాలంలో సాయం అందించాలన్న ఆలోచనే లేదు.. రూ. 87 వేల కోట్ల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని 2014లో మాటిచ్చి దిగిపోయే నాటికి రూ.15 వేల కోట్లు మాత్రమే విదిలించిన వైనం.. |
| డా॥ వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 54.48 | 7,802.05 | బీమా క్లెయిమ్‌లు ఎప్పుడొస్తాయో, ఎంతొస్తాయో తెలియని పరిస్థితి..! ప్రీమియం సైతం రైతులే చెల్లించాల్సిన దుస్థితి.. |
| రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ | 22.74 | 1,965.43 | ఈ- క్రాప్ లేదు.. అశాస్త్రీయంగా పంట నష్టాల అంచనా.. రైతన్నలు ఆఫీసులు, మధ్య దళారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా పరిహారం అందుతుందో లేదో తెలియని దుస్థితి.. |
| కల్లం వద్దే ధాన్యం కొనుగోలు.. రైతులకు ఉచితంగా ఇస్తున్న గన్నీ బ్యాగులు, లేబర్, ట్రాన్స్‌పోర్ట్ (GLT) వ్యయం.. | 32.78 | 58,773.29 81.65 | ఏ రోజూ MSP దక్కలేదు.. ఏడాదికి సగటున కొనుగోలు చేసింది కేవలం రూ.8,000 కోట్ల ధాన్యమే.. కొనుగోలు చేసిన వాటికి చెల్లింపులు ఎప్పుడొస్తాయో, ఎంతొస్తాయో తెలియని అయోమయ పరిస్థితి.. లేబర్, ట్రాన్స్‌పోర్ట్ సంగతి దేవుడెరుగు.. గన్నీ బ్యాగులకు కూడా దిక్కులేని దుస్థితి.. మిల్లర్ల, దళారుల చేతులు తడపాల్సిన వైనం.. |
| ఇతర పంటల కొనుగోలు (నేటి వరకు) | 61.63 | 7,742.19 | |
| మనం చెల్లించిన గత ప్రభుత్వ ధాన్యం సేకరణ బకాయిలు.. | | 960.00 | |
| ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ | | 41,266.00 | వేళాపాళా లేకుండా రైతులకు విద్యుత్ సరఫరా.. నాణ్యత లోపం కారణంగా మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయిన దయనీయ స్థితి.. ఉచిత విద్యుత్‌ను నీరుగారుస్తూ రూ. 8,845 కోట్లు బకాయి పెట్టిన పరిస్థితి.. |
| ఫీడర్లు, సబ్ స్టేషన్ల ఆధునీకరణ.. | | 1,700.00 | |
| గత ప్రభుత్వ కరెంటు బకాయిలు (మనం మన మీద వేసుకున్నది) | | 8,845.00 | |
| ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ | | 3,093.00 | ఎన్నికలకు 2 నెలల ముందు వరకు సబ్సిడీయే లేదు.. ఆ తర్వాత కూడా రూ. 2 లకే యూనిట్ విద్యుత్ ఇస్తామని చెప్పి రూ. 451.77 కోట్లు ఎగ్గొట్టిన దుస్థితి.. |
| శనగ రైతులకు బోనస్ | | 300.00 | లేదు |
| సూక్ష్మ సేద్యం, పండ్ల తోటల అభివృద్ధి | 5.66 | 2,639.15 | తమవారికి, తమ వర్గానికే మేలు కలిగేలా చర్యలు.. |
| ఆయిల్ పామ్ రైతులకు సబ్సిడీ | 0.37 | 171.87 | ఇచ్చింది అరకొర.. |
| వైఎస్సార్ యంత్రసేవా పథకం | | 1,052.42 | గతంలో అరకొర ట్రాక్టర్లు పంపిణీ.. ప్రజాప్రతినిధులు ట్రాక్టర్ల డీలర్లతో కుమ్మక్కై స్కీమ్ ల పేరుతో స్కామ్‌లు.. |
| విత్తన సబ్సిడీ | 67.38 | 1,173.33 | సమయానికి విత్తనాలు అందించింది ఏనాడూ లేదు.. నాసిరకం విత్తనాలు.. చేంతాడంత క్యూలలో మండల కేంద్రాల వద్ద రోజుల తరబడి ఎదురు చూపులు.. |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు | 73.88 | 1,834.55 | రైతులకు రూ.1,180 కోట్ల వడ్డీ బకాయిలు పెట్టి సున్నా వడ్డీ పథకాన్ని నిర్వీర్యం చేసిన దుస్థితి.. |
| గత ప్రభుత్వం చెల్లించాల్సిన విత్తన బకాయిలు (మనం చెల్లించింది) | | 384.00 | బకాయిలు పెట్టిన వైనం.. నాసిరకం విత్తనాలు, కల్తీ పురుగు మందులు, ఫెర్టిలైజర్లు.. తమకు అనుకూలంగా ఉన్న కంపెనీలకే లబ్ధి కలిగేలా చర్యలు.. |

**మొత్తం రూ. 1,70,769.23 కోట్లు**

శ్రీ.కాకాణి గోవర్ధన్ రెడ్డి,
వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ & ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
8-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 158, పేజీలు : 10+4 వెల : 6.50

**రివాల్వర్‌తో కాల్చుకొని డిఐజి ఆత్మహత్య** 5లో

**పరువు నష్టం కేసులో రాహుల్‌కు చుక్కెదురు**


శుక్రవారం ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ బోగీలు దగ్ధమవుతున్న దృశ్యం

# భగ్గుమన్న ఫలక్‌నుమా

● పూర్తిగా దగ్ధమైన 3 బోగీలు ● ఏడు బోగీలకు వ్యాపించిన మంటలు ● పొగలు చూసి చైన్ లాగడంతో తప్పిన పెను ప్రమాదం ● ప్రాణ నష్టం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు ● లగేజి వదలి, రైలునుండి దూకి పరుగులెత్తిన ప్రయాణికులు

## ప్రమాదమా.. విద్రోహమా?

ఫలకనుమా ఎక్స్‌ప్రెస్‌లో రైల్లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదం ప్రమాదవశాత్తు జరిగిందా లేక విద్రోహ కుట్ర కారణమా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఎస్‌ఫోర్ బోగీలో మంటలు చెలరేగడానికి సిగరేట్ కాల్చడం లేక సెల్‌ఫోన్ చార్జింగ్‌తో షార్ట్‌సర్క్యూట్ అయ్యిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చార్జింగ్ పాయింట్ వద్ద సిగరేట్ కాల్చిన వ్యక్తిని తోటి ప్రయాణికులు వారించినా వినిపించుకోలేదని చెబుతున్నారు. మరికొంత మంది ప్రయాణికులు ఎస్4 భోగిలో ఒక బ్యాగ్‌లో నుండి పొగలు వస్తున్నాయని ప్రయాణికులు చెప్పారని తెలిపారు. ఎవ ≫7


మంటలను ఆర్పుతున్న సహాయక సిబ్బంది

**భువనగిరి, జులై 7, ప్రభాతవార్త :** హౌరా నుండి సికింద్రాబాద్ వెళ్తున్న ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగాయి. మూడు భోగీలు పూర్తిగా దగ్ధం కాగా మరో నాలుగు భోగీలకు మంటలు అంటుకుని పాక్షికంగా దగ్ధమయ్యాయి. రైల్లో వస్తున్న పొగలను చూసిన ఒక ప్రయాణికుడు చైన్ లాగడంతో వెంటనే డ్రైవర్ రైలును నిలిపివేశాడు. ఈ నేపథ్యంలో మిగతా ప్రయాణికులంతా తీవ్ర భయాందోళనలతో అప్రమత్తమై వెంట ఉన్న బ్యాగులను విలువైన వస్తువులను వదిలిపెట్టి పిల్లా పాపలతో బ్రతుకు జీవుడా అంటూ రైలు డబ్బాల నుండి బయటకు దూకి ప్రాణాలను కాపాడు కున్నారు. ఈ ఘటన శుక్రవారం బీబీనగర్ ≫7

## నదుల అనుసంధానానికి
# సత్వర చర్యలు



### పోలవరం నిర్మాణం పనులు వేగిరం
### గోదావరి- కృష్ణా-పెన్నా లింక్‌కు ప్రభుత్వం ప్రణాళిక
### కరవు ప్రాంతాల్లో కాలువల అనుసంధానానికి చర్యలు: ముఖ్యమంత్రి జగన్

**విజయవాడ,జులై7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతిపాదిత నదుల అనుసంధానికి ఏపీ ప్రభుత్వం క్రియాశీలకంగా చర్యలు చేపట్టనున్నది. ఇప్పటికే ఈ క్రమంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణపనులు వేగవంతం చేసేందుకు ఏపీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలను తీసుకుంటుంది. అడ్డంకులను సైతం అధిగమించి ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగిస్తుంది. ఈ ప్రాజెక్టు తొలిదశ నిర్మాణం పూర్తికి కేంద్రం ద్వారా సుమారు 17,500 కోట్లు నిధుల మంజూరుకు సీఎం జగన్ కృషి చేస్తున్నారు. అందుకు కేంద్రం అంగీకరించి, ఈ నెలాఖరులో ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలపై చర్యలు తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఇటీవల సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీని కలిసి పోలవం ప్రాజెక్టుకు రూ.12,911కోట్లు నిధులు తక్షణంవిడుదల చేయమని అభ్యర్ధించారు. ప్రాజెక్టు ధయాప్రం పనులు జరుగుతున్నారు. ఈప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను కృష్ణానదితో అనుసంధానం చేస్తోంది. ఈ క్రమంలోనే గోదావరి- కృష్ణా-పెన్నా నదులను అనుసంధానం ప్రతిపాదనపై ఏపీ ప్రభుత్వం పరిశీలనలో ఉంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం కార్యాచరణ దిశలో ఉంది. సీఎం జగన్ ఆదేశాల మేరకు చేపట్టే దిశ చర్యలు తీసుకున్నారు. ఇప్పుడు ఈ ప్రాజెక్టు పనులు ముమ్మరం చేసే దిశలో ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర సాగు, మంచినీటి అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉంది. ఇందులో భాగంగా నదుల అనుసంధానంపై వచ్చిన ప్రతిపాదనలను ప్రణాళికాయుతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఈ విషయంలో పనులు అత్యంత వేగవంతంగా జరగాలన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా అధికారయంత్రాంగం కార్యచరణ ప్రణాళికను రూపొందిస్తుంది. ఆదిశలో పనులు ≫7

# పనితీరు మెరుగు పరచుకోండి
## లేకుంటే నియోజకవర్గ ఇన్‌చార్జిలను మార్చేస్తాం: సిఎం

**విజయవాడ,జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాభిప్రాయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రతినిధులు నడుచుకోవాలని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. ఆయా నియోజకవర్గంలోపార్టీ పరిధిలో నాయకులంతా సమన్వయంతో ముందడుగు వేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గం నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామన్నారు. ప్రజలు మనది పనిచేసే ప్రభుత్వం అన్న నమ్మకంతో ఉన్నారు. వారికిచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేస్తున్నందుకు మళ్ళీ మనలను అధికారంలో చూడాలనుకుంటున్నారన్నారు. ఏపీలో తాజా రాజకీయ పరిస్థితులపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలక సమావేశం నిర్వహించారు. ఈ రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, తాజా పరిస్థితులపై సలహాలను అధికారపార్టీకి, ప్రభుత్వానికి అందిస్తున్న ఐప్యాక్ టీమ్ ఇన్‌చార్జి రిషిరాజ్, ఆ సంస్థకు చెందిన పలువురు కీలక సభ్యులు, వైకాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితు ≫7

## ఎపి ఇసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్
### 14 నుంచి రిజిస్ట్రేషన్

**విజయవాడ,జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులు ఇంజినీరింగ్ రెండో సంవత్సరంలో నేరుగా ప్రవేశించేందుకు నిర్దేశించిన ఎపీఈసెట్2023కౌన్సిలింగ్ షెడ్యూల్‌ను ఆ సెట్ కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి శుక్రవారం విడుదల చేసారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ జూలై10వ తేదదీన విడుదలవు తుంది. ఈసెట్ 2023 అర్హత సాధించిన విద్యార్ధులకు ఏపీ ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ రుసుము చెల్లింపు కోసం జూలై 14 నుండి 17వ తేది వరకు నాలుగు రోజుల పాటు అవకాశం ఉంటుంది. ధృవీకరణ పత్రాల వెరిఫికేషన్స్ కోసం జూలై 17 నుండి 20వ తేదీ వరకు నిర్దేశించారు. విద్యార్ధులు ఆప్షన్ల ఎంపిక కోసం 19వ తేదీ నుంచి 21 వరకు మూడు రోజులు కేటాయించారు. ఆప్షన్ల మార్పు కోసం 22వ తేదీ అవకాశం కల్పించారు. జూలై25వ తేదీన సీట్లును కేటాయిస్తారు. ఆగస్టు1 నుంచి తరగతులు ప్రారంభిస్తారు. సీట్లువచ్చిన వారు ఈ నెల 30వ తేదీ వరకు తమకు కేటాయించిన ≫7

# నేటి నుంచి సిఎం జగన్ అనంతపురం, కడప పర్యటన
## మూడురోజులపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

**విజయవాడ,జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మూడు రోజుల పాటు అనంతపురం, వైఎస్సార్ కడపజిల్లాల్లో పర్యటించనున్నారు. సీఎం జగన్ ఈనెల 8 నుంచి జూలై10 వరకు సీఎం జగన్ పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. జూలై8వ తేదీన ఉదయం 8 గంటల ప్రాంతంలోని సీఎం వైఎస్ జగన్ తాడేపల్లిలోని తన నివాస గృహం నుంచి బయలుదేరి అనంతపురం జిల్లాకు బయలుదేరతారు. కల్యాణదుర్గం చేరుకుని ఏపీ మోడల్ స్కూల్‌లో సమీపంలో సభావేదిక వద్దకు చేరకుని డాక్టర్ వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తారు. దివంగత డాక్టర్ వైఎస్సాఆర్ జయంతి సందర్భంగా రైతు దినోత్సవంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. తరువాత ఖరీఫ్-2022లో పంట నష్టపోయిన రైతులకు బీమా పరిహారాన్ని బటన్ నొక్కి వారిఖాతాల్లో సీఎం జగన్ జమచేయనున్నారు. ఆ కార్యక్రమం ముగిసిన తరువాత ఆయన మధ్యాహ్నం 2.05గంటలకు వైఎస్సాఆర్ జిల్లా ఇడుపులపాయ వైఎస్సార్ ఘాట్ వద్ద జగన్ నివాళులర్పించనున్నారు. అనంతరం ఇడుపులపాయలోని తన నివాసానికి సీఎం జగన్ చేరుకుంటారు. ఈ నెల 9న కడప జిల్లా పర్యటన రెండవ రోజులో భాగంగా గండికోటకు జగన్‌కు చేరుకుంటారు. గండికోట వద్ద ఒబెరాయ్ హోటల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఆపై వ్యూపాయింట్‌ను పరిశీలించనున్నరు. ఆ తరువాత పులివెందుల చేరుకుంటారు. నూతనంగా నిర్మించిన పురపాలక సంఘం భవనాన్ని సీఎం జగన్ ప్రారంభిస్తారు. పులివెందుల రాణితోపు చేరకుని నగరవ నాన్ని ప్రారంభిస్తారు. అక్కడ నుంచి గరండాల రివర్ ఫ్రెంట్ చేరుకుంటారు. గరండాల ≫7

## వస్త్ర వ్యాపారులపై దాడి కేసులో నిందితుల అరెస్ట్

**విజయవాడ క్రైం,జులై 7,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కల్గించిన సత్యసాయి జిల్లా ధర్మవరంకు చెందిన వస్త్ర వ్యాపారులపై దాడి కేసులో నిందితులను పటమట పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన ఫిర్యాది ధర్మవరంలో వస్త్ర వ్యాపారం నిర్వహించేవాడు. తన వ్యాపారంలో భాగంగా రాష్ట్రం నలుమూలల్లో ఉన్న వ్యాపారస్థులకు వస్త్రాలను పంపుతున్నట్లు, గత సంవత్సరం డిసెంబర్ నెలలో విజయవాడ పటమటలోని ఆలయ సిల్క్స్ ఓనర్ అవినాష్ గుప్తా అనే వ్యక్తికి రెండు దఫాలుగా సుమారు రూ.2లక్షల34వేల వస్త్రాలను పంపగా, ఆ డబ్బులకుగాను చెక్‌లను రాసి ఇచ్చినట్లు వాటిని బ్యాంకులో వేయగా ఆ అకౌంట్‌లు క్లోజ్ చేసారని తెలిసి, అవినాష్ గుప్తాకు ఫోన్ చేసి అడుగగా అతను వాయిదా వేస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలో గతనెల 2న ఫిర్యాది మరో వస్త్రవ్యాపారితనమిత్రుడు కోటం ఆనంద్ ≫7


కేంద్రమంత్రి కిరణ్‌రిజిజుకు జ్ఞాపికను అందిస్తున్న సిఎం జగన్

# కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సిఎం జగన్‌తో భేటీ
7లో
### విద్యాసంస్కరణలను ప్రశంసించిన కేంద్రమంత్రి


శుక్రవారం ఆందోళన చేస్తున్న వీర మహిళలు

## డిజిపి కార్యాలయం వద్ద జనసేన మహిళల ఆందోళన
### సోషల్ మీడియాలో అశ్లీల అంశాలు నిరోధించాలని డిమాండ్

**విజయవాడ,జులై7,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీ డీజీపీ కార్యాలయం సమీపంలో శుక్రవారం జనసేన పార్టీ వీర మహిళలు ఆందోళన చేసారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అశ్లీలంశాలపై పోలీసు స్పందిం చాలని వారు డిమాండ్ చేసారు. తమ పార్టీ నేత, ఆయన భార్యపట్ల అవమానకర రీతిలో సామాజిక మాధ్యమాల్లో పోస్ట్టింగ్‌లు పెడుతున్నారని, వారిలో అధికార పార్టీ కార్యకర్తలు కీలకంగా వ్యవహరి స్తున్నారన్నారు. పక్షపాతం లేకుండా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి సమీపంలోనే ఉన్న డీజీపీ కార్యాలయానికి వీర మహిళలు ప్రదర్శనగా బయ లు దేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పార్టీ నేతపై సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారన్నారు. కుటుంబ సభ్యులపై అనుచితంగా పోస్టింగ్‌లు పెడుతున్నారన్నారు. వారిపై చర్యలు తీసు కోవాలన్నారు. ఈ విషయంలో మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ న్యాయ సమ్మతంగా వ్యవ హరిం చాలన్నారు. అధికార పార్టీ విషయంలో ఒక రకంగా, తమ పార్టీ పట్ల ఒక రకంగా వ్యవహరిస్తే సహిం చమంటూ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో వీర మహిళలు, జనసేన కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దాంతో వారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేసేందుకు వెళ్ళకుండా పోలీసులు అడ్డుకోవడం దారుణమని వారు వ్యాఖ్యానించారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. అక్కడే కొద్ది సేపు ఆందోళన చేసి వీరమహిళలు వెళ్లిపోయారు.

## రాష్ట్రంలో మత్స్యరంగ అభివృద్ధికి
# విస్తృత అవకాశాలు

### సముద్ర సమాచార, సలహాసేవలపై అవగాహన కార్యక్రమం ప్రారంభించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
### త్వరలో మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పూర్తి: మంత్రి జోగి రమేశ్



శుక్రవారం మచిలీపట్నంలో జరిగిన సముద్రసమాచారం, సేవలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిరన్ రిజిజు, రాష్ట్రమంత్రి జోగి రమేష్, ఎంపి వల్లభనేని బాలశౌరి

**మచిలీపట్నం, జులై7, ప్రభాతవార్త:** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా సముద్ర సమాచార వ్యవస్థల భారత జాతీయ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రెవిన్యూ కళ్యాణ మండపం నందు సముద్ర సమాచారం మరియు సలహా సేవలపై భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్, తదితరుల సమక్షంలో జ్యోతి ప్రజ్వలన గావించి, అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ సముద్ర సమాచార వ్యవస్థల భారత జాతీయ కేంద్రం, హైదరాబాద్ వారు మత్స్యకారులకు, చేపల వేట యజమానులకు నిరంతరం సముద్రం యొక్క స్థితిగతులను అందచేస్తున్నారని, సునామీ వంటి ప్రకృతి విపత్తుల విషయంలో ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తున్నారని తెలియచేశారు. సముద్రంలో చేపలు సమృద్ధిగా దొరుకు ప్రాంతాల గురించి మరియు ప్రమాదకరమైన ప్రాంతాలను ≫7



## ఉత్తరాఖండ్‌లో టమోటా రూ.250
### రాజస్థాన్‌లో రూ. రూ.31 మాత్రమే

**న్యూఢిల్లీ,జులై 7:** దేశవ్యాప్తంగా టమోటా ధరలు ఆల్‌టైమ్ గరిష్టానికి చేరుకున్నాయి. అన్నిరాష్ట్రాల్లోనూ ధరలు చుక్కలనంటుతున్నాయి. ఉత్తరాది మార్కెట్లలో మరింతప్రియంగా ఉన్నాయి. ఉత్తరాఖండ్‌లో టమోటా కిలో రూ.250కి చేరింది. ఉత్తరకాశీ జిల్లా గంగోత్రిధామ్‌లో కిలో రూ. 250కి అమ్ముతున్నారు. అదే జిల్లాలోని మరి కొన్ని చోట్ల కిలో 180 నుంచి 200వరకూ ఉంది. ఈ ప్రాంతంలో టమోటాధర ఒక్కసారిగా పెరిగిపోయిందని కూరగాయల వ్యాపారులు చెపుతున్నారు. గంగోత్రి, యమునోత్రిలో టమాటా కిలో 200నుంచి 250వరకూ పలుకుతున్నట్లు వ్యాపారులే చెపుతున్నారు. టమాటా పండించే రాష్ట్రాల్లో అధిక ఉష్ణోగ్రతలు, వర్షాల కారణంగా ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. టమాటాలు సాధారణంగా తక్కువ ≫7

వార్త

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.

-ఎసెన్‌బర్గ్

# చేటు తెస్తున్న 'పొల్లు'మాటలు


కాలుజారితే వెనక్కి తీసుకోవచ్చు. నోరు జారితే వేయిగిలగింది ఏమి ఉందదంటారు. ఇంకా చెప్పాలంటే కొన్ని సున్నిత సమయాల్లో ఒక్క పొల్లుమాట మాట్లాడినా దాని ప్రభావం విపరీతంగా ఉంటుంది. బాధ్యతలు, అంతస్తులు, అధికారం పెరిగేకొద్దీ మాటలకు కూడా విలువ పెరుగుతుంది. కీలక పదవుల్లో ఉన్నవారు ప్రజాభిమానం పొందినవారు ప్రతివిషయంలో ఆచితూచి మాట్లాడాల్సిన అవసరం ఉంది. ఇదేదో చోటామోటా నాయకులో, గల్లీ లీడర్లో పరిమితి దెబ్బని ఆవేశపరులు ఎవరో మాట్లాడితే అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. కానీ కీలక పదవుల్లో ఉంటూ మంత్రులుగా, శాసనసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా ఎంతో అనుభవం సంపాదించి సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ పెద్దరికం వెలగబెడుతున్నవారే అలా మాట్లాడితే ఏమనుకోవాలి. గతంలో అలా మాట్లాడిన పెద్దలెందరో ఇబ్బందులపాలై కనుమరుగైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఆనాడు అత్యంత సీనియర్ నాయకుడిగా వెలుగొందుతున్న మణిశంకర్ అయ్యర్ అప్పట్లో ప్రధాన మంత్రి నరేంద్రమోడీపై తీవ్రమైన వ్యాఖ్యలు చేసి దుమారం లేపారు. కాంగ్రెస్ పార్టీ ఆయనపై చర్యలు తీసుకున్నా ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. అప్పుడే కాదు ఇప్పుడు కూడా నాయకులు అదుపుతప్పిపోతున్నారు. మాట్లాడే ముందు ఆలోచించడం లేదు. తెలుగురాష్ట్రాల్లో వివాదాస్పద మాటలకు కొదవ లేకుండాపోతున్నది. ఆలోచనారహితంగా మనసులో ఏదో పెట్టుకొని ఆవేశంతో మాట్లాడుతున్నారు. బాధ్యతలు మరిచి ముందు,వెనుక ఆలోచించకుండా మాటలు దొర్లుతున్నాయి. గతంలో తాము అలా మాట్లాడలేదు, పత్రికలు వక్రీకరిస్తున్నాయని సరిదిద్దుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన తర్వాత తాము అలా మాట్లాడలేదని చెప్పే అవకాశాలు లేకుండాపోయాయి. ఒకవేళ చెప్పినా ప్రజలు నమ్మరు. ఇటీవల కొందరు నాయకుల నోటివెంట వెలువడుతున్న మాటలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. దీంతో వారి విలువలే కాదు వారి పార్టీ ప్రతిష్టకు కూడా భంగం కలుగుతున్నది. అలా మాట్లాడడం వల్ల తమ పార్టీ పెద్దల నుంచి మన్ననలు సంపాదించవచ్చునన్న భ్రమతో కొందరు నాయకులు రెచ్చిపోతున్నారు. మరికొందరు ప్రజాప్రతినిధులు అధికారులపై పొల్లుమాటలు దాటి చేయి చేసుకునేందుకు కూడా వెనుకాడడం లేదు. ఎంత పరుష పదాలతో ప్రత్యర్థులను తిడుతూ మాట్లాడితే అంత గొప్పగా మాట్లాడినట్లు భావిస్తుండడం అత్యంత దురదృష్టకరం. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. పత్రికల్లో రాయలేని భాష ఉపయోగిస్తున్నారు. అవన్నీ ఎలక్ట్రానిక్ మీడియాలో సామాజిక మాధ్యమాల్లోనూ యథాతథంగా వచ్చేస్తున్నాయి. ఈ దుస్సంప్రదాయం అంతకంతకు పెరిగిపోతున్నది. వ్యక్తిదూషణలకు వెనుకాడడం లేదు. కొందరు వ్యక్తులపై కొన్ని అభిప్రాయాలు ఉండవచ్చు. అలా ఉండకూడదని చెప్పలేం. కానీ కీలకమైన బాధ్యత కలిగిన పదవుల వెలగబెడుతూ అలా బహిరంగంగా నోటికొచ్చినట్లు మాట్లాడడం ఏమాత్రం సమంజసంకాదు. రాజకీయాల్లో మిత్రత్వం, శత్రుత్వం శాశ్వతం కాదనేది అందరికి తెలిసిందే. ముఖ్యంగా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో ఎప్పుడు ఎవరు ఏ పార్టీలోకి దూకుతారో తెలియని సందిగ్ధపరిస్థితి. కప్పదాట్లు రాజకీయ పరిశీలకుల అంచనాలకు కూడా అందడం లేదు. చొక్కాలు మార్చినట్లుగా పార్టీలు మార్చుతున్నారు. ఎన్నికలు దగ్గరకు వచ్చేసరికి ఇంకా ఎలా ఉంటాయో చెప్పలేం. తాము వ్యక్తిగతంగా విమర్శించిన నేతల పంచన చేరి, వారి దయాదాక్షిణ్యాలపై పనిచేయాల్సి వస్తే ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించాలి. కర్తవ్యంగా వెలయించి నోటికి వచ్చినట్లు మాట్లాడి ఆ తర్వాత కాలం గడుపుతున్నవారిని ఎందరినోచూశాం, చూస్తున్నాం. అలాంటి తరుణంలో కొన్ని సందర్భాల్లో ఎంతటి ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందో అది అనుభవించే వారికి తప్ప ఎవరికీ అర్థంకాదు. అందుకే విమర్శలు, ఆరోపణలు నిర్మాణాత్మకంగా ఉండాలి. రాజకీయాల్లోనే కాదు బంధుమిత్రులతోనూ, ఎవరితోనైనా విడిపోయేటప్పుడు విమర్శించేటప్పుడు మళ్లీ ఎప్పుడైనా కలుసుకోవాల్సిన పరిస్థితులు వస్తాయని ఆలోచన ఉండాలి. అలా కలుసుకున్నప్పుడు కూడా మళ్లీ ఎప్పుడైనా విడిపోతామనే విషయాన్ని మనసులో ఉంచుకుంటే ఎవరితోనూ వైరం ఉండదు. విమర్శలు కూడా పరిధిలో ఉంటాయి. రాజ్యాంగం కల్పించిన కీలకపదవుల్లో ఉన్న వారిపై కూడా వ్యక్తిగతంగా, వేషభాషలపై వ్యాఖ్యానించడం సరైంది కాదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ముందువెనుక ఆలోచించకుండా మాట్లాడుతున్నారేమోననిపిస్తున్నది. జైలుకు పంపిస్తాం, ఊచలు లెక్కపెట్టిస్తాం అంటూ వచ్చే ప్రకటనలు గుప్పిస్తున్నారు. తప్పచేస్తే అది రుజువైతే ఎవరైనా జైలుకు పంపాల్సింది చట్టం, న్యాయస్థానం అని వాస్తవాన్ని కొందరు పెద్దలు విస్మరిస్తున్నారు. ఒకరిద్దరు కాదు ఎందరో నేతల మాటలు అదుపు తప్పిపోతున్నాయి. ఏదిఏమైనా ప్రజలకు అనుకరణీయంగా, ఆదర్శనీయంగా ఉండాల్సిన నేతలే వ్యక్తిగత దూషణలతో హద్దూపద్దు లేకుండా గీత దాటితే ఇష్టానుసారంగా మాట్లాడుతుంటే తాము అలానే వ్యవహరిస్తే తప్పేంటని ప్రజలు భావిస్తే పరిస్థితులు ఎలా రూపాంతరం చెందుతాయో ఒక్కసారి నేతలు మనసు పెట్టి ఆలోచించాలి.

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.



రహీమ్‌ఖాన్

మనిషి మనసు గడియారం వంటిది. దానికి తరచూ కీ ఇవ్వనిదే అది బలహీనపడుతుంది.



హాజ్లిట్

# ప్రజావాక్కు



## ధరలను అదుపులో ఉంచాలి

దేశంలో ఆర్థిక పరిస్థితి బాగుపడాలంటే రూపాయి విలువ సరైన స్థితిలో నిలబడాలి. అలా జరగాలంటే ఆహారధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా జరిగి, స్థిరమైన తక్కువ ధరలలో ఉంచాలి. ధరతక్కువైనప్పటికీ రూపాయివిలువ నిలకడగా ఉంటే, ప్రజల ఆర్థిక వ్యవస్థగాని, ప్రభుత్వ ఆర్థిక స్థితిగాని దెబ్బతినదు. అలా కాకుండా నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకీ పెరిగిపోతుంటే రైతులకు గాని, వ్యాపారస్తులకు గాని, ఉద్యోగులకు కాని ఎంత రాబడి ఉన్నా, సుఖజీవితం ఉండదు. అంచేత ధరలను అదుపులో పెట్టడం చాలా అవసరం. అయితే ధరలను అదుపు పెట్టే చర్యలు దేశమంతటా ఒకేలా అమలు జరగాలి. రైతుల పెట్టుబడికీ, కృషికి తగిన ఫలితం చేకూరేలా ప్రభుత్వం ధరలను నిర్ణయించాలి. అప్పుడే నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంటాయి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## ఆ సత్కారం ఓ బలమైన సంకేతం

మధ్యప్రదేశ్‌లో ఓ ఆదివాసీ యువకుడిపై ఓ అనాగరికుడు మూత్రవిసర్జన చేసిన ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సరైన తీరులోస్పందించారు. ఘటనపై ఆగ్రహం వెలిబుచ్చడంతోబాటు బాధితుడిని ముఖ్యమంత్రి కార్యాలయానికి రప్పించి స్వయంగా కాలుకడిగి పశ్చాత్తాపం వెలిబుచ్చారని వార్త. ముఖ్యమంత్రి నుండి వచ్చిన ఈ సున్నితమైన ప్రతిస్పందన ఆ బాధితుడి గాయాల్ని కొంతైనా మాపగలదు. అదే సమయంలో హీనమైన నేరానికి పాల్పడ్డ అనాగరిక కుసంస్కారి పట్ల కఠినంగా వ్యవహరించాలి. ఇప్పటికైతే వాడిని అత్యాచార చట్టం కింద అరెస్టు చేసినట్లు వార్త. సామాజిక మాధ్యమాల్లో బుల్డోజర్లతో వాడి ఇంటిని కూల్చివేసినట్లు ఫొటోలు సర్క్యులేట్ అవుతున్నాయి. బహుశా ఇది నిజం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రభుత్వం అలా చేయడంలో అర్థం ఉండదు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## కాలనీలలో భూ కబ్జాలు

ప్రభుత్వం పేదలకు పంచిన కాలనీలలోని ఇండ్ల స్థలాలు కొంతమంది పక్కింటివారు భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. అక్రమ కట్టడాలు మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మిస్తున్నారు. అక్రమ కట్టడాలపై భూ అక్రమణాలపై ఇంటి స్థలాల భూమిని కోల్పోయిన సంబంధిత బాధితులు రెవెన్యూ అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడం లేదు. నెలలు గడుస్తున్నాయి. నిర్లక్ష్యం చేస్తున్నారు. కావున సమస్యలను పరిష్కరించాలి.

-రాపాక రవీందర్, జనగాం

## వయోవృద్ధులకు రాయితీలు కల్పించాలి

భారతదేశంలోజీవిస్తున్నఅభాగ్య వయోవృద్ధుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. 70 సంవత్సరాలు దాటిన వారికి వైద్యభీమా వర్తించదు. డ్రైవింగ్ లైసెన్సుకు అర్హత లేదు. బ్యాంకుల ద్వారా రుణం లభించదు. రైళ్లలో ప్రయాణించాలంటే వృద్ధుల రాయితీ రద్దుచేయబడింది. వీరుఉద్యోగం చేస్తున్నప్పుడు వారి ఆదాయం అనుసరించి పన్నులు కట్టి దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేశారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత కూడా వీరికి లభించే పెన్షన్‌పై ఆదాయ పన్ను విధించడం అమానుషం. వీరి జీవితాల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వాలు శ్రద్ధచూపడం లేదు. భారతదేశంలో వయోవృద్ధులకు ఉపయోగపడే ఏ పథకం లేదు. రానురాను బ్యాంకులు కూడా వయోవృద్ధులకు చెల్లించే వడ్డీరేట్లు తగ్గిస్తున్నాయి. ప్రభుత్వాలు బడుగు, బలహీన వర్గాలకు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నాయి. కానీ వయోవృద్ధులకు ఎటువంటి పథకాలువర్తించవు. ఓటు హక్కు వీరి చేతిలో ఉంది. వీరికి కోసం వస్తే ప్రభుత్వాలు మార్చే అవకాశం ఉంది.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

## అధికారం ఏ ఒక్కరి సొత్తుకాదు

దశాబ్దాలు గడిచినా కాంగ్రెస్ పార్టీ తన ఉనికిని కోల్పోకుండా ప్రజల హృదయాలలో నిలిచి ఉందంటే ఇందిరాగాంధీ పేద ప్రజలకి చేసిన సేవ, ఆవిడ చేపట్టిన సంస్కరణలే కారణం. అందువల్లనే ఎమర్జెన్సీ తరువాత 1980లో జరిగిన ఎన్నికలలో ఇందిర గెలువ గలిగింది. ప్రజల ఆదరణతో ప్రధాన మంత్రి పీఠంపై కూర్చోగలిగింది. అయితే ప్రధాని మోడీ ఇప్పటికీ ఇందిరాగాంధీని విమర్శిస్తూనే ఉన్నారు. ఆవిడ అమలు చేసిన ఎమర్జెన్సీని ప్రతియేడాదిప్రజలకు గుర్తు చేస్తూనే ఉన్నారు. మన్ కి బాత్‌లోను ముఖ్యమైన ప్రజాసమస్యలను గురించి మాట్లాడకుండాఎవరికి ప్రయోజనం కలిగించని అంశాలను తన ప్రసంగంలో చోటుకల్పిస్తున్నారు. ఎమర్జెన్సీ గురించి ప్రస్తావిస్తున్నారు. తన ప్రచారంలోరాష్ట్ర సమస్యలగురించి మాట్లాడి ఉంటే కర్ణాటకలో బిజెపి మంచి ఫలితాలు సాధించి ఉండేదేమో.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## గ్రంథాలయాలకు పక్కాభవనాలు!

గ్రంథాలయాలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టవలసిన అవసరం ప్రభుత్వ యంత్రాంగంపై ఉంది. చాలా గ్రంథాలయాలకు సొంత భవనాలు లేవు. విజ్ఞానం అందించే గ్రంథాలయాలపై నిర్లక్ష్యపు ధోరణిప్రభుత్వ యంత్రాంగం వదిలివేయాలి. గ్రంథాలయాల అభ్యున్నతికి అభివృద్ధికి, పురోగతికి అధిక నిధులను మంజూరు చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పటిష్టమైన విత్తన చట్టమే పరిష్కారం!

విదేశాల్లో విత్తనాల మోసాలను పకడ్బందీగా నియంత్రించడమే కాదు రైతులను మోసగిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. చైనా లాంటి దేశంలో వారు తీసుకుంటున్న చర్యల కారణంగా నకిలీ, నాసిరకం విత్తనాలు అసలు లేవనే చెప్పొచ్చు. ప్రభుత్వమే ఉచితంగా నాణ్యమైన విత్తనాలు రైతులకు అందిస్తున్నది. మనదేశంలో ఆ పరిస్థితులు లేవు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో విత్తనాల్లో మోసపోయినవారే అధికశాతం ఉన్నారు. నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉందని గ్రామస్వరాజ్యం సాధించినరోజే నిజమైన స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసిన ప్రవచనం ఈనాటికీ ప్రామాణికమైనదే.

దామెర్ల సాయిబాబ

బాధపడడమే తప్ప బాధించడం తెలియని రైతన్నల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళనల బాటలు పడుతున్నారు. తమకు ఎంతటి నష్టం జరిగినా, ఎవరు ఎంతగా మోసగించినా తమలోతాము కుళ్లికుళ్లి మనసులో బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికైనా సిద్ధపడతారే తప్ప తమను దగా చేసిన వారిపై కక్షకట్టి దాడులు చేసేందుకు సాహసించకపోయే వారు. పంటలకు గిట్టుబాటుధర రాకపోయినా, దళారుల హస్త లాఘవంతో కోలుకోలేని దగాకు గురవుతున్నా తమ కర్మకు తాము బాధపడుతూ మౌనరోదనతో ఇంటిముఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు తెలిపేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. అవి అక్కడక్కడ అప్పటికిప్పుడు జరుగుతున్నాయే తప్ప సంఘటితంగా జరుగుతున్న సందర్భాలులేవని చెప్పొచ్చు. ఆరుగాలం అష్టకష్టాలు పడి పండించి తెచ్చిన పంటలను అమ్ముకోవడంలో వారుపడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. దేశవ్యాప్తంగా చూసినా అధికశాతం మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలు నిర్ణయించడంలో దగా ఒక్కటేమిటి ఎక్కడవీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచి ఉంటూనే ఉన్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయేవారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారన్నట్టే ఈ దళారీ వ్యవస్థ ఉన్నంతకాలం రైతులకు ఈ బాధలు తప్పవు. విత్తే దగ్గర నుంచి విక్రయించేవరకు అన్ని స్థాయిల్లోనూ దగా జరుగుతున్నది. దీనిని నిరోధించేందుకు పాలకులు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. వ్యవసాయానికి మూలం విత్తనాలు. ఆ విత్తనాలే నకిలీవో నాసిరకమో అయితే రైతులు కుప్పకూలిపోతారు. నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసి రైతులను నిలువునా మోసంచేసేవారిని ఏ పరిస్థితుల్లో వదిలిపెట్టే ప్రసక్తేలేదని పిడిచట్టాన్ని ప్రయోగించి కటకటాల వెనక్కి పంపేందుకు కూడా వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నా ఈ నకిలీ విత్తన వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. యేడాదియేడాదికి నకిలీ విత్తనాల వ్యాపారం దేశవ్యాప్తంగా ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకుపెరిగిపోతున్నది. అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకొని పత్తికి మంచి ధర వస్తుందనే అంచనాలతో ప్రభుత్వాలు కూడా పత్తి సాగుకు సమాయత్తం చేస్తున్నాయి. రైతుల అవసరాలను, డిమాండ్‌ను ఆసరాగా తీసుకొని ఈ విత్తనాలు భారీఎత్తున సరఫరా చేస్తున్నారు. ఈ యేడాది ఇప్పటివరకు పట్టుబడిన విత్తనాలను పరిశీలిస్తే ఇంకా ఏ స్థాయిలో జరుగుతున్నదో చెప్పకనే చెబుతున్నది. గుజరాత్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి తెలంగాణకువచ్చే విత్తనాలను తనిఖీచేసి నకిలీ, నాసిరకాన్ని పట్టుకోవాలని పోలీసువ్యవసాయశాఖ అధికారులతో తెలంగాణ ప్రభుత్వం ఇటీవల టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసింది.

కేంద్ర ప్రభుత్వం అనుమతి లేకుండా పర్యావరణానికి విఘాతం కలిగించే 'హెర్బిసైట్ టాలరెంట్' (హెచ్‌టి) విత్తనాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక తదితరరాష్ట్రాల్లో యధేచ్ఛగా విక్రయాలు జరుగుతున్నాయి. ఈ విత్తనాలు విత్తిన రైతులుకలుపును నియంత్రించేందుకు గ్లైక్కోసెట్ అనే అత్యంత విషపూరిత రసాయనాన్ని పిచికారి చేస్తున్నారు. ఇది చల్లిన ప్రాంతంలో హెచ్‌టిపత్తి మొక్కలుతప్ప మిగతా అన్నిమొక్కలు చనిపోతాయి. ఈ రసాయనాన్నివాడితే పర్యావరణం దెబ్బతిని జీవనానికి విఘాతం కలుగుతుందనే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం ఈ విత్తనాలను అనుమతించడం లేదు. అయినా కొన్ని ప్రైవేట్ కంపెనీలు మారుపేర్లతో రైతులకు నేరుగా అమ్ముకుంటున్నారు. ఇక కూరగాయలకు సంబంధించిన నకిలీవిత్తనాలకు అదుపే లేకుండాపోతున్నది. రసీదులు, బిల్లులు ఎలాంటి ఆధారాలు లేకుండా వేలాది క్వింటాళ్ల కూరగాయల విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల ద్వారా తెలుగురాష్ట్రాలకు తెప్పించుకొని ఇష్టానుసారంగా అమ్ముకుంటున్నారు. వీటికి రైతులు అడిగిన ఎలాంటి రసీదులు కానీ, ఆధారాలు లేకుండాచర్యలు తీసుకుంటున్నారు. ఈ వ్యాపా

**ఒక్క మాట**

రం బాహాటంగా జరుగుతున్నా, అధికారుల అందరికి తెలిసినా మౌనంగా ఉండిపోతున్నారు. రైతులు ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు అన్నదాతలనే సముదాయించి రాజీమార్గాలను అన్వేషిస్తున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఎక్కడో మారుమూల గ్రామాల్లో ఈ నకిలీ వ్యాపారం జరగడం లేదు. అన్నినగరాల్లోనూ, పట్టణాల్లోనూ బాహాటంగానే జరుగుతున్నాయి. ఈసారి నైరుతిరుతుపవనాలు ఆలస్యం కావడం, అప్పుడప్పుడు కురిసినవానలతో విత్తినపంటలు దెబ్బతిని మొలకెత్తకుండా పోయాయి. మళ్లీ విత్తాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతోకృత్రిమ డిమాండ్‌ను సృష్టించి ఇష్టానుసారంగా రేట్లుపెంచుకుంటున్నారు. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విత్తనాల కొరత దృష్ట్యాఈనకిలీ వ్యాపారులపై ఆధారపడక తప్పడం లేదు. అసలు ఈ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు గత రెండుమూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా వ్యవసాయశాఖ అధికారులన్నా పాలకులు చేసే హెచ్చరికలన్నా భయభక్తులు లేకుండాపోయాయి. ఇందుకు ఇతర కార ణాలకంటే అసలు విత్తనచట్టమే రైతులకంటే దళారులకే ఉపయోగకరంగా ఉండడంవల్లనే ఈ పరిస్థితి దాపురిస్తున్నది. కొత్త, పటిష్టమైన చట్టం కావాలని రైతులు ఏనాటి నుంచో కోరుతున్నా కార్యరూపం దాల్చడంలేదు. మనదేశంలో విత్తన చట్టం 1966 నాటిది. 1983లోవిత్తన నియంత్రణ ఉత్తర్వులను అప్పటి కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన చట్టం 1986లో తీసుకొచ్చారు. ఉన్న చట్టాలు కూడా త్రికరణ శుద్ధిగా అమలుకు నోచుకోవడంలేదు. వ్యవసాయశాఖ అధికారులు దుకాణాల నుంచి నమూనాలు సేకరించి ప్రయోగశాలల్లో క్షుణ్ణంగా పరీక్షలు నిర్వహిస్తే తప్ప నాసిరకమో, నకిలీవో, నాణ్యమైనవో బయటపడే అవకాశాలులేవు. కానీ కీలకమైన ఆ పరీక్షలు జరగడం లేదు. ప్రతిసీజన్ ఆరంభంలో వ్యవసాయఅధికారులు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారమందుల దుకాణాల నుండి నమూనాలు సేకరించి వాటి నాణ్యతపై హైదరాబాద్‌లోని ప్రయోగశాలల్లో పరీక్షలు చేయించాలి. పరీక్షల్లో నాసిరకం అని తేలితేలైసెన్సులను రద్దుచేసి చర్యలు తీసుకోవాలి. గత ఐదేళ్లలో ఏమేరకు నమూనాలు సేకరించారు? నాసిరకం అమ్మకందార్లపై తీసుకొన్న చర్యల ఏమిటో పరిశీలిస్తే విస్తుపోయేవిషయాలు వెలుగులోకి వస్తాయి. అంతెందుకు ఈ ఖరీఫ్ సీజన్ ఆరంభమయ్యే జూన్ నెలలో తెలంగాణా వ్యాప్తంగా 1711నమూనాలు సేకరించాలని ప్రభుత్వం ఆదేశించింది. జూన్ దాటి జులై మొదటివారం పూర్తయింది. కానీ ఇప్పటివరకు లక్ష్యంలో కేవలం 14 శాతం అంటే 244 నమూనాలు మాత్రమే సేకరించారు. ఇక పెద్దసంఖ్యలో రైతులు నష్టపోయినప్పుడు లైసెన్సులు రద్దుచేస్తే ఆ కంపెనీలు మారుపేర్లతో అవే విత్తనాలతో రైతులను బురిడీకొట్టిస్తున్నారు. అంతెందుకు అంతర్జాతీయ మార్కెట్లో విత్తన నాణ్యతకు అత్యంతప్రాధాన్యత ఇస్తారు. అందుకే మనవిత్తనాలు అక్కడ ఆమోదం పొందలేకపోతున్నాయి. మన దేశంలో అసలు విత్తనాలు ఎలా తయారు చేస్తున్నారు? వారికి ఉన్న వనరులు ఏమిటి? సిబ్బంది ఎంత? తదితర వివరాలు ఏవీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడానికి ఎన్నో కారణాలున్నాయి. తనిఖీలు కూడా అంతంత మాత్రమే. విదేశాల్లో విత్తనాల మోసాలను పకడ్బందీగా నియంత్రించడమే కాదు రైతులను మోసగిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. చైనాలాంటి దేశంలో వారు తీసుకుంటున్న చర్యల కారణంగా నకిలీ, నాసిరకం విత్తనాలు అసలు లేవనే చెప్పొచ్చు. ప్రభుత్వమే ఉచితంగా నాణ్యమైన విత్తనాలు రైతులకు అందిస్తున్నది. మనదేశంలో ఆ పరిస్థితులు లేవు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో విత్తనాల్లో మోసపోయినవారే అధికశాతం ఉన్నారు. నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉందని గ్రామస్వరాజ్యం సాధించినరోజే నిజమైన స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్ముడుచేసిన ప్రవచనం ఈనాటికీ ప్రామాణికమైనదే. మనదేశానికి సేద్యమే జీవనాధారం అన్నవాస్తవాన్ని గ్రహించి ఆ మేరకు పాలకులు అడుగులువేయాలి. ముందుగా రైతులను దగాచేస్తున్న ఈ నకిలీ, నాసిరకం వ్యాపారు లు దళారులపై ఉక్కుపాదం మోపుతామని, రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని వాచావాత్సల్యం కాదు కావలసింది చేతల్లో చూపాలి. ●

# అదుపులేని ధరలు.. ఆందోళనలో ప్రజలు

ప్రసాదరావు

ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా పెరిగిన ధరలతో సామాన్య ప్రజల బతుకులు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. దీనికి తాజా ఉదాహరణ టమోట ధరలే. దేశంలో ఉండే పేద, మధ్యతరగతి ప్రజలు వాడే టమోట ధర కిలో రూ.140 నుంచి రూ.160 మధ్య పలుకుతోంది. ఇక నిత్యావసర వస్తువుల ధరలు మంచి నూనె, పాలు, పప్పులు రాకెట్ వేగంతో దూసుకుపోయే పరిస్థితి. పెరుగుతున్న ధరలను భరించలేక దేశంలో సుమారు27 శాతం మంది ప్రజలు పప్పు వాడకం మానేసారు అని నివేదికలు చెబుతున్నాయి. దీనిని బట్టి దేశంలో ద్రవ్యోల్బణం ఎంత భయంకరంగా ఉందో తెలుస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటో ఎవరికి అర్థం కావట్లేదు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాబోయే ఎన్నికల్లో ఎలా ఓట్లు రాబట్టుకోవాలో అనే ఆలోచనలో పథకాలు రచిస్తున్నారే తప్ప దేశ ప్రజానీకం ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో కనీసం ఆలోచన చేయకపోవడం శోచనీయం. గత రెండు నెలలుగా మణిపూర్‌లో జరుగుతున్న హింసను నివారించే మార్గలు అన్వేషించకపోవడం శోచనీయం. మొక్కుబడి పర్యటనలు చేయడం ద్వారా అసలు సమస్యకు పరిష్కారం లభించదు అని ఇకనైనా పాలకులు గ్రహించాలి. దేశంలో చాలా మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడం నిరుద్యోగం, ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరుకుంటూ పేద మధ్యతరగతి ప్రజలు జీవితాలు దుర్భరం అవుతున్నాయి. ఇకనైనా పాలకులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో చర్యలు చేపట్టాలి. దీంతో నిరుద్యోగ సమస్యతోపాటు



ఆర్థిక సమస్యలు కూడా కొంతవరకు తీరుతాయి. దీనికితోడు దేశవ్యాప్తంగా జులై నెల ప్రారంభం అయినా, సరైన వర్షపాతం నమోదు కాలేదు. నామమాత్రంగా వర్షాలు పడతాయి అని వాతావరణ శాఖ తెలిపింది. ఇటువంటి పరిస్థితుల్లో రైతులకు లాభసాటిగా వ్యవసాయ రంగం మార్చేందుకు పాలకులు నూతన విధానాన్ని ప్రవేశపెట్టాలి. నూతన వంగడాలు, పంట కాలం, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు శిక్షణ, అవగాహన కల్పించాలి. రాబోయే కాలంలో ఆహార ఉత్పత్తులకు ఆటంకం లేకుండా చూడాలి. తద్వారా దేశ జనాభాకు అనుగుణంగా ఆహార ధాన్యాలు, భద్రత కల్పించవచ్చు. పెరుగుతున్న అధిక ధరలకు కళ్లెం వేయవచ్చు. అదే సమయంలో పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయాలి. అప్పుడు మాత్రమే తలసరి ఆదాయం పెరుగుతుంది. పేద మధ్యతరగతి ప్రజల జీవితాలు మెరుగుపడే అవకాశం ఉంటుంది అని గ్రహించాలి. పెరుగుతున్న ధరలతోపాటు పన్నులు కూడా వేయడంతో సామాన్యుడిపై అధిక ఆర్థికభారం పడుతుంది. జియస్టి నెలకు ఒకలక్షయాభైవేల కోట్ల రూపాయలు సమకూరినా సెన్సెక్స్, నిఫ్టీ వంటివి లాభాలబాటలో పయనించినా, నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రణ చేయకుండా, ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా దేశం వాస్తవ అభివృద్ధి సాధించలేదు అని గ్రహించాలి. దేశం అంకెలు, సంఖ్యల ద్వారా అభివృద్ధి చెందుతున్నది అని అంతర్జాతీయ సమాజానికి తెలుపడానికి ఉపయోగపడుతుంది తప్ప నిజంగా పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలు మెరుగుపడే అవకాశం బహుస్వల్పంగా ఉంటుందని అని గ్రహించాలి. ధరలను నియంత్రణలో ఉంచినప్పుడే ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుంది. ●

# మెరుగైన వైద్యసదుపాయాలు అందేనా?

దండంరాజు రాంచందర్‌రావు

తెలంగాణ రాష్ట్రం దేశంలో అత్యుత్తమ వైద్యసేవలందిస్తూ గొప్ప ప్రగతిని సాధించింది. పేద ప్రజలకు ఉత్తమమైన వైద్యసేవలందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో మూడోస్థానంలో నిలిచిందని నీతి ఆయోగ్ పేర్కొన్నది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి వల్ల 2014 సంవత్సరంలో 92గా ఉన్న మాతృమరణాల రేటు 2022 నాటికి గణనీయంగా తగ్గి 43కు చేరింది. ఈ రోజు దేశంలో అతి తక్కువ మాతృమరణాలు జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ మూడోస్థానంలో ఉన్నది. అదేవిధంగా శిశుమరణాల రేటు 2014లో ముప్పై తొమ్మిది ఉండగా, ప్రస్తుతం అది ఇరవై ఒకటికి తగ్గింది. ప్రతి లక్ష జనాభాకు సగటున 19 ఎంబిబిఎస్ సీట్లతో వైద్యవిద్యలో తెలంగాణ ప్రప్రథమ స్థానంలోఉన్నది. అదే విధంగా మెడికల్ పీజీ సీట్లలో ప్రతి లక్ష జనాభాకు 7 సీట్లతో దేశంలో రెండోస్థానంలో ఉన్నది. రాష్ట్రం ఏర్పడినప్పుడు కేవలం 1400 ఆక్సిజన్ బెడ్‌లు ఉండేవి. వాటి సంఖ్యను ఇరవై రెట్లు పెంచి 27,966 బెడ్‌లకు పెంచడం జరిగింది. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని ఆర్యోక్తి. చూపు తగ్గితే జీవితం మసకబారిపోతుంది. రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతోబాధపడుతున్న వారి కష్టాలు తీర్చడం కోసం ప్రభుత్వం కంటి వెలుగు పథకాన్ని అమలు చేస్తున్నది. మొదటి దశ విజయ స్ఫూర్తితో రెండవ దశ కంటివెలుగు నేత్రవైద్యం నిరాటంకంగా కొనసాగింది. కంటిచూపు సమస్యల నివారణ కోసం రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున ఉచితి కంటి పరీక్షలు జరిపి కళ్లద్దాలను సైతం అందిస్తున్న కంటి వెలుగు పథకం దేశానికి మార్గదర్శకంగా నిలిచింది. 2018లో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన తెలంగాణ ప్రభుత్వం ఒక కోటి 54 లక్షల మందికి పరీక్షలు నిర్వహించి, 40 లక్షలకుపైగా కళ్లద్దాలను పంపిణీ చేసిరికార్డు సృష్టించింది. ఈ కంటి వెలుగు కార్యక్రమం చూసి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌సింగ్‌మాన్ తమతమ రాష్ట్రాల్లోనూ కంటివెలుగును అమలు చేస్తామని ప్రకటించడం గర్వకారణం. తెలంగాణ ప్రభుత్వం వరంగల్ నగరంలో అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలతో హెల్త్‌సిటీ నిర్మిస్తున్నది. ఇందులో భాగంగా 1100 కోట్ల ఖర్చుతో రెండువేల బెడ్ల సామర్థ్యంతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే దీన్ని పూర్తి చేసి ప్రారంభించాలని ప్రభుత్వం బలమైన సంకల్పంతో ఉంది. పేదప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలని, అందుకు తగిన స్థాయిలో భవనాలు, వసతులు ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలకు వైద్యవిద్యను చేరువచేస్తూ వైద్యసేవలను మరింత విస్తృతపరి చేందుకు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయడం జరిగింది. సమైక్యపాలనలో తెలంగాణ ప్రాంతంలో కేవలం



మూడే మెడికల్ కాలేజీలు ఉండేవి. రాష్ట్రంలో వైద్యసేవలను మరింత విస్తరించాలని పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో పెద్దఎత్తున సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లను నిర్మిస్తున్నది. రాజధాని నగరం హైదరాబాద్ నలువైపులా గచ్చిబౌలి, ఎల్బీనగర్, అల్వాల్, సనత్‌నగర్ ప్రాంతాల్లో ప్రభుత్వం భారీఎత్తున సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రుల నిర్మాణం చేపట్టింది. వీటి నిర్మాణంలో 4,200పడకలు అందుబాటులోకి వస్తాయి. వీటితోపాటు నిమ్స్‌లో మరో రెండువేల పడకల కోసం అదనంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఇటీవలనే శంకుస్థాపన చేశారు. ఉమ్మడిరాష్ట్రంలో తెలంగాణలో కేవలం మూడంటే మూడే డయాలసిస్ సెంటర్లు ఉండేవి. తెలంగాణ ప్రభుత్వం పేషంట్లు పడుతున్న బాధలను గుర్తించి 104 డయాలసిస్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చింది. కెసిఆర్ ఉదారహృదయంతో డయాలసిస్ పేషంట్లకు ఆసరా పింఛన్లు సైతం అందిస్తుండడంతో వారికెంతో ఊరట లభించింది. వీరికి ఉచిత బస్‌పాస్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. గర్భం ధరించిన దశలో రెక్కాడితే కానీ డొక్కాడని నిత్యంకష్టపడే మహిళలు కోల్పోయే ఆదాయాన్ని ప్రభుత్వమే అందించి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో కెసిఆర్ కిట్ పథకం ప్రారంభించినారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మహిళలు సురక్షితంగా ప్రసవించాలనే లక్ష్యం కూడా ఈ పథకంలో ఒక భాగం. కెసిఆర్ కిట్‌లో తల్లీబిడ్డలకు ఉపయోగపడే 16 వస్తువులతో కూడిన ప్రత్యేక కిట్‌ను ప్రభుత్వం అందిస్తున్నది. కెసిఆర్ కిట్‌పథకం అమలుతోపాటు ఎంసిహెచ్ హాస్పిటళ్లను బలోపేతం చేయడంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యరెట్టింపు అయి 61 శాతానికి పెరిగింది. గర్భవతులలో పోషకాహారలోపం తలెత్తకుండా ఉండేందుకు న్యూట్రిషన్ కిట్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. గర్భిణుల్లో రక్తహీనత సమస్య అధికంగా ఉన్న ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి జోగులాంబ గద్వాల, కొమురంభీమ్ ఆసిఫాబాద్, ములుగు, నాగర్ కర్నూలు, వికారాబాద్‌లలో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. గతంలో హైదరాబాద్ నగరంలో బస్తీ ప్రజలకు సుస్తీ చేస్తే ప్రైవేట్ ఆస్పత్రులే దిక్కయ్యేవి. ప్రభుత్వ వైద్యసేవలు అందుబాటులో ఉండేవి కావు. నిరుపేదల బస్తీలలో చక్కని సౌకర్యాలతో వైద్యశాలలను ప్రారంభించారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో 342 బస్తీ దవాఖానాలు పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలనందిస్తున్నాయి. ఇంతేకాక రాష్ట్రవ్యాప్తంగా అన్ని పట్టణాల్లో బస్తీ దావాఖానాలు ప్రారంభిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ఏఎన్ఎంసబ్ సెంటర్లను పల్లె దవాఖానాలుగా అప్‌గ్రేడ్‌గా మారుస్తున్నారు. దీనితో ప్రాథమిక వైద్యసేవలు, గ్రామీణ ప్రజలకు మరింత మెరుగ్గా అందుబాటులోకి వస్తాయి. మాతృమరణాలు ప్రతిలక్ష ప్రసవాలకు అతి తక్కువగా ఉండాలని సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సూచిక చెప్తున్నది. రాష్ట్రంలో ఎంఎంఆర్ ఈ రోజున నలభైమూడుగా ఉంది. తద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఈ లక్ష్యాన్ని చేరుకొన్నది. చిత్తశుద్ధితో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తీసుకొన్నకార్యాచరణ మూలంగానే ఇది సాధ్యపడింది. ●

# కాంగ్రెస్ 'ఉచిత' పథకాలకు రూ.52వేల కోట్లు కేటాయింపు

## కర్ణాటక బడ్జెట్

**బెంగళూరు, జులై 7:** కర్ణాటకలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అయిదు హామీలు అతి కీలకమైనవి. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ప్రతి ఇంటికి ప్రతి నెలా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, ప్రతి మహిళకూ ప్రతినెలా రూ.2వేల నగదు బదిలీ, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 10 కేజీల ఉచిత బియ్యం వంటివి ఇందులో ఉన్నాయి. ఈ



పరిణామాల మధ్య సిద్ధరామయ్య ప్రభుత్వం శుక్రవారం వార్షిక బడ్జెట్‌ను ప్రతిపాదించింది. ఆర్థిక శాఖను పర్యవేక్షిస్తోన్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బడ్జెట్ ప్రతిపాదనలను సభలో ప్రవేశ పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన మొదటి పూర్తిస్థాయి బడ్జెట్ ప్రతిపానదలు ఇవి. బడ్జెట్ మొత్తం వ్యయం 3,27,747 కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. ఇందులో రెవెన్యూ వ్యయం 2, 50,933 కోట్ల రూపాయలు. మూలధన వ్యయం 54, 374 కోట్ల రూపాయలు, రుణాల చెల్లింపు కింద 22,441 కోట్ల రూపాయలు, అత్యధికంగా విద్యారంగానికి రూ. 37,587 కోట్లను కేటాయించింది. మొత్తం బడ్జెట్‌లో విద్యా రంగానికి కేటాయించిన వాటా 11 శాతం. మహిళా-శిశు సంక్షేమానికి రెండో ప్రాధాన్యతను ఇచ్చింది. దీనికి రూ.24, 166 కోట్లను ఈ వార్షిక బడ్జెట్‌లో ప్రతిపాదించింది. మొత్తం బడ్జెట్ కేటాయింపుల్లో మహిళా శిశు సంక్షేమానికి కేటాయించిన వాటా ఏడుశాతం. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి నాలుగు శాతం నిధులను మంజూరు చేసింది. దీని విలువ 14,950 కోట్ల రూపాయలు. ఎన్నికల్లో ఇచ్చిన అయిదు ఉచిత పథకాలను అమలు చేయడానికి ప్రత్యేకంగా రూ.52వేల కోట్లు కేటా యించింది ప్రభుత్వం. ఈ అయిదు ఉచిత పథకాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా కోటి 30 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతాయని ప్రభుత్వం అంచనా వేసింది. వ్యవసాయ రంగానికి సమాన ప్రాధాన్యతను ఇచ్చింది. గతంలో బిజెపి ప్రభుత్వం వ్యవసాయోత్పత్తుల మార్కెటింగ్ (ఎపిఎంసి) యాక్ట్‌లో చేసిన సవరణలను ఉపసంహరిస్తున్నట్లు సిద్ధరామయ్య ప్రకటించారు. శివమొగ్గ, చిక్‌మగళూరు, హాసన్, దక్షిణ కన్నడ, కొడగు, ఉత్తర కన్నడ, ఉడుపి జిల్లాల్లో వ్యవసాయోత్పత్తులను రవాణా చేయడానికి పికప్ వ్యాన్లను కొనుగోలు చేయడానికి ఏడు లక్షల రూపాయల వరకు వడ్డీలేని రుణాన్ని అందచేస్తామన్నారు.



# భయపడేవాడు మోడీయే కాదు!

## అవినీతిపై కఠిన కార్యాచరణ తప్పదు

## ఛత్తీస్‌గఢ్‌లో ప్రధాని మోడీ

**రాయ్‌పూర్,జులై 7:** ఛత్తీస్‌ఘర్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిపై రాజీపడే ప్రశ్నేలేదని ప్రధానిమోడీ అన్నారు. అవినీతిప్రభుత్వంపై చర్యలు తప్పక ఉంటాయనిహెచ్చరించారు. భయపడేవాడు మోడీయే కాదన్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఛత్తీస్‌ఘర్ సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేయ బోనని చెప్పారు. ఈ ఏడాది చివరలో ఈరాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఛత్తీస్‌ఘర్ రాజధాని రాయ్‌పూర్‌లో 7600 కోట్ల విలువైనఅభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భయపడేవాడు మోడీయే కాదని చెప్పారు. కాంగ్రెస్ ఎంత గట్టిగా ప్రయత్నించినప్పటికీ తాను ఛత్తీస్‌ఘర్ సంక్షేమానికి చర్యలు చేపట్టడంలో వెనుకాడే ప్రశ్నేలేదన్నారు. ఛత్తీస్‌ఘర్‌లో కాంగ్రెస్ పెట్టిన పెట్టుబడులకు రెట్టింపు తాము పెట్టామని చెప్పారు.పేదలకు కాంగ్రెస్ శత్రువు అని ఛత్తీస్‌ఘర్ ప్రభుత్వం మారాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆ రాష్ట్రంలో ఆ గాలి వీస్తోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని ఓ పంజా అంటే పరోక్షంగా హస్తం పేరు ప్రస్తావిస్తూ అడ్డుకుంటున్నదని దుయ్యబట్టారు. ఇది కాంగ్రెస్ పంజా అని ప్రజల హక్కులను లాక్కుంటున్నదని ఆరోపించారు. రాష్ట్రాన్ని దోచుకుని నాశనం చేయాలని ఈపంజా సంకల్పించిందని చెప్పారు. ఛత్తీస్‌ఘర్ ముఖ్యమంత్రి భూపేష్ భాఘెల్ సమక్షంలోనే మోడీ ఈ ఆరోపణలుచేసారు. ఈ కొత్త ప్రాజెక్టులవల్ల ఉద్యోగావకాశాలు పెరుగుతాయని ప్రజల జీవితాలు మెరుగు పడతాయని మోడీ తెలిపారు. గిరిజన ప్రాబల్య ప్రాంతాల్లో సదుపాయాలు అభివృద్ధి ప్రస్థానం కొత్తపుంతలు తొక్కుతున్న దన్నారు. రాష్ట్రంలోని అంటాగఢ్ రాయ్‌పూర్ మధ్య నడిచే కొత్త రైలును మోడీ వర్చువల్ విధానంలో జెండా ఊపి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం లబ్ధిదారులకు కార్డులు పంపిణీ చేసారు. మోడీ కార్యక్రమానికి వస్తూ బస్సు ప్రమాదానికి గురయి మరణించిన ముగ్గురికి ప్రధాని తొలుత సంతాపం ప్రకటించారు. గాయపడినవారు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు. వారిచికిత్సకు సహకరిస్తా మన్నారు. ముఖ్యమంత్రిభూపేష్ భాఘెల్ అంతకు ముందు మోడీకి కొన్ని బహుమతులు అందచేసారు. ప్రపంచంలోనే గీతాప్రెస్ ఒక సంస్థ కాదని నమ్మిన సిద్ధాంతాల కోసం జీవిస్తున్న ఏకైక ముద్రణాలయమని గీతాప్రెస్ ముఖ్యమంత్రి అభివందించారు. లక్నోలో జరిగిన గీతాప్రెస్ కార్యక్రమంలో పాల్గొన్న మోడీ గీతాప్రెస్ అనేది కేవలం ప్రింటింగ్‌ప్రెస్ మాత్రమే కాదని, కోట్లాది ప్రజలకు దేవాలయమని అన్నారు. ప్రెస్‌పేరులో గీత ఉందని, గీతకోసమే పనిచేస్తోందని ప్రశంసించారు. గీతాప్రెస్ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని శుక్రవారం పాల్గొన్నారు. గీతాప్రెస్ నేపాలి భాషలో అనువదించిన శివపురాణం, మహా శివపురాణం పుస్తకాలను ఈసందర్భంగా ఆవిష్కరించారు. యుపి ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్‌కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి సారథ్యంలోని జ్యూరీ ఇటీవలే 2021 సంవత్సరానికిగాను గీతాప్రెస్‌కు గాంధీ శాంతిపురస్కారాన్ని ప్రకటించింది. ఈ బహుమతికింద కోటిరూపాయల నగదు, మెమెంటో ప్రదానం ఉంటుంది. అయితే విరాళాలు తీసుకోవడం తమ సాంప్రదాయం కాదని కోటిరూపాయల నగదుపురస్కారాన్ని తాము అంగీకరించడంలేదని గీతాప్రెస్ సున్నితంగా తిరస్కరించింది. యుపి పర్యటనలో భాగంగా ప్రధాని తన నియోజకవర్గం వారణాసిలోనూ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గోరఖ్‌పూర్ రైల్వేస్టేషన్ నుంచి లక్నో, జోథ్‌పూర్ అహ్మదాబాద్ వందేభారత్ రైళ్లను ప్రారంభించారు. 498 కోట్ల వ్యయంతో గోరఖ్‌పూర్ రైల్వేస్టేషన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసారు. వివిధ ప్రాజెక్టులను జాతికి అంకితం చేసారు.

# బ్రిజ్‌భూషణ్‌కు కోర్టు సమన్లు

**న్యూఢిల్లీ,జులై 7:** బిజెపి ఎంపి భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ సింగ్‌పై మహిళా రెజ్లర్లు పెట్టిన లైంగిక వేధింపులకేసులో కీలకపరిణామం చోటుచేసుకుంది. ఈకేసులో ఆయనకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూకోర్టు సమన్లు జారీచేసింది. విచారణ నిమిత్తం జులై 18న న్యాయస్థానం ఎదుట హాజరుకావాలని కోర్టు ఆయనను ఆదేశించింది. ఈ కేసులో నిందితుడిపై విచారణ



జరిపేందుకు తగిన ఆధారాలున్నాయని న్యాయస్థానం ఈ సంద ర్భంగా వెల్లడించింది. బ్రిజ్ భూషణ్‌తో పాటు సస్పెన్షన్ వేటుకు గురైన రెజ్లింగ్ సమాఖ్య అసిస్టెంట్ సెక్రటరీ వినోద్ తోమర్‌కు కూడా కోర్టు సమన్లు జారీ చేసింది. బ్రిజ్‌భూషణ్‌పై లైంగిక అరోపణలుచేసిన రెజ్లర్లు ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈక్రమంలోనే ఆయనపై ఢిల్లీపోలీసులు కేసునమోదు చేసారు. ఆరుగురు మహిళా రెజ్లర్లతో మొదటి ఎఫ్ఐఆర్ మరో మైనర్ రెజ్లర్ తండ్రి ఫిర్యాదుతో రెండో ఎఫ్ఐఆర్ ఏప్రిల్ 28న దాఖలయింది. మైనర్‌తండ్రి పెట్టిన కేసుకు బాధితురాలి వయసుపై అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఈ క్రమంలోనే బ్రిజ్‌భూషణ్‌పై ఛార్జిషీట్‌దాఖలుచేసిన పోలీసులు ఆనపై నమోదయిన పోక్సో కేసును తొలగించాలని కోరుతూ కోర్టులో మరో నివేదికను సమర్పించారు. ఈ పోక్సోకేసుపై ప్రస్తుతం కేసు విచారణ జరుగుతోంది. వేధింపులపై ఢిల్లీపోలీసులు రెండు ఎఫ్ఐఆర్‌లతోపాటు పది ఫిర్యాదులను నమోదుచేసారు. మహిళా రెజ్లర్లను అనుచితంగా తాకడం, వారిఛాతీపై చేయి వేయడం నడుముభాగాన్ని చేతితో తడమడం లాంటివి చేసేవారని రెజ్లర్లు ఆరోపించారు. లైంగిక ఆరోపణల నేపథ్యంలో బ్రిజ్‌భూషణ్‌ను రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షపదవి నుంచి తప్పించి సమాఖ్య వ్యవహారాలను ఆడ్‌హాక్ కమిటీ నిర్వహిస్తోంది. దీనితో సమాఖ్యకు జులై 11న ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. అయితే దీనిపై గువాహతి హైకోర్టు స్టే విధించడంతో ఆ ఎన్నికలు మరోసారి నిలిచిపోయాయి.

# పాకిస్థాన్‌లో మళ్లీ భారీ వరదలు!

**ఇస్లామాబాద్, జులై7:** పాకిస్థాన్‌లో గతేడాది వచ్చిన వరదల నష్టాన్ని ఇంకా మరిచిపోకముందే ఈ యేడాది మరోసారి ఉపద్రవం ముంచుకొచ్చింది. తాజాగా రుతుపవనాల కారణంగా పాక్‌ను భారీ వరదలు ముంచెత్తాయి. దీనికి తోడు పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఇప్పటి వరకు 50 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. జూన్ 25 నుంచి రుతుపవనాల కారణంగా భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 50 మంది మృతితి చెందారు. మరో 87 మందిది తీవ్రంగా గాయపడ్డారు అని పాక్ జాతీయ విపత్తు నిర్వహణ విభాగం అధికారి వెల్లడించారు. ఈసారి వరదల్లో ఇప్పటి వరకు తూర్పు పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యధిక మరణాలు సంభవించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. వీరిలో అత్యధిక మంది కరెంట్ షాక్,భవనాలు కూలి చనిపోయారు.



వాయవ్య పాకిస్థాన్‌లోని షాంగ్ల జిల్లాలో కొండచరియలు విరిగిపడి పలువురు మృతి చెందారు. 8 మంది చిన్నారుల మృతదేహాలను వెలికితీశారు. గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. లాహోర్ నగరంలో రికార్డు స్థాయిలో వర్షం పడింది. ఫలితంగా రోడ్లు జలాశయాలను తలపించాయి. నగరంలో 35 శాతం ఇళ్లకు విద్యుత్తు, నీటి సరఫరా నిలిచిపోయింది. రానున్న రోజుల్లో మరింత భారీగా వర్షపాతం నమోదవుతుందని, పంజాబ్‌లోని లోతట్టు ప్రాంతాల్లో వరదలు వస్తాయని ఆ దేశ వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను భారీ సంఖ్యలో తరలిస్తున్నారు. గతేడాది వచ్చిన వరదల్లో మూడోవంతు పాకిస్తాన్ నీటిలో కొన్ని నెలలపాటు ఉండిపోయింది. దాదాపు 1,700 మంది ఈ వరదల్లో ప్రాణాలు కోల్పోయారు. సుమారు 28 బిలియన్ డాలర్ల ఆస్తినష్టం జరిగిందని గణాంకాలు వెల్లడించాయి. నాటి విపత్తులో దెబ్బతిన్న ప్రాంతాల పునర్‌నిర్మాణంకు 2,10 యేళ్ల సమయం పడుతుందని భావిస్తున్నారు. ఆ వరదల వల్ల దేశంలో పేదరికం 5 శాతం పెరిగిందని, దాదాపు 90 లక్షల నుంచి 1.20 కోట్ల మంది దారిద్ర్యరేఖ దిగువకు చేరారని లెక్కలు చెబుతున్నాయి. 18,20 లక్షల మంది ఉపాధి కోల్పోయారని పోస్ట్ డిజాస్టర్ నీడ్స్ అసెస్‌మెంట్ నివేదిక వెల్లడించింది.

# సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని డిఐజి ఆత్మహత్య

**కోయంబత్తూర్, జులై 7:** సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని తమిళనాడుకు చెందిన పోలీస్ ఉన్నతాధికారి ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. డిఐజి ర్యాంకుకు చెందిన ఆయన శుక్రవారం తన నివాసంలోనే ప్రాణాలు తీసుకున్నారు. ప్రాథమిక వివరాల ప్రకారం, సి.విజయ్ కుమార్ కోయంబత్తూర్ సర్కిల్‌లో డిఐజి హోదాలో పనిచేస్తున్నారు. ఆ నగరానికి చెందిన రెడ్‌ఫీల్డ్స్‌లోని క్వార్టర్స్‌లో తన కుటుంబంతో కలిసి ఆయన నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం ఆరు గంటల సమయంలో తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని ప్రాణాలు తీసుకున్నారని సమాచారం. తీవ్ర ఒత్తిడే ఆయన మరణానికి కారణమని తెలుస్తోంది. పోస్టుమార్టం నిమిత్తం కోయంబత్తూర్ మెడికల్ కాలేజ్ హాస్పిటల్‌కు మృతదేహాన్ని తరలించారు.

గత యేడాది చివరి నుంచి విజయ్ కుమార్ డిఐజి హోదాలో పనిచేస్తున్నారు. ఆయన 2009 బ్యాచ్‌కు చెందిన ఐపిఎస్ అధికారి. ఆయన కాంచీపురం, కడలూరు, నాగపట్టణం, తిరువూరు జిల్లాల్లో ఎస్పీగా పనిచేశారు.

# ఇకపై గస్తీకోసం పోలీస్ డ్రోన్లు

## దేశంలోనే తొలిసారిగా చెన్నైలో ప్రారంభం



**చెన్నై, జులై7:** పోలీసుల అస్త్రాల్లోకి తాజాగా అధునాతన డ్రోన్లు చేరాయి. నగరంలోని అడయార్‌లోని బెసెంట్‌నగర్ అవెన్యూలో డ్రోన్ పోలీస్ యూనిట్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఇందుకు రూ.3.6 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ తరహా ప్రయోగం దేశ పోలీసింగ్‌లోనే తొలిసారి. ఈ కేంద్రంలో తొమ్మిది అధునాతన డ్రోన్లున్నాయి. ఇవన్నీ 24 గంటలూ సేవలు అందించనున్నాయి. వాటిని ఎగరవేయడానికి, చాకచక్యంగా వినియోగించడానికి అక్కడి పోలీసులకు శిక్షణ ఇచ్చారు. డ్రోన్లు అందించే సమాచారాన్ని విశ్లేషించేందుకు ఈ కేంద్రంలో కంప్యూటర్లు, ఇతర కంట్రోల్ వ్యవస్థ సిద్ధం చేశారు. తీవ్రత ఎక్కువ ఉన్న ఘటనలు, భారీ ర్యాలీలు, ఆందోళనలు, ఇతర ప్రత్యేక సందర్భాల్లో సేవలందించేందుకు వీలుగా ఈ యూనిట్ పనిచేస్తోంది. అన్ని సందర్భాలకు వినియోగించేవి 6 డ్రోన్లతో పాటు హెవీ లిఫ్ట్ మల్టీ రోటర్ డ్రోన్ ఒకటి, సర్వేలు నిర్వహించే లాంగ్‌రేంజ్ సర్వే వింగ్ ప్లేన్ అందుబాటులోకి వచ్చాయి. అన్ని డ్రోన్లకు కృత్రిమ మేధ సాంకేతికత జోడించారు. దీంతో డాటాను ఆటోమేటిక్‌గా పోలీసులకు పంపించే ఏర్పాట్లు ఉంటటాయి. ప్రత్యే ఉత్సవాలు, ర్యాలీలు, ఇతర ఆందోళనలు జరిగినప్పుడు అక్కడికొచ్చిన జనాలు ఎంత మందది ఉన్నారు అంచనా వేయడానికి ఈ సాంకేతికతను వాడనున్నారు. నింగిలోకి ఎగురతూనే అనుమానితుల వాహనాల నంబర్ ప్లేట్లను గుర్తించి, ఆ వివరాలను కంట్రోల్ రూమ్‌కు పంపేలా ఆటోమేటిక్ నంబర్‌ప్లేట్ రికగ్నైషన్ కెమెరాల్ని అమర్చారు.

చోరీకి గురైన వాహనాల్ని కూడా ఇవి పట్టేస్తాయి. కంట్రోల్‌రూమ్ నుంచి నిందితుల ఫొటోలల్ని సైతం ఈ డ్రోన్లకు అనుసంధానిస్తున్నారు. ఫేస్ డిటెక్షన్ సాంకేతికతతో వారిని పట్టుకునేందుకు వీలుంటుంది. నేరస్థుల్ని వెంటాడి పట్టుకోవడంలో వీటటిఎని వినియోగించేలా మరిన్ని ప్రయోగాలు చేస్తున్నారు. హెవీ లిఫ్ట్ డ్రోన్‌తో విపత్తుల సమయంలో బాధితుల్ని రక్షించేందుకు వీలుగా అమరికలున్నాయి. వీటటికున్న అధునాతన కెమెరాలతో బాధితుల్ని గుర్తించి అక్కడిని డ్రోన్ వెళ్లి, వారిని రక్షించేలా వీటిలో సామర్థ్యాన్ని పెంచారు. సముద్రంలో మునుగుతున్న వారి కోసం ప్రత్యేక జాకెట్లను కూడా వీటితోనే చేరవేయనున్నారు. రాత్రితి సమయాల్లో సైతం ఇవవి సేవలందించేలా ఏర్పాట్లున్నాయి.

# అనంత పద్మనాభుడి కంటే పూరీ జగన్నాథుడి వద్ద అపార సంపద

**భువనేశ్వర్, జులై7:** ఒడిశాలోని పూరీ జగన్నాథ ఆలయంలోని రత్నభాండార్ గత 45 ఏళ్లుగా చర్చ నడుస్తోన్న విషయం తెలిసిందే. గతంలో రాజులు, భక్తులు స్వామివారికి సమర్పించిన అనేక బంగారు, వజ్ర వైఢూర్యాలు, రత్నాభరణాలు ఉన్నాయని వీటి విలువ వెలకట్టలేనిదని అంచనా. చివరిసారిగా ఆలయంలోని రత్నభాండార్ 1978లో తెరిచారు. అప్పటి నుంచి ఇది మిస్టరీగానే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో రత్నభాండార్ తెరిచి , ఆస్తులను లెక్కించాలని కోరుతూ జూన్ 30 ఒడిశా హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు అఫిడవిట్ దాఖలు చేయాలని జగన్నాథ ఆలయ యంత్రాంగానికి జులై 5న నోటీసులు జారీ చేసింది. దీనిపై జగన్నాథ్ ఆలయ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ రంజన్ కుమార్‌దాస్ మాట్లాడుతూ హైకోర్టు నోటీసుపై స్పందన తెలియజేస్తామని అన్నారు. ఇదిలా ఉండగా జగన్నాథ ఆలయ చట్టం 1955 ప్రకారం రత్నభాండార్‌ను ప్రతి మూడేళ్లకు ఒకసారి తెరిచి సంపద లెక్కించాలి. కానీ అలా జరగడంలేదు. 1926,1978లో ఒకసారి ఖజానాను తెరిచి స్వామివారి సంపదను పరిశీలించారు. అప్పటి నుంచి గత 45 ఏళ్లుగా రత్నభాండార్ తలుపులు తెరుచుకోలేదు. కానీ అయిదేళ్ల కిందట 2018లో ఒడిశా ప్రభుత్వం రత్న భాండార్‌ను తెరవడానికి ప్రయత్నించిందది. కానీ రత్న భాండార్ తాళాలు మాయం కావడంతో అవి ఫలించలేదు. ఈ అంశంపై మే నెలలోనే సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలన్నీ బయట పెట్టాలని డూప్లికేట్ తాళాలతో గదిని తెరవాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కాగా, జగన్నాథ ఆలయ రత్నభాండార్‌లోని 7 గదుల్లో స్వామికి సంబంధించిన విలువైన ఆభరణాలు, వజ్రవైఢూర్యాలు ఎన్నో ఉన్నాయి. శతాబ్దాలుగా అనేక మంది రాజులు, భక్తులు స్వామివారికి భక్తితో సమర్పించిన కానుకలను ఒక్కసారి లెక్కించి, తిరిగి భద్రపరచాలని 1984లో అప్పటి దేవాలయ అధికారులు భావించారు. ఇందులో భాగంగా మొదటి మూడు గదులను తెరచి సంపదను లెక్కించి, తర్వాత నాలుగో గది దగ్గరకు వచ్చేసరికా అక్కడ నుంచి సర్పాలు బుసలుకొడుతున్న శబ్దాలు వినిపించాయి. దీంతో మిగతా గదులను తెరవకుండా లెక్కింపు అసంపూర్ణంగా నిలిచిపోయింది. అయితే రత్నభండార్‌ను తెరవడంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ గదులను తెరిస్తే అరిష్టమంటూ వాదిస్తున్నారు. నాగబంధం ఉందనే కారణంతోనే 2011లో అనంతపద్మనాబుడి ఆలయం ఆరో గదిని తెరవలేదు. పద్మనాభస్వామి ఆలయం మాదిరిగా అపార సంపదలు ఇక్కడ కూడా వెలుగుచూసినా ఆశ్చర్యపడనక్కర్లేదని కొందరు అంటున్నారు.

**45 యేళ్లుగా వీడని మిస్టరీ**





# పెద్దవయసు సాకుగా చూపి సానుభూతి

## పవార్ మద్దతుదారులకు ఫడ్నవిస్ కౌంటర్


**ముంబయి, జులై 7:** ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ వయోభారాన్ని చూపించి ఆయన మద్దతుదారులు సానుభూతి పొందాలనిచూస్తున్నారని మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ పేర్కొన్నారు. బహుశా ఆయన వందేళ్లవరకూ జీవించే అవకాశంఉంది. ఆయన కోరుకున్నంతకాలం రాజకీయాల్లో కొనసాగవచ్చని, అయితే కొందరు ఆయన మద్దతుదారులు మాత్రం ఆయనకున్న పెద్దవయసును సాకుగా చూపించి సానుభూతి పొందాలని విఫలయత్నంచేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేతో కలిసి ఆయన మీడియాతోమాట్లాడుతూ ఎన్సీపీచీలికలపై తొలిసారి సమగ్రంగా మాట్లాడారు. మహారాష్ట్ర ఎన్సీపీలో చీలికలు రావడం, దీనితో ఆయన అన్న కొడుకు అజిత్‌పవార్ బాబాయ్‌పై తిరుగుబాటుచేసి 29 మంది ఎమ్మెల్యేలతోకలిసి వెళ్లి ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంలో చేరడం, ఆయనడిప్యూటి సిఎంగాను, తొమ్మిది కేబినెట్‌పదవులు కూడా దక్కించుకోగలిగారు. అలాగే ప్రఫుల్‌పటేల్‌కు కేంద్ర మంత్రి పదవిని కూడా బిజెపి హైకమాండ్ ఆశలుచూపించింది. 83 ఏళ్ల వయసులో ఇక మీరు విశ్రాంతి తీసుకోండి నాకు ముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యం ఉంది. ఇంకా మీకు రాజకీయాలెందుకు? అంటూ అజిత్‌పవార్ బాబాయ్‌పై చేసిన విమర్శలకు శరద్‌పవార్‌కుమార్తె ఘాటుగానే స్పందించింది.

# దెయ్యం చెప్పిందని భార్యను హత్యచేసి మెదడు తినేసిన శాడిస్టు భర్త

**మెక్సికోసిటీ, జులై 7:** దెయ్యం చెప్పిందని మూఢనమ్మకంతో తనభార్యను ముక్కలుగా హత్యచేయడంతో పాటు ఆమె మెదడును బయటికి తీసి తినేసిన కిరాతక భర్త ఉదంతాన్ని మెక్సికో పోలీసులు గుర్తించి అరెస్టుచేసారు. ఇదంతా ఒక మాజీ ప్రేయసి ప్రియుడిమధ్య జరిగిన వివాదానికి కారణంగాజరిగినట్లు పోలీసులు గుర్తించారు. భార్య శరీరాన్ని ముక్కలుచేయడంతోపాటు ఆమె మెదడును తొలగించి ఆర్తిగా భోజనంచేసినట్లు తినేశాడు. నిందితుడు డ్రగ్స్, మధ్యపానానికి అలవాటు పడటంతో ఈ ఘాతుకానికి తెగబడినట్లుచెపుతున్నారు. ముక్కలుగాచేసి బాధితురాలి మృతదేహం భాగాలుపడేసిన ప్రాంతాలను గుర్తించిన పోలీసులు వాటిని వెలికితీసి నిందితుడిని ప్రశ్నిస్తే దెయ్యం చెప్పిందని భార్యను హత్యచేసి మెదడును తినేసానని స్వయంగా ఒప్పుకోవడం నిందితుడి మానసిక స్థితికి పరాకాష్ట అని చెప్పాలి. మెక్సికో నగరంలోని ప్యూబ్లా నగరంలో నివసించే 32 ఏళ్ల అల్వారోను నిందితుడిగా తేల్చినపోలీసులు విచారణలో నిందితుడు నేరం అంగీకరించినట్లు తెలిపాడు. 38 ఏళ్ల మరియా మైంట్ సెరాట్ అని మాస్ మోంటియెల్‌కు పెళ్లియి ఏడాదికూడా కాలేదని కుటుంబసభ్యులు వెల్లడించారు. అయితే మారియాకు అప్పటికే పెళ్లయి ఐదుగురు పిల్లలు న్నట్లు తెలిపారు. 23 ఏళ్లనుంచి 12ఏళ్లమధ్యవయసు పిల్లలున్నట్లు వెల్లడించారు. అల్వారో మళ్లీ వివాహంచేసున్నట్లు తెలిపారు. హత్యచేసిన సమయంలో అల్వారో డగ్స్ తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. శాంటా ముర్టే అనే దెయ్యం ఆదేశాలమేరకు తనభార్య మరియాను హత్య చేసానన్నాడు. హత్యతర్వాత ఆమె శరీరాన్ని ముక్కలుచేసి అనంతరం మరియా మెదడును తీసి తిన్నట్లు చెప్పాడు. ఆతర్వాత శరీరభాగాలను సంచుల్లోనింపి తన ఇంటి వెనుక ఉన్న అటవీప్రాంతంలోని లోయలో పడేసినట్లు పోలీసులకు వివరించాడు. అయితే భార్యనుచంపిన విషయాన్ని ఆమె కుమార్తెల్లో ఒకరికిఫోన్‌చేసి చెప్పానని మరియా తల్లి మరియా లీసియా మోనిటెల్ సెర్రాన్ వెల్లడించారు. మరియాను చంపి ప్లాస్టిక్‌సంచుల్లోనింపి ఉంచానని, వచ్చి తీసుకెళ్లాలని తనకు చెప్పాడని ఆమె పోలీసులకు తెలిపింది. కిరాతకంగా సుత్తి కొడవలిలోహత్యచేసాడని మరియా తల్లి ఆరోపించారు. మరియా సంతానంలో ఇద్దరుచిన్నప్లిలు మాత్రమే తమతో ఉంటారని, మిగిలినవారు వేరుగా ఉంటారన్నాడు. కుమార్తెలు స్నానంచేస్తుండగా చాటుగా చూసేవాడని, అసభ్యంగా ప్రవర్తించేవాడని తెలిపారు. తన కుమార్తెకు ఇవన్నీ తెలిసి అల్వారోను దూరంపెట్టిందన్నారు. అల్వారో ఒక బిల్డర్ అని ఆతడు మద్యం డ్రగ్స్‌కు బానిసయి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలిపారు. అల్వారో దెయ్యానికి సంబంధించిన పోస్టులు సోషల్ మీడియాల్లో పెట్టేవాడని పోలీసులు గుర్తించారు.

# కేరళలో అరుదైన బ్రెయిన్ ఇన్ఫెక్షన్ భయం

## సోకితే ప్రాణాంతకమే!



**తిరువనంతపురం, జులై7:** కేరళలో అరుదైన బ్రెయిన్ ఇన్ఫెక్షన్ భయాందోళనకు గురిచేస్తోంది. ఈ వ్యాధి కారణంగా రాష్ట్రంలో ఓ 15 ఏళ్ల బాలుడు మృతిచెందాడు. దీంతో అప్రమత్తమైన ఆరోగ్య యంత్రాంగం కలుషిత నీటిలో స్నానాలు చేయద్దంటూ ప్రజలను హెచ్చరించింది. అలప్పుళ జిల్లా పనవల్లికి చెందిన 15 ఏళ్ల బాలుడు ప్రైమరి అమీబిక్ మెనింజోఎన్‌ఫైఫలిటిస్ అనే అరుదైన వ్యాధితో ఇటీవల మృతి చెందాడు. ఈ వ్యాధి కారణంగా గతంలో కేరళలో అయిదు మరణాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్రఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ వెల్లడించారు. 2016లో అలప్పుళలో ఒకరు ఈ వ్యాధితో మృతిచెందగా 2019లో మలప్పురంలో ఒకటి. 2020లో కోజికోడ్, మలప్పురంలో రెండు, 2022లో త్రిశూల్‌లో ఒక మరణం నమోదైనట్లు తెలిపారు. ఇప్పటివరకు ఈ వ్యాధి సోకినవారంతా ప్రాణాలు కోల్పోయారని, మరణాల రేటు 100 శాతంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. కలుషిత నీటిలో స్వేచ్ఛగా సంచరించే అమీబా కారణంగా ఈ వ్యాధి సోకుతుంది. మెదడుకు ఇన్ఫెక్షన్ సోకుతుంది. అమెరికాకు చెందిన సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపిన వివరాల ప్రకారం ఈ జీవి ముక్కు ద్వారా లోనికి ప్రవేశించి మెదడు వద్దకు చేరుకుంటుంది. దానిని ఆహారంగా భావించి అక్కడి కీలక ప్రాంతాలపై దాడి చేస్తుంది. తద్వారా నాడీ వ్యవస్థా దెబ్బతింటుంది. దాంతో పిఎమ్ సమస్య తలెత్తుతుంది. తీవ్రమైన భరించలేని తలనొప్పి ఈ ఇన్ఫెక్షన్ మొదటి లక్షణం. అనంతరం మానసిక సంతులత దెబ్బతినడం, భ్రాంతికి గురవడం తదితర అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. గతంలో దక్షిణాఫ్రికాలోనూ ఈ ఇన్ఫెక్షన్ వెలుగుచూసింది. అయితే ఇది అంటువ్యాధి కాదని వైద్యులు చెప్పడం కాస్త ఊరట కలిగించే విషయం. దీనికి ప్రభావంతమైన ఔషధం అందుబాటులో లేదు. ఇప్పటికే ఉన్న కొన్ని రకాల ఔషధాల సమ్మేళనాలతో వైద్యం చేస్తారని సిడిసి వివరించింది. ఈ నేపథ్యంలో వ్యాధి తీవ్రత దృష్ట్యా రాష్ట్ర వైద్యారోగ్యశాఖ అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. కలుషిత నీటిలో స్నానాలు చేయవద్దని హెచ్చరించారు.

# పోర్న్‌సైట్‌లపై త్రిపుర అసెంబ్లీలో రగడ

**అగర్తల,జులై 7:** మానవ హారాలు తోపులాటలు, బల్లలమీదకు ఎక్కడం వంటిచేఉష్టలు నినాదాలతో శుక్రవారం త్రిపుర అసెంబ్లీ దద్దరిల్లింది. విపక్షనేతలు వ్యవహరించిన తీరుతో రసాభాసగా మారిపోయింది. సభా కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. దాంతో స్పీకర్ ఒకరోజుపాటు ఐదుగురుసభ్యులను సస్పెండ్‌చేసారు. గతంలో సభలో బిజెపి



ఎమ్మెల్యే ఒకరు అశ్లీల దృశ్యాలుచూస్తూ పట్టుబడిన ఘటనే తాజాపరిస్థితిక ఆమూలం అయింది. ఈ ఏడాదిమార్చిలో బిజెపి ఎమ్మెల్యే జాదవ్‌లాల్‌నాథ్ అసెంబ్లీలో అశ్లీల దృశ్యాలుచూస్తూ అడ్డంగా దొరికిపోయారు. రాష్ట్ర బడ్జెట్‌గురించి చర్చిస్తుంటే ఆయన మాత్రం అభనయంతర విడియోలు వీక్షించారు. ఆయన వెనక కూర్చున్న వ్యక్తి ఒకరు ఈ తీరును చిత్రీకరించారు. దాంతో ఆయన వ్యవహారం వైరల్ అవడమే కాకుండా తీవ్ర విమర్శలకు దారితీసింది. తాజాగా బడ్జెట్ సెషన్ ప్రారంభం కాగానే కాంగ్రెస్, త్రిపామోథాపార్టీకి చెందిన ఎమ్మెల్యేలు జాదవ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. మరికొంతమంది సభను గంగాజలం చల్లి శుద్ధిచేసేప్రయత్నంచేసారు. అలాగే ఆ విడియోలపై చర్చించాలంటూ ప్రతిపక్షనేత అనిమేష్ దేబ్‌వర్మ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టగా స్పీకర్ దానిని తిరస్కరించారు. ఇవన్నీ కలిసి సభలో తీవ్ర నిరసనలకు కారణం అయ్యాయి. దాంతో విపక్ష ఎమ్మెల్యేలు వెల్‌లోకి దూసుకురావడం మానవ హారాలుగా ఏర్పడటం బల్లలపైల నడవడం వంటి చర్యలకు పాల్పడ్డారు. ఈ క్రమంలోనే స్పీకర్ ఐదుగురు ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు వేసారు. ఈ చర్యను నిరసిస్తూ జాదవ్‌పై చర్యలు తీసుకోవాలంటూ ప్రతిపక్ష పార్టీ సభ్యులంతా సభనునుంచి వాకౌట్‌చేసారు. కొద్దిగంటల తర్వాత ఐదుగురుసభ్యులపై తీసుకున్న క్రమశిక్షణా చర్యలను స్పీకర్ ఎత్తివేసారు. ఇదిలా ఉంటే తనపై వచ్చిన ఆరోపణలకు జాదవ్ గతంలో వివరణ ఇచ్చారు. సభలో ఉండగా మొదట తనకు ఫోన్‌కాల్ వచ్చిందని ఆ తర్వాత దానంతట అదే పోర్న్‌సైట్ ఓపెన్ అయిందన్నారు. ఆ దృశ్యాలను గుర్తించిన వెంటనే ఆ సైట్‌నుమూసివేసానని యాదవ్ చెప్పుకొచ్చారు.

# పరువునష్టం కేసులో రాహుల్‌కు చుక్కెదురు


## స్టే పిటిషన్‌ను కొట్టివేసిన గుజరాత్ హైకోర్టు

**గాంధీనగర్, జులై 7:** మోడీ ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఎదురుదెబ్బ తగిలింది. తనకు విధించిన రెండేళ్ల శిక్షను నిలిపివేయాలంటూ వేసిన స్టే పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు కొట్టేసింది. ఈ కేసులో సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును ఉన్నత



న్యాయస్థాయం సమర్థించింది. రాహుల్ ఇప్పటికే దేశవ్యాప్తంగా 10 కేసులను ఎదుర్కొంటున్నారు. ఇక ఈ కేసులో ఆయనకు కిందికోర్టు శిక్ష విధించడం సరైనదే. న్యాయపరమైనదే. ఈ శిక్షను నిలిపివేసేందుకు ఎలాంటి కారణాలు కనిపించట్లేదు. అందుకే పిటిషనర్ అభ్యర్థనను కొట్టివేస్తున్నాం అని జస్టిస్ హేమంత్ ప్రచక్ తీర్పు వెలువరించారు. జైలు శిక్షపై స్టే ఇవ్వకపోవడంతో రాహుల్‌పై అనర్హత వేటు కొనసాగుతుంది. వచ్చే యేడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గుజరాత్ హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బే. అయితే ఈకేసులో రాహుల్ ఇప్పుడే జైలుకు వెళ్లే అవకాశం లేన్నట్లు తెలుస్తోంది. శిక్ష అమలును హోల్డ్ చేస్తూ గతంలో న్యాయస్థానం ఆయనకు కాస్త ఊరటనిచ్చింది. కాగా గుజరాత్ హైకోర్టు తీర్పుపై రాహుల్ గాంధీ సుప్రీంకోర్టుకు వెళ్లనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. దొంగలందరికీ మోడీ అనే ఇంటిపేరే ఎందుకు ఉంటుందో? అంటూ 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే.

# జాబిల్లిపై పరిశోధనలే చంద్రయాన్-3 లక్ష్యం






14న ప్రయోగించే చంద్రయాన్-3 ఉపగ్రహం, షార్ సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి చంద్రయాన్-3తో పాటు నింగికి ఎగరనున్న ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్

## ప్రపంచ శాస్త్రవేత్తల దృష్టి శ్రీహరికోటపైనే, ముహూర్తం ప్రకటించడంతో హుషారుగా పనులు, ప్రయోగం చూసేందుకు వీక్షకులకు అనుమతి

**శ్రీహరికోట (తడ),జులై 7 ప్రభాతవార్త:** అంతరిక్ష రంగంలో భారత్ మరోసారి జెబిలందుకోవడానికి చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తోంది. ఇస్రో శాస్త్రవేత్తలు పట్టువదలని విక్రమార్కుల్లా రెండు పరాజయాల అనంతరం మూడోసారి చంద్రయాన్-3ని జాబిల్లిపై పరిశోధనలకు పంపిస్తోంది. ఇందుకు సంబంధించి తిరుపతి జిల్లా శ్రీహరి కోటలో చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 14న మధ్యాహ్నం సరిగ్గా 2.35 గంటలకు షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్‌నుంచి భారత భారీ రాకెట్ ఎల్‌వీఎం3-ఎం4 చంద్రయాన్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి మోసుకెళ్ళనుంది. భూమికి దగ్గర దూరం 170 కిలోమీటర్లు, ఎక్కువ దూరం 36వేల 500 కిలోమీటర్ల ఎలిప్టిక్ పార్కింగ్ కక్ష్యలో ఈ ఉపగ్రహాన్ని ఉంచుతుంది. ఉపగ్రహంలోని కీలకపరికరాలు ల్యాండర్, రోవర్‌ను ప్రొపల్షన్ మాడ్యూల్ లో 100 కిలోమీటర్ల వృత్తాకార ధ్రువ చంద్ర కక్ష్యలోకి తీసుకెళ్ళి వేరు చేయాల్సి ఉంది. ల్యాండర్ చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతంలో 69.37 సౌత్ పోల్ 32.35 ఈస్ట్ పోల్ సమీపంలో చంద్రుని ఉపరితలంపై రోవర్‌తో ఎలాంటి కుదుపులు లేకుండా దిగాల్సి ఉంది. చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరిగితేనే మన పరిశోధనలు ఫలిస్తాయి. గతంలో కేవలం సాఫ్ట్ ల్యాండింగ్ జరగకపోవడం వల్ల ఇస్రోకి కొన్ని కోట్ల రూపాయల నష్టం శాస్త్రవేత్తలు కొన్ని వేల పనిగంటలు నిరుపయోగమయ్యాయి. ఈ సారి చంద్రయాన్-3 చంద్రుని కక్ష్యలో సాఫ్ట్ ల్యాండింగ్ జరిగే సమయాన టచ్ డౌన్ వేగం కేవలం సెకనుకు రెండు మీటర్లుగా ఉండాల్సి ఉంది. ఇది నిలువుగా దిగేటప్పుడు వేగం మాత్రమే. క్షితిజ సమాంతరంగా దిగేటప్పుడు సెకనుకు కేవలం 0.5 మీటర్ల వేగం మాత్రమే ఉండి అతి మెల్లగా సాఫ్ట్ ల్యాండింగ్ కావాల్సి ఉంది. అప్పుడు మాత్రమే ఈ ప్రయోగం విజయ వంతమైనట్లు లెక్క. రోవర్ ఆప్రాంతంలో సంచరించే సమయాన చంద్రుని ఉపరితలంపై రసాయన విశ్లేషణ నిర్వహిస్తుంది. భూమితో కమ్యూనికేషన్ల ప్రారంభించడానికి ప్రొపల్షన్ మాడ్యూల్ కమ్యూనికేషన్ రిలే కొరకు చంద్ర కక్ష్యలోనే ఉంటుంది.

**చంద్రయాన్-3లో సాంకేతిక ఉపకరణాలు:** ఈ సారి చంద్రయాన్-3లో ఆర్బిటర్ లేకుండా కేవలం ల్యాండర్, రోవర్‌లు మాత్రమే వినియోగిస్తున్నారు. చంద్రయాన్-2లో ఆ ల్యాండర్‌కు విక్రమ్ ల్యాండర్ అని, రోవర్‌కు ప్రజ్ఞాన్ రోవర్ అని పేరు పెట్టారు. అయితే విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ కాకపోవడంతో ఆ ప్రయోగం విజయవంతం కాలేదు. రోవర్ కూడా పనిచేయలేకపోయింది. అయితే చంద్రయాన్-2లోని ఆర్బిటర్ మాత్రం చంద్రుని చుట్టూ తిరిగి కొన్ని కీలక పరిశోధనలను అంతరిక్ష శాస్త్రజ్ఞులకు అందజేసింది. ఈ సారి ల్యాండర్‌లో అమర్చే ఉపకరణాలలో చంద్రఉపరితల థర్మోఫిజికల్ ప్రయోగం చేపడుతున్నారు. ల్యాండింగ్ సైట్ చుట్టూ భూకంపాన్ని కొలవడానికి చంద్ర భూకంప చర్య కోసం పరికరం మరియు ప్లాస్మా సాంద్రత దాని వైవిధ్యాలను అంచనా వేయడానికి లాంగ్ ముయిర్ ప్రోబ్, చంద్ర లేజర్ శ్రేణి అధ్యయనాల కోసం అమెరికా స్పేస్ ఏజెన్సీ నాసా అమర్చిన పాసివ్ లేజర్ రెట్రో రిఫ్లెక్టర్ అరే అనే ఉపకరణాన్ని కూడా చంద్రయాన్-3లో అమర్చి ఉన్నారు. ఆ రోవర్‌లో ల్యాండింగ్ సైట్ సమీపంలోని మూలక కూర్పును పొందడం కోసం ఆల్ఫా పార్టికల్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్ మరియు లేజర్ ప్రేరిత బ్రేక్‌డౌన్ స్పెక్ట్రోస్కోపీని అమర్చి ఉన్నారు. ఒక విధంగా ఈ పరికరాలు గతంలో అమెరికా చైనా రష్యాలు చంద్రునిపై పరిశోధన కోసం ప్రయోగించిన వాటి కన్నా భిన్నమైనవి. చంద్రునిపైన సరికొత్త ప్రాంతంలో గతంలో చేయని పరిశోధనలను కూడా ఈ పరికరాలు చేయనున్నాయి. అందుకనే చందమామ రమ్మంటే ఊరికే పోకుండా ఈ పరికరాలన్నీ సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకొని చంద్రుని అంచుపొరసేందుకు వెళుతున్నాయి. ఈ ప్రయోగం విజయవంతంకావాలని దేశంతోపాటు ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదిలా వుంటే శుక్రవారం శ్రీహరికోటలో చంద్రయాన్-3 ప్రయోగానికి సంబంధించి వెహికల్ ఎలక్ట్రికల్ టెస్టులన్నీ కంప్లీట్ చేశారు. వీక్షకుల గ్యాలరీలుకు అనుమతినిస్తూ షార్ అధికారులు వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

# సీమలో ప్రయోగాత్మక స్టాపింగులు కొనసాగింపు

**గుంతకల్లు రైల్వే, జులై 7 ప్రభాతవార్త:** రాయలసీమ ప్రాంతం నుంచి వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రోజువారి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ప్రజల సౌకర్యార్థం కల్పించిన హాల్టింగ్/స్టాపింగ్‌లను ఈ నెల 10 నుంచి కొనసాగిస్తు దక్షిణ మధ్య రైల్వే ప్రయోగాత్మక స్టాపింగులకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది. గుంతకల్లు రైల్వేడివిజన్ మీదుగా తిరుపతి-కొల్హాపూర్-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 17415/16 హరిప్రియ ఎక్స్‌ప్రెస్ నందలూరు, ఓబులవారి పల్లి రైల్వే స్టేషన్ లోను, విశాఖపట్నం-కడప-విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 17488/87 తిరుమల ఎక్స్‌ప్రెస్ నందలూరులోను, తిరుపతి-నిజామాబాద్-తిరుపతిల మధ్య తిరిగేనెంబర్ 12793/34 రాయలసీమ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఓబులవారిపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రయోగాత్మక హాల్టింగ్/స్టాపింగ్‌లను కొనసాగిస్తున్నట్లు పేర్కొంది.



# 10వతేదీ నుండి 12వరకు త్రైమాసిక మెట్లోత్సవం

## మూడురోజులు సామూహిక భజనలు

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 10వతేదీ సోమవారం నుండి 12వతేదీ బుధవారం వరకు మూడురోజులు త్రైమాసిక మెట్లోత్సవం జరుగుతుంది. తిరుపతిలోని రైల్వేస్టేషన్ వెనుక ఉన్న గోవిందరాజస్వామి సత్రాల్లో త్రైమాసిక మెట్లోత్సవం జరగనుంది. మూడురోజులపాటు ఉదయం సుప్రభాతం, సామూహిక భజన కార్యక్రమాలు చేపడతారు. సాయంత్రం సంగీత విభావరి, ప్రవచన కార్యక్రమాలు ఉంటాయి. జులై 10వతేదీ సాయంత్రం 4గంటలకు గోవిందరాజస్వామి ఆలయం నుండి మూడోసత్రం ప్రాంగణం వరకు శోభాయాత్ర నిర్వహిస్తారు. జులై 12వతేదీ ఉదయం 4గంటలకు అలిపిరి పాదాలమండపం వద్ద మెట్లపూజ నిర్వహిస్తారు. అనంతరం వేలసంఖ్యలో వచ్చే భజన మండళ్ళ సభ్యులతో సాంప్రదాయ భజనలు చేస్తూ ఏడు కొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు. గతంలో ఎందరో మహానీయులు భక్తిప్రపత్తులతో వేంకటాద్రిపర్వతాన్ని కాలినడకన అధిరోహించి స్వామివారి అనుగ్రహం పొందారు. అలాంటివారి అడుగుజాడల్లో నడిచి ఆ దేవదేవుని కృపకు పాత్రులు కావాలనితలంపుతో దాససాహిత్య ప్రాజెక్టు మెట్లోత్సవం కార్యక్రమం నిర్వహిస్తోంది.



# ప్యాకేజీ ఇవ్వడంతోనే వారాహి తొలివిడత యాత్ర పూర్తి!

## మరో ప్యాకేజీ ఇస్తే మలివిడత యాత్ర చేస్తాడు

## జనసేనాని పవన్‌పై వెల్లంపల్లి విమర్శలు

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్యాకేజీ స్టార్ అని, ప్యాకేజీ అందడం వల్లే వారాహి తోలివిడత యాత్ర పూర్తిచేశాడని మాజీ మంత్రి, వైసిపి ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసులు విమర్శించారు. మరో ప్యాకేజీ ఇస్తే రెండవ విడత యాత్రను ప్రారంభిస్తారని ఎద్దేవాచేశారు. ప్యాకేజీ స్టార్‌గురించి మాట్లాడటం అనవసరమని అన్నారు. ఎవరెన్ని యాత్రలు చేసినా జగన్ మరోసారి సిఎం కావడాన్ని ఆవలేరని అన్నారు. వైసిపి రెండవసారి ఘనవిజయం సాధిస్తుందని వెల్లంపల్లి ధీమా వ్యక్తం చేశారు. రెండవ ప్యాకేజీ ఎప్పుడు అందితే అప్పుడు మరో విడత యాత్ర పవన్ చేస్తాడని అన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన వెల్లంపల్లి శ్రీనివాస్ ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. అనంతరం టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సమాజంలో మంచిని పెంపొందించేలా ఎస్వీబిసి ఉద్యోగులు పనిచేయాలి

## విశ్వవ్యాప్త గుర్తింపుపట్ల టిటిడి హర్షం



**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** భక్తితో బాటు సమాజంలో మంచిని పెంపొందించడానికి జరుగుతున్న కృషిని భవిష్యత్తులో మరింతగా ముందుకు తీసుకుపోవడానికి ఎస్వీబిసి ఉద్యోగులు పనిచేయాలని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. ఉద్యోగుల సమిష్టి కృషితో ఛానల్ ఈ స్థాయికి చేరుకుందని చెప్పారు. ఛానల్ ప్రారంభమై 15సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ నాలుగేళ్ళ తమ ధర్మకర్తలమండలి హయాంలో ఎస్వీబిసికి ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎస్వీబిసి ద్వారా మరింత విస్తృతంగా చక్కటి ధర్మప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామని చెప్పారు. కరోనా సమయంలో ప్రజలు ఇళ్ళనుండి బయటకు రావడానికి కూడా భయపడిన సమయంలో ఇఒ ధర్మారెడ్డి ఆధ్వర్యంలో భక్తులను ఆకటుకునేలా చక్కటి కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేశారని చెప్పారు. సుందరకాండ,భగవద్గీత వంటి పారాయణాలు,ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకర్షించాయన్నారు. తద్వారా ఛానెల్‌కు ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది వీక్షకులు పెరిగారని, ఎస్వీబిసి యూట్యూబ్, ఆన్‌లైన్ రేడియో భక్తుల ఆదరణ పొందుతున్నాయన్నారు. ఛానెల్ ఉద్యోగుల సంక్షేమానికి కూడా మరిన్ని చర్యలు తీసుకుంటా మన్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ టిటిడి విద్యాసంస్థలతో బాటు సంస్కృత విశ్వవిద్యాలయంలోని పండితులు, ప్రవచనకర్తలు, మేధావులను అనుసంధానంచేసి చక్కటి కార్యక్రమాలకు రూపకల్పన చేశామన్నారు. జులై 3వతేదీ నుండి ప్రారంభమైన శ్రీమద్భాగవతం ప్రవచనానికి విశేషమైన స్పందనవస్తోందన్నారు. భక్తితోపాటు సమాజంలో మంచిని పెంపొందించేలా కార్యక్రమాలు ఉండాలన్నారు. వార్షికోత్సవం సందర్భంగా ఉద్యోగులకు నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒఏవి ధర్మారెడ్డి, ఎస్వీబిసి ఛైర్మన్ సాయికృష్ణయాచేంద్ర పాల్గొని బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డుసభ్యుడు నందకుమార్, టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీవేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, ఎస్వీబిసి బోర్డు సభ్యురాలు వసంతకవిత, సలహాదారుడు నాగదుర్గారావు పాల్గొన్నారు.



# ఏడుకొండలస్వామికి జీవితాంతం రుణపడి ఉంటాం!

## చిరుతదాడినుంచి కోలుకున్న బాలుడి తల్లిదండ్రులు


**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దయతోనే తమ బిడ్డ ప్రాణాలతో దక్కాడని, స్వామివారికి తాము జీవితాంతం రుణపడి ఉంటామని చిరుతపులి దాడినుంచి బయటపడి పూర్తి ఆరోగ్యంగా కోలుకున్న మూడేళ్ళ కౌశిక్ తల్లిదండ్రులు బి.పులికొండ,బి.శిరీష తెలిపారు. చిరుతదాడి జరిగిన గతనెల 22వతేదీ రాత్రి ఘటనతో 15నిమిషాల్లో టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డితో బాటు అటవీ శాఖ, పోలీసుఅధికారులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని తమ బిడ్డను చిన్నపిల్లల ఆస్పత్రికి తరలించారని అన్నారు. పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రిలో వైద్యులు కూడా ఎంతో ఓపికగా మెరుగైన వైద్యంఅందించి పూర్తి ఆరోగ్యంతో తమ బిడ్డను తిరిగి అప్పగించారని సంతోషం వ్యక్తం చేశారు. అలిపిరి నడకమార్గంలో గతనెల 22న చిరుతపులి దాడిఘటనలో తీవ్రంగా గాయపడి వైద్యచికిత్సల అనంతరం పూర్తి ఆరోగ్యంగా కోలుకున్న కౌశిక్‌ను 14రోజుల తరువాత శుక్రవారం ఉదయం ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేశారు. బాలుడ్నిని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి స్వయంగా దగ్గరుండి వైద్యం అందించడమేగాక డిశ్చార్జి జరిగిన సమయంలో కౌశిక్‌ను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ప్రస్తుతం బాలుడు పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. చిన్నపిల్లల హృదయాలయంలో ఉచితంగా తమబాబుకు వైద్యం అందించి ఆరోగ్యంగా అప్పగించడంపట్ల బాబు తల్లిదండ్రులు కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి, ఆర్ఎంఒ డాక్టర్ భరత్ పాల్గొన్నారు.



# వెంకన్న సేవలో సినీనటుడు శ్రీకాంత్ దంపతులు

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడు శ్రీకాంత్,ఊహా దంపతులు కుమారుడుతో కలసి శుక్రవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయంవద్దకు చేరుకున్న శ్రీకాంత్ దంపతులకు టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన వీరిని చూసేందుకు భక్తులు సుముఖత చూపారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యకల్యాణానికి విశేష స్పందన



**శ్రీకాళహస్తి,జులై 7 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా ధార్మిక కేంద్రంగా విరాల జిల్లుతోంది. తిరుమలలో వెలసిన కలియుగ దైవం వచ్చే భక్తులకు సిరి సంపదలు నొసంగుతుండగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయు లింగేశ్వరుడు శాంతి సౌఖ్యాలను అందిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఒక్క బుధవారం మినహాయించి మిగిలిన రోజుల్లో కనీసం పాతికవేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ఇందులో 25శాతం మంది రాహు కేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్నారు. అంతేకాక ఆలయానికి సంబందించిన రాహుకేతుదోష నివారణ పూజలు, అభిషేకాలే కాకుండా నిత్యసేవలకు కూడా విశేష స్పందన లభిస్తుంది. ఈ నేపథ్యంలో ఆకాశ వినాయకుని ఆలయానికి పక్కనే స్వామి అమ్మవార్లకునిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఈ సేవలతో పాటు మృత్యుంజయ అభిషేకాలు, శనీశ్వరాభిషేకాలు, దక్షిణామూర్తికి అభిషేకాలు, అభయవెంకటేశ్వరస్వామి అభిషేకాలకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ప్రస్తుతం ధర్మకర్తల మండలి బంగారు నాగపడగలతో హోమాలు ఏర్పాటు చేసి రాహుకేతుదోష నివారణ పూజలు జరపాలనే ప్రతిపాదన చేసింది.

**నిత్యకళ్యాణం-పచ్చతోరణం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో రూ.2500ల రాహుకేతుదోష నివారణ పూజలు జరిపే మండపం పక్కనే స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవం నిర్వహిస్తుంటారు. ఒక్కసారి రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకునే భక్తులు నిత్యకళ్యాణాన్ని చూసిన తరువాత రెండవ సారి వచ్చినపుడు తప్పకుండా పూజలు జరుపుకుంటున్నారు. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర అలంకరిస్తున్నారు. వజ్రవైఢూర్యాలు పొదిగిన కిరీటాన్ని చక్కగా అలంకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నారు. కళ్యాణ మండపాన్ని చక్కగా మామిడితోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేసారు. స్వామి అమ్మవార్లను వధూవరులుగా ముస్తాబు చేసారు. ఉభయదారులేకున్నా దేవస్థానమే స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. మన సంప్రదాయం మేరకు స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను ముస్తాబు చేసి హోమాలు ఏర్పాటు చేసి కళ్యాణ తంతును నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అమ్మవారికి చక్కగా అలంకరించారు. అభిషేకాలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. తరువాత నిత్యకళ్యాణోత్సవం శాస్త్రోక్తంగా సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. కళ్యాణ వేదిక ముందు హోమాలు, పరిసరాలు అరటి చెట్ల తోనూ,మామిడి తోరణాలతో ముస్తాబు చేసారు. వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా కళ్యాణ తంతును చక్కగా నిర్వహించారు.

**కొత్తగా అర్జిత సేవలు:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒగా వికె సాగర్‌బాబు బాధ్యతలు చేపట్టిన ఏడాదిలో పలు సేవలను అర్జిత సేవలుగా తీర్చి దిద్దారు. ఈ నేపథ్యంలో నిత్యం ఏదో ఒక నిత్య సేవల్లో భక్తుల సందడి చోటు చేసుకుంటుంది. భక్తుల తాకిడిని బట్టి ఉత్సవాల్లో భక్తులు పాల్గొంటున్నారు. కొత్త ఆర్జిత సేవలకు ప్రచారంనిర్వహించటంతో భక్తులు ఇతోధికంగా సేవలు ఉపయోగించుకుంటున్నారు.



# తిరుమలేశుని సేవలో రష్యన్‌భక్తులు

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** రష్యాకు చెందిన పలువురు భక్తులు వేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. హిందూ సాంప్రదాయం ప్రకారం సంప్రదాయ దుస్తులు ధరించి ఆలయంలోనికి చేరుకున్నారు. వీరంతా హిందూ ధర్మంపై, దేవునిపై భక్తివిశ్వాసంతో తిరుమలేశుని దర్శించుకున్నట్లు తెలిపారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పదోన్నతుల్లో ప్రభుత్వ తీరు మారాలి



## అన్యాయం చేస్తే ప్రతిఘటిస్తాం: కాంగ్రెస్‌పార్టీ ఎస్సీవిభాగం కో చైర్మన్ చిట్టిబాబు

**తిరుపతి,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల రిజర్వే షన్ విషయంలో ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలని,అందుకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్‌సిసెల్ కోఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు హెచ్చరించారు. చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా ఉద్యోగులతో కలసి ఉద్యమ బాట చేపతామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత కనీవినీ ఎరుగని రీతిలో దళితులపై దాడులు, అత్యాచారాలు ,వారి భూముల ఆక్రమణలు ,హత్యలు, అక్రమకేసులు పెరిగిపోయాయని ఆరోపించారు. తీవ్ర ఆవేదన కలిగించే ఈ ఘటనలు మరువకముందే ఏకంగా దళితులకు కల్పించిన రిజర్వేషన్లను కూడా తుంగలో తొక్కేలా వ్యవహరించడం దారుణమన్నారు. ఎస్సీఎస్టీ ఉద్యోగులకు పదోన్నతులపై రాజ్యాంగం, కోర్టుతీర్పులు,ఐఎఎస్ అధికారుల కమిటీ నిర్ణయం ఒకలా ఉంటే రాష్ట్రప్రభుత్వం న్యాయశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ ఇందుకు భిన్నమైన నివేదిక ఇవ్వడం రాజ్యాంగం విరుద్ధమని ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులను రాష్ట్రప్రభుత్వం అధికారులు సక్రమంగా అర్థంచేసుకోలేకపోవడమే సమస్యలకు కారణమన్నారు. ఎస్సీఎస్టీ ఉద్యోగుల పదోన్నతుల్లో ప్రభుత్వం తీరు మారాలని, తీవ్ర ఆన్యాయం చేస్తే ప్రతిఘటిస్తామని గౌడపేరు చిట్టిబాబు తెలిపారు.

# జగనన్న సురక్ష పథకంతో మరింత అభివృద్ధి : మంత్రి రోజా

**నగరి, జూలై 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఒక వైపు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ మరోవైపు అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, ప్రస్తుతం అమలు చేస్తున్న జగనన్న సురక్ష పథకంతో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి రోజా తెలిపారు. నగరి మున్సిపాలిటీ పరిధిలోని కీళపట్టులో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యేగా జగనన్న క్యాబినెట్లో మనసులో ఉన్నందుకు గర్వంగా కూడా ఉందన్నారు. మహానేత స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి మూడు అడుగులు ముందుకు వేస్తే జగనన్న నాలుగు అడుగులు ముందుకు వేసి ఈ రోజు ప్రతి ఒక్క సంక్షేమ పథకం చేస్తున్నారని తెలిపారు. మహిళల మీద ఎంత గౌరవం ఎంత నమ్మకం, ఎంత అభిమానం అనేది మీరు అందరూ కూడా గమనించాలని, ఒక మహిళ బాగుంటే ఆ కుటుంబం బాగుంటుంది ఇచ్చే ప్రతి పైసా కూడా ఆ కుటుంబంలో ఉన్న పిల్లలకి, భర్తకు, అత్త మామలకు ఉపయోగిస్తారని, దాని అనవసరంగా ఖర్చు పెట్టారని, ఆడపడుచులకు ఇచ్చి మీరు గౌరవంగా కుటుంబంలో సమస్థాయిలో ఉంటే ఈ రోజు మీ కుటుంబానికి అభివృద్ధిలో తీసుకొస్తున్నారని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రం విడిపోయింది నష్టాల్లో ఉంది ఏం చేయలేక పోతున్నామని చెప్పడమే అని చంద్రబాబు దిగిపోయే రోజుకి



ధృవపత్రాలు అందజేసిన మంత్రి రోజా

వంద కోట్లు కూడా లేదు అలాంటి సమయంలో కూడా కుంటిసాకులు చెప్పకుండా సమర్థవంతంగా పరిపాలిస్తూ ఒక వైపు సంక్షేమం ఇంకొక వైపు డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ చేస్తూ కేంద్రం నుంచి మనకు రావాల్సినవి తీసుకొస్తున్న మన రాష్ట్రానికి పరిశ్రమలు కూడా తీసుకొస్తూ టూరిజం స్పోర్ట్స్‌ని ఎలా డెవలప్‌మెంట్ చేసుకుంటూ అన్ని రంగాల్లో మనం ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ వాళ్ల ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచించరని, రైతుల గురించి ఆలోచించరని మ సమస్యలకు పరిష్కారం చేయాలన్న ఆలోచన ఎప్పుడూ చేయలేదని మన ముఖ్యమంత్రి పెద్ద మనసుతో మీకు సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యేలు మీ ఇంటి ముందు పంపించి మీ గ్రామంలో ఏం కావాలి రోడ్డు కావాలని 20 లక్షల రూపాయలు మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నగరి మున్సిపల్ ఛైర్మన్, మున్సిపల్ కన్వీనర్, వైస్ ఛైర్మన్‌లు, కౌన్సిలర్లు, రాష్ట్ర డైరెక్టర్లు, కమిటీ ఛైర్మన్‌లు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి నుంచి వైఎస్సార్సీలో చేరిన మహిళలు

**శ్రీకాళహస్తి,జూలై 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో ఆయా పార్టీల్లో ఆయారాం గయారాంల కాలం నడుస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం రాజీవ్‌నగర్ కాలనీలో 50మంది మహిళలు టిడిపి నుంచి వైఎస్సార్సీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు వైకాపా నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పవిత్రారెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి అభివృద్ధికి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి విశేష కృషి చేస్తున్నారన్నారు. కాగా శ్రీకాళహస్తిలోనిమైనారిటి ముస్లింలు చిరువ్యాపారాలు చేసుకోవటానికి తోపుడుబండ్లు తన సొంత నిధులతో అందించారన్నారు. ప్రతి ఏడాది నిరుపేదలపై ముస్లింలకు అండగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అంతేకాక నిరుపేద మైనారిటి ముస్లింల వివాహాలకు వధువు తరఫున మేనమామ సాంగ్యంగా వస్తువులు అందిస్తూ సన్నిహితమయ్యారన్నారు. పుణ్యక్షేత్రంలోని మైనారిటి ముస్లింలకు అండగా ఉన్నారని అలాంటి నాయకునికి మద్దతుగా మనమందరం నడవాలని పవిత్రారెడ్డి పిలుపు నిచ్చారు. రాజీవ్‌నగర్ అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రాంతాల అభివృద్ధికి సమీపంలో జగనన్న కాలనీని ఏర్పాటు చేసారన్నారు.

రాజీవ్‌నగర్‌లో మస్జిద్ ముతవల్లి అబూబకర్ సిద్ధిఖ్ సారధ్యంలో సుమారు 50 మంది మహిళలు చేరినట్లు పార్టీ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఈ కార్యక్రమాల్లో తిరుపతి వక్ఫ్‌బోర్డు ఛైర్మెన్ షేక్ సిరాజ్‌బాషా,పలువురు ముస్లిం సొదరులు పాల్గొన్నారు.



శుక్రవారం గోరఖ్‌పూర్ సందర్శించిన ప్రధాని మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న కేంద్ర మంత్రి గడ్కరీ

# విస్తృత అవకాశాలు

సైతం గుర్తించి వారికి తెలియచేయడం జరుగుతుందని, ఇండి యన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్‌ఫర్‌మేషన్ సిస్టమ్ వారు ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని సమగ్రంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా సముద్ర సంబంధిత సమాచారాన్ని మత్స్యకారులకు అవగాహన కల్పించేందుకు భారత ప్రభుత్వం భారతదేశ తూర్పు, పశ్చిమ తీరాలలో 5 వర్క్‌షాపుల చేపట్టాలని తలపెట్టగా.. అందులో భాగంగానే తొలుత ఆంధ్రప్రదేశ్‌లోని మచి లీపట్నం నందు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని వివరించారు. భారతదేశానికి అపార సముద్ర తీరం ఉండటం మత్స్యరంగ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, భార తదేశ జి.డి.పిలో మత్స్య రంగానిదే అగ్రస్థానమని, సముద్ర తీరం అధికంగా గల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్స్యరంగ అభివృద్ధికి అపార అవకాశాలున్నాయని, 2047నాటికి భారతదేశ అభివృద్ధికి భారత ప్రధాని నరేంద్రమోడీ దిశా నిర్దేశం చేశారని తెలిపారు.

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లినప్పుడు వారు తిరిగి వచ్చే దాకా వారి కుటుంబసభ్యులు ఆందోళనకు గురయ్యేవారని, అటువంటి సమస్య లేకుండా సముద్ర సమాచార వ్యవస్థ వారు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మత్స్యకారులకు అవసరమైన సమాచారాన్ని అందచేస్తున్నారని పేర్కొన్నారు. చేపల వేట నిషేద సమయంలో మత్స్యకారులకు గతంలో రూ.4 వేలు ఇచ్చేవారని, ప్రస్తుత ప్రభుత్వం రూ.10 వేలు అందచేస్తున్నారని, చేపల వేట మీద ఆధారపడి బతికే మత్స్యకారుల జీవితాలను బలోపేతం చేసేందుకు అవసరమైన ఆధునిక సౌకర్యాలు కల్పిస్తూ.. త్వరలోనే మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ నిర్మాణం గావించబడుతుందని, అదే విధంగా పోర్టు నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని తెలియచేశారు.

జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ప్రసంగిస్తూ చేపల వేట ఎంతో వ్యయ ప్రయాసలతో కూడినదని, ఆధునిక పరిజ్ఞానంతో సముద్రంలో మత్స్య సంపద ఉన్న ప్రదేశాలను గుర్తించి, దానిని మత్స్యకారులకు తెలియచేయడం ద్వారా వారికి సమయం, ఇంధనం కూడా ఆదా అవుతుందని స్పష్టం చేశారు. బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ గురించి మత్స్యకారులకు తెలియచేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగిందని, పార్లమెంట్ సభ్యుని నిధులు మరియు సి.ఎస్.ఆర్ ఫండ్స్‌తో ఆధునిక సాంకేతిక వ్యవస్థ కలిగిన సరికొత్త బోటును ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు, అందుకు మత్స్యకార యువతను గుర్తించాలని, మత్స్యకారులకు అవసరమైన డ్రై ఫిష్ ప్లాట్‌ఫామ్‌ల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఎమ్మెస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. జి.ఎన్.హరిహరన్, ఇమ్‌కాయిస్ డైరెక్టర్ డా. టి.శ్రీనివాసరావు, భూ విజ్ఞాన శాస్త్రం మంత్రిత్వ శాఖ జాయింట్ డైరెక్టర్ సెంథిల్ పాండియన్‌లు మత్స్యకారులకు అందించే సేవల గురించి వివరించారు. కొచ్చిన్ షిప్‌యార్డ్ వారు డీప్ సీ ఫిషింగ్ గురించి ప్రజంటేషన్ ఇవ్వగా.. అనంతరం కేంద్రమంత్రి మత్స్యకారులకు జెమిని డివైస్‌లు అందచేశారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను జడ్‌పిటిసి రత్నకుమారి, మత్స్య సహకార సంఘాల ప్రతినిధులు చింత గోవిందరాజులు, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, పెద్ద సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.

# సత్వర చర్యలు

సత్వరం జరగాలని సీఎం జగన్ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసారు. గోదావరి నది మిగుల జలాలు వృధా సముద్రంలో కలిసిపోకుండా సద్వినియోగం చేసుకునే క్రమంలో కృష్ణా, పెన్నా నదులతో గోదారమ్మను అనుసంధానం చేయాలనే ప్రతిపాదన సుదీర్ఘకాలం నుంచి ఉంది. ఈ ప్రతిపాదన ద్వారా గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకుని రాష్ట్రాన్ని సాగు, మంచినీటి కరవు ఏరుగని ప్రాంతంగా చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ కార్యరంగ నిర్దేశన చేసారు. ప్రభుత్వ చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాల్లో ఏటువంటి పొరపాట్లుకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాష్ట్రంలోని వివిధ శాఖల ఉన్నతాధికారులకు ఆదేశించారు. కరవు ప్రాంతాల్లో కాల్వల ద్వారా చెరువులను అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. న్యూడెవలప్‌మెంట్ బ్యాంకు(ఎన్డీబీ), ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు(ఏఐఐబీ), జపాన్ ఇంటర్నేషనల్ కోపరేషన్ ఏజెన్సీ(జైకా), ప్రపంచబ్యాంకు, కెఎఫ్‌బీ బ్యాంకుల ద్వారా రాష్ట్రానికి భారీ రుణసహాయానికి ఒప్పందం లభించిందన్నారు, ఈ బ్యాంకుల రుణ సహకారంతో 10 ప్రాజెక్ట్‌లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇందు కోసం రూ.25,497.28కోట్లు వ్యయం అవుతుందన్నారు. రాయల సీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశంలు కరువు పరిస్థితులను అధిగమించాలన్నారు. ఇందుకోసం కార్యచరణ వేగవంతంగా జరగాలన్నారు. నిర్దేశిత ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్స్‌ల విషయంలో నిరా ్మణాత్మకంగాను, ఒక కార్యచరణ ప్రణాళికతో వ్యవహరించాలన్నారు. అధికారులు ఈ ప్రాజెక్ట్‌ల విషయంలో అత్యంత శ్రద్దను చూపించాలన్నారు. నిర్దేశిత గడువులోగా వివిధ ప్రాజెక్టులన్ని పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. s నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ఉండాల్సిన చోట్ల ఉన్నది లేనిది, ఉంటే చెరువుల పరిస్థితి ఏంటీ? అన్న అంశంపై సమగ్ర అధ్యయనం చేయాలన్నది సీఎం జగన్ ఆదేశం. ఒక వేళ అవసరమైన చోట చెరువులు లేక పోతే, కొత్త వాటిని నిర్మించాలన్నారు. ఇది అత్యవసరంగానే తీసుకోవాలన్నారు. ఈ చెరువులన్నింటిని కుడా గ్రావిటీ ద్వారా నీరు ప్రవహించే విధంగా కాల్వలతో అనుసంధానం చేయాలన్నారు. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల్లో అత్యంత ముఖ్యమైందన్నారు. రాష్ట్రానికి అధిక ఆదాయాన్ని ఇచ్చే ఈ వ్యవస్థ పరిపుష్టి కావాలంటే సాగునీటి ప్రాజెక్టులు అందుబాటులో ఉండాలన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం అలసత్వం, నిర్లక్ష్యం వలన అనేక పనులు పూర్తి కాకుండా నిలిచిపోయాయన్నారు. వెలిగొండ, వంశధార, అవుకు సహా పలు ప్రాధాన్యతా ప్రాజెక్టుల్లో పరిస్థితులకు సంబంధించి సీఎం జగన్ ఒక స్పష్టతో ఉన్నారు. ఈ ప్రాజెక్టు పనుల ప్రగతిపై దృష్టి పెట్టారు.. అవుకు ద్వారా 20వేల కూసెక్కులు సముద్రంలో కలిసే కృష్ణా వరద జలాలను రాయలసీమ దుర్భిక్ష ప్రాంతానికి తరలించేందుకు మార్గం సుగమైంది, వరదల సమయంలో సముద్రంలో కలవకుండా నీటిని కరువు పీడిత ప్రాంతాలకు తరలించే అవకాశం ఉన్నందున వెలిగొండ ప్రాజెక్టు పనులపై పురోభివృద్దిని సాధించాలని అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. ఇప్పటికే మొదటిటన్నెల్ పూర్తయింది రెండోటన్నెల్ హెడ్ రెగ్యులేటర్ పనులు 92.14శాతం పూర్తయ్యాయి. ఆగస్టు నాటి హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తి అవుతుంది.. టన్నెల్ తవ్వకం పనులు 18.787 మీటర్లుగాను, 17,461 మీటర్లు పూర్తి చేసామని అధికారులు ఇచ్చిన నివేదికలకు అనుగుణంగా పనులు జరగాలని సీఎం జగన్ ఆదేశించారు. నీటిని తరలించడానికి వీలైనంత త్వరగా మిగిలిన పనులు పూర్తి చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా గొట్టిపాడు డ్యాం, కాకర్ల డ్యాం, తీగలేరు. అప్రోచ్ ఛానల్, తీగలేరు, హెడ్ రెగ్యులేటర్, ఈస్ట్రన్ మెయిన్ కెనాల్ హెడ్ రెగ్యులేటర్ పనులు దాదాపుగా పూర్తి కావొచ్చయని అధికారులు తెలిపారు. ఈ ఏడాది వంశధార స్టేజ్-2., ఫేజ్-2 కింద డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్‌ను కుడా పూర్తి చేస్తున్నారు. గొట్టా బ్యారేజీ నుంచి కుడా ఎత్తిపోతల ద్వారా హిర మండలలం రిజర్వాయర్‌ను నింపే కార్యక్రమం వీలైనంత త ్వరగా కార్యరూపం దాలా ్చలని సీఎం జగన్ ఆదేశించారు. తోటపల్లి బ్యారేజీ కింద మిగిలిపోయిన పనులు, తారక రామ తీర్దసాగర్, మహేంద్ర తనయ రిజర్వాయర్లుపై సీఎం జగన్ అడిగిన మేరకు పనులన్ని వేగవంతంగా జరుగుతున్నాయి. వీటి తరువాత ప్రాధాన్యతగా నిర్ణయించుకున్న ప్రాజెక్టులు కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు దాదాపు పూర్తి కావొచ్చని సీఎం జగన్‌కు అధికారికంగా నివేదికలున్నాయి.



శుక్రవారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సమక్షంలో ఎన్‌సిసి, ఎస్‌బిఐ ఒప్పందం కుదుర్చుకొంటున్న దృశ్యం

## కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సిఎం జగన్‌తో భేటీ

**విజయవాడ,జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల అమలు తీరు ప్రశంసనీయంగా ఉందని కేంద్ర భూవిజ్ఞానశాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. రాష్ట్రంలో విద్యా, వైద్యం, వైజ్ఞానిక రంగాల్లో చేపడుతున్న సంస్కరణలు బాగున్నాయన్నారు. సీఎం జగన్ వ్యక్తిగత కార్యాలయంలో కేంద్ర మంత్రి కిరణ్ జిజు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పరిస్థితులను గమనిస్తే మంచి ప్రగతి ఆలోచనలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందనే విషయం స్పష్టమవుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధికి, భూవిజ్ఞానరంగంలోను తమ మంత్రిత్వశాఖ పరిధిలో సహకరిస్తామన్నారు. సీఎం జగన్ రాష్ట్రంలో భూవిజ్ఞాన రంగంలో ప్రభుత్వ సాధించిన ప్రగతిని వివరించారు. తమ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు, రంగాలను సమాంతరంగా అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్రమంత్రికి వివరించారు. కేంద్రమంత్రి కిరణ్ రిజిజును ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సముచిత రీతిన సత్కరించి, జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని శౌరి పాల్గొన్నారు.

## ఎపిఇసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్

కళాశాలల్లో రిపోర్టు చేయాలన్నారు. ధృవీకరణ పత్రాల నిర్ధారణ, కౌన్సె లింగ్ ప్రక్రియ తదితర అంశాల కోసం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 14 సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసామని తెలిపారు. ధృవీకరణ పత్రాల నిర్ధారణ కోసం విద్యార్థులు ఏపీ ఈసెట్ ర్యాంకు కార్డు, హాల్ టిక్కెట్లు, పదవ తరగతి ఉత్తీర్ణ త పత్రం, డిప్లమో మార్కుల జాబితా, ప్రొవిజినల్ సర్టిఫికెట్, ఏడవ తరగతి నుంచి డిప్లమో స్టడీ సర్టిపికెట్, టీసీ, ట్యూషన్ ఫీజు రీఎంబర్స్‌మెంట్ కోరుకునే అభ్యర్థులు 2020 జనవరి 1 తరువాత జారీ చేసిన ఆదాయ ధృవీకరణ పత్రం, వివిధ రిజర్వేషన్లు అవసరమైన ధృవీకరణ పత్రాలు, లోకల్ స్టేటస్, ఈబ్లుఎస్ ధృవీకరణ తదితర పత్రాలు సిద్ధం చేసుకోవాలన్నారు.

## నేటి నుంచి సిఎం జగన్, కడప పర్యటన

కెనాల్ డెవలప్ మెంట్ ఫేజ్-1 పనులను ప్రారంభించనున్నారు. పులివెందులలోనే నూతనంగా నిర్మించిన వైఎస్సార్ ఐఎస్‌టీపీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ముఖ్యమంత్రి జగన్ ప్రారంభిస్తారు. ఆ తరువాత పులివెం దులలోని ఏపీ కార్ల్‌లో ఏర్పాటు చేసిన న్యూటెక్ బయో సైన్సెస్‌ను ప్రారంభించనున్నారు. తిరిగి మధ్యాహ్నం 2.30గంటలకు పులివెందులలో వైఎస్సార్ స్పోర్ట్స్ అకాడమీని సీఎం జగన్‌ను ప్రారం భోత్సవం చేయనున్నారు. అక్కడ కార్యక్రమం పూర్తయిన తరువాత తిరిగి ఇడుపులపాయ చేరకుం టారు. మూడో రోజు అంటే ఈ నెల ఉదయం 9గంటలకు ఇపులపాయ నుంచి సీఎం జగన్ బయలుదేరి కడప చేర కుంటారు. నగరంలో ఆయన రాజీవ్ మార్గ్, రాజీవ్ పార్కులను ప్రారంభిస్తారు. తరువాత అక్కడ నుంచి కొప్పర్తి పారిశ్రామికవాడకు చేరుకుంటారు. అక్కడి ఆల్ డిక్సన్ హ్ యూనిట్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. ఆ తరువాత కొప్పర్తి నుంచి కడప చేరకుని అక్కడ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.30 గంటలకు బయలుదేరి తిరిగి తాడేపల్లికి చేరుకుంటారు.

# టమోటా రూ.250

రోజులు నిల్వ ఉంటాయి. ఇదికూడా వాటిధరలపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. గురువారం ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌లో కిలో టమాటా 162రూపాయలుపలికింది. దేశవ్యాప్తంగా సగటుధర 95.58గా ఉంది. కోల్‌కత్తాలో 152, ఢిల్లీలో 120, చెన్నైలో 117, ముంబయిలో 108 చొప్పున ధరలు నడుస్తున్నాయి. రాజస్థాన్‌లోని చురులో అత్యల్పంగా కిలో టమాటా 31రూపాయలు పలికింది. ధరలు ఒక్కసారిగాపెరగడంతో టమాటాలు కొనాలంటే జనం జంకుతున్నారు. ఈ నేపథ్యంలో పలు రాష్ట్రప్రభుత్వాలు స్వయంగా రాయితీతో టమాటాలను తక్కువధరకు అందచేస్తున్నారు. ఎపి ప్రభుత్వం కిలో రూ.50 చొప్పున ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి విక్రయిస్తోంది. అటు తమిళనాడులోని స్టాలిన్ సర్కారు కూడా రూ.60కి టమాటాలను అందచేస్తోంది. కర్ణాటక రాజధాని బెంగళూరులో కిలో 101నుంచి 121 వరకూ టమోటా ధర ఉంది.

## వస్త్ర వ్యాపారులపై దాడి కేసులో నిందితుల అరెస్ట్

తో కలిసి విజయవాడ వచ్చి పటమట లోని ఆలయ సిల్క్స్ షాపుకు వెళ్ళి ఓనర్ అవినాష్ గుప్తాను కలిసి డబ్బుల గురించి అడిగాడు, ఆ సమయంలో ఓనర్ అవినాష్ గుప్తా తన సిబ్బందితో కలిసి ఫిర్యాదిని, ఫిర్యాది మిత్రుడిని చేతులతో, ప్లాస్టిక్ పైపుతో కొట్టి వారి బట్టలు తీయించి వారి వద్ద ఉన్న ఫోన్‌లను, బంగారపు వస్తువులను లాక్కున్నాడని, సుమారు నాలుగు గంటల పాటు షాపులో బంధించి వీడియో తీసి, ఈ విషయం ఎవరికైనా చెబితే వారిని చంపి ఈ వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని బెదిరించారు. దాంతో వారు ఎవరికి ఎక్కడా ఫిర్యాదు చేయకుండా వెళ్ళిపోయారు. సదరు సంఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేసాయి. దాంతో ఫిర్యాది తమపై దాడి చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఈ నెల 7న పటమట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై పటమట సిఐ కాశీ విశ్వనాథ్ వారి సిబ్బంది ఇద్దరు నిందితులైన విజయవాడ పటమట ఆలయ సిల్క్స్ ఓనర్ గుడవర్తి అవినాష్ గుప్తా, సూప ర్‌వైజర్ చీవెళ్ళ నాగేశ్వరరావులను అరెస్ట్ చేశారు. నిందితులకు ఎటువంటి రాజకీయ పార్టీతో సంబంధం లేదని ఈ సందర్భంగా సిపి క్రాంతి రాణా టాటా స్పష్టం చేశారు.

## పనితీరు మెరుగు పరచుకోండి

లు, తాజా పరిణామాలపై చర్చించారు. అన్ని నియోకవర్గాల్లోని పార్టీ తాజా పరిస్థితిపై సీఎం జగన్ విశ్లేషించారు. ఆయా నియోజకవర్గాల రాజకీయ, సామాజిక అంశాలపై ఐప్యాక్ ప్రతినిధులు అందించిన పలు అంశాలపై సీఎం జగన్ సమగ్రంగా సమీక్షించారు. గడప. గడపకు మన ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతోన్న తీరుపై సీఎం జగన్ సమీక్షించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, మంత్రుల భాగస్వామ్యం, పనితీరుపై సీఎం జగన్ చర్చించారు. ఎమ్మెల్యేల పనితీరుపై ఐప్యాక్ టీం ఇచ్చిన నివేదికలపై సీఎం జగన్ నిశి తంగా చర్చించారు. ఆయా నివేదికలను అను సరించి కచ్చితంగా పనితీరు సరిగ్గాలేని ఇన్‌చా ర్జీలను మార్చివేస్తామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి ఇప్పటి వరకు జగనన్న సర్వేలో 61.94లక్షలు గృహాలు పూర్తికావడం విశేషమన్నారు. సచివాలయాల క్యాంపుల ద్వారా 14.9లక్షల మంది ప్రజలు ప్రయోజనం పొందుతున్నారు. రాష్ట్ర వ్యాప్త ంగా 15,000 శిబిరాలను నిర్వహించే లక్ష్యంలో భాగంగా వారం వ్యవధిలో 4,170 క్యాంపులను విజయవంతంగా నిర్వహించడంతో ప్రభుత్వం గణనీయ ప్రగతిని సాధించిందన్నారు. పథకాలు,/ ధృవీకరణ పత్రాలకు సంబంధించి 1902 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి, పరిష్కరించుకుంటున్నవారి సంఖ్య అధికంగానే ఉందన్నారు. సత్వర సేవలను అందించి ప్రజల సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలనే దృఢ సంకల్పంతో ముందుకు అడుగులు వెద్దామన్నారు. మన లక్ష్యం 175కి 175కి అనుకూల ఫలితాలు సమిష్టి కృషితో ప్రజా భిమానంతో కచ్చితంగా సాధిస్తామనే అభిప్రాయాన్ని సీఎం జగన్ వ్యక్తం చేసారు.

# భగ్గుమన్న ఫలక్‌నుమా

నడికుడి రైలు మార్గంలో యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మాయిపల్లి పగిడిపల్లి రైల్వేస్టేషన్‌ల మధ్య కెబిఆర్ ఇంజనీర్ కాలేజీ సమీపంలో ఉదయం 11 గంటలకు జరిగింది. ముందుగా ఎస్ 4 భోగిలో మంటలు చెలరేగి ఎస్2,3,4,5,6,7 భోగిలకు మంటలు వ్యాపించాయి. ఈ విషయం తెలిసిన రైల్వే అధికారులు స్థానిక పోలీసులు ఫైర్ ఇంజన్‌లను అప్రమత్తం చేయడంతో 8 ఫైర్ ఇంజన్‌లు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చి మిగతా బోగీలకు నష్టం జరగకుండా రెండున్నర గంటల్లోనే మంటలను అదుపులోకి తీగలిగారు. అప్పటికే మూడు బోగీలు పూర్తిగా దగ్ధం కాగా నాలుగు బోగీలు పాక్షికంగా దగ్ధమయ్యాయి. రైలు ప్రయాణికులందరిని కెబిఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు తరలించి భోజన వసతులు కల్పించారు. కొంతమంది రైలు కట్ట మార్గాన హైద్రాబాద్ మెయిన్ రోడ్డుకు చేరుకొని బస్సులలో సికింద్రాబాద్‌కు వెళ్లారు.

**విచారణకు ఆదేశం .. దక్షిణ మధ్య రైల్వే జిఎం :** రైలు ప్రమాదంపై దక్షిణ మధ్య రైల్వే జీఎం ఏకే జైన్ విచారణకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. ప్రయాణికులను సికింద్రాబాద్ స్టేషన్ తరలిస్తున్నామని ట్రాక్ పునఃరుద్ధరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. ఎన్‌డీఆర్ఎస్ బృందం సహాయక చర్యల్లో పాల్గొన్నదని తెలిపారు.

**తీవ్రభయాందోళనకు గురైన ప్రయాణికులు**

ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడిన ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తమ సామాగ్రి అంతా ఖాళీ బూడిద అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం కోసం హైద్రాబాద్‌కు వెళ్తున్నానని తన సర్టిఫికేట్లన్ని రైల్లోనే ఉన్నాయని అవి నా కళ్లముందే కాలిపోయాయని ఓ యువతి కన్నీరుమున్నీరు అయ్యింది. **ఈ ప్రమాదానికి ఇటీవల వచ్చిన లేఖకు సంబంధం లేదు :** ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో జరిగిన మంటల ఘటనపై సిపీఆర్‌వో రాకేష్ స్పందిస్తూ పూర్తిస్థాయి దర్యాప్తు అనంతరమే ప్రమాదానికి గల కారణాలు వెల్లడిస్తామన్నారు. ఈ ప్రమాదానికి ఇటీవల వచ్చిన బెదిరింపు లేఖకు సంబంధం లేదన్నారు. విషయం తెలిసిందే.

## విద్రోహమా

రైనా ఆ బ్యాగులో బాంబులు లేదా సిగరెట్లు కాల్చివేశారా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆ బ్యాగుకు సంబంధించిన ప్రయాణికులు ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ స్టార్ట్ అయిన నుండి భోగిలో ఉన్నట్లు ప్రమాదాన్ని పసిగట్టి చైన్ లాగిన విజయవాడ ప్రయాణికులు చెప్తున్నారు. ఈ ప్రమాదంపై రైల్వే క్లూస్ టీం రంగంలోకి దిగింది. మంటల్లో దగ్ధమైన భోగిల ప్రయాణికుల స్టేట్మెంట్ రికార్డు చేశారు.

### వారం - వర్జ్యం

8-7-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
షష్ఠి తె.03-14; పూర్వాభాద్ర రా.02-19
వర్జ్యం ఉ.09-50 ల 11-19
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

### వార్తాఫలం

**మేషం:** రుణాలు చేస్తారు. కుటుంబంలో మనస్పర్థలు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృషభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి లాభం.

**మిథునం:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**కర్కాటకం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన లాభం.

**సింహం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. ప్రశాంతత కరువవుతుంది.

**కన్య:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు చేయాల్సి వస్తుంది.

**తుల:** శుభ యోగం. క్రయ-విక్రయాలు యథాతథం. మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** స్త్రీలకు సమస్యలుంటాయి. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**ధనుస్సు:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు. శుభ వార్తలు వింటారు.

**మకరం:** స్త్రీలకు సమస్యలు. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**కుంభం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. సమస్యలు తీరుతాయి.

**మీనం:** ఉద్యోగులకు ధన లాభం. పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:07/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 564124
2nd Prize Rs.7000/- 33304
3rd Prize Rs.3500/-
10216 13059 22172 25923 67576
68803 79979 85485 89484 96940
4th Prize Rs.200/-
0327 1504 3194 5841 6261 6521 7342
7612 9343 9660
5th Prize Rs.100/-
0832 1283 1449 2143 2326 3443 5584
7783 8977 9651
6th Prize Rs.50/-
0097 1181 2637 4787 6303 7539 8924
0119 1328 2692 5125 6308 7656 8986
0206 1363 2784 5250 6402 7758 9083
0250 1585 2978 5541 6494 7827 9236
0455 1627 3107 5553 6565 7857 9332
0461 1640 3360 5698 6789 7934 9333
0470 1703 3714 5960 6906 8002 9373
0653 1854 3728 5975 7008 8371 9416
0655 2247 3888 5976 7048 8427 9510
0746 2290 4145 6064 7075 8445 9978
0852 2427 4252 6142 7131 8487
0913 2454 4294 6159 7171 8533
0991 2507 4341 6195 7353 8756
1017 2571 4536 6218 7504 8818
1109 2585 4546 6246 7524 8840

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 236986
2nd Prize Rs.7000/- 39215
3rd Prize Rs.3500/-
04990 13103 59224 65068 69523
70994 75612 86878 93894 95218
4th Prize Rs.200/-
3523 3832 4748 6737 6884 8962 9613
9922 9983 9991
5th Prize Rs.100/-
0171 3457 3963 6314 6813 6859 6932
7303 8785 9769
6th Prize Rs.50/-
0180 1924 3405 4491 5751 7476 8861
0219 1977 3451 4492 5847 7796 8908
0726 1990 3632 4727 5862 7851 8930
0790 2296 3649 4812 5940 7860 9163
0794 2504 3686 4820 6153 8095 9252
0843 2509 3726 4909 6337 8243 9525
1341 2528 3736 4959 6359 8442 9557
1350 2540 3774 4979 6368 8457 9667
1369 2618 4060 5170 6586 8485 9702
1434 2735 4091 5192 6605 8495 9990
1490 2836 4132 5332 6750 8497
1528 2845 4163 5513 6752 8500
1618 3158 4281 5540 6821 8667
1631 3205 4354 5592 7411 8745
1803 3377 4415 5749 7412 8854

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:07/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 399871
2nd Prize Rs.7000/- 68751
3rd Prize Rs.3500/-
19563 24762 28598 56621 80310
82675 84762 90063 93956 95503
4th Prize Rs.200/-
0079 0474 0489 1495 2391 4106 4791
6008 6773 6877
5th Prize Rs.100/-
0210 1726 2930 3509 4393 5524 5706
5772 9491 9955
6th Prize Rs.50/-
0124 1198 3053 4983 6414 7606 9093
0276 1224 3072 5020 6434 7732 9203
0314 1272 3102 5053 6583 7800 9251
0339 1371 3138 5363 6800 7898 9357
0407 1851 3140 5374 6926 7945 9370
0416 1923 3194 5483 6951 8064 9530
0578 2221 3305 5540 6999 8205 9705
0602 2227 3552 5734 7012 8456 9751
0821 2265 3841 5790 7084 8461 9904
0880 2352 4038 5949 7236 8643 9990
0897 2782 4073 5986 7261 8711
0989 2837 4427 6081 7392 8757
1004 2885 4583 6163 7494 8761
1040 2993 4587 6290 7578 8832
1077 3008 4652 6298 7604 9061

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 592759
2nd Prize Rs.7000/- 08564
3rd Prize Rs.3500/-
01128 13210 19826 25885 32092
40836 52835 56270 56463 68208
4th Prize Rs.200/-
0741 0967 1412 1621 2968 4716 4924
4973 5734 8572
5th Prize Rs.100/-
4292 4670 4705 5034 5584 5806 5991
8005 8661 9265
6th Prize Rs.50/-
0160 1155 2467 3793 5337 7253 9022
0245 1169 2604 4044 5496 7415 9187
0268 1258 2655 4090 5606 7427 9347
0410 1535 2754 4321 5853 7472 9431
0441 1572 2761 4377 5866 7539 9460
0519 1703 2907 4403 5903 7638 9546
0546 1733 3048 4441 6156 8195 9664
0582 1788 3126 4643 6262 8231 9699
0608 1827 3227 4695 6276 8423 9907
0697 1974 3249 4738 6382 8827 9945
0728 2101 3288 4939 6405 8852
0916 2118 3332 4947 6499 8910
0954 2123 3530 4994 6528 8963
1078 2358 3697 5060 6532 8978
1106 2460 3771 5243 7222 9010

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:07/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 425435
2nd Prize Rs.7000/- 32861
3rd Prize Rs.3500/-
32831 35053 42300 43116 50117
58420 75513 77115 91433 98837
4th Prize Rs.200/-
0088 0176 0696 0725 3907 3974 7851
8957 9821 9893
5th Prize Rs.100/-
0209 0735 1606 3460 3601 6663 7891
8401 9032 9974
6th Prize Rs.50/-
0143 1654 3653 4619 6499 8017 9045
0174 1718 3837 4771 6602 8241 9169
0210 1877 3875 4774 6659 8321 9170
0285 1993 4092 4822 6677 8380 9508
0340 2026 4109 4931 6874 8388 9583
0542 2058 4232 4959 6971 8510 9640
0657 2310 4284 4964 6976 8536 9801
0705 2352 4287 5047 7057 8654 9864
0990 2465 4301 5078 7275 8673 9947
1131 2529 4339 5472 7286 8699 9967
1183 2562 4342 5579 7532 8828
1474 2628 4443 5775 7603 8874
1569 2883 4533 6140 7683 8901
1603 2895 4557 6408 7863 8998
1604 3456 4598 6461 8013 9041

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 118147
2nd Prize Rs.7000/- 48457
3rd Prize Rs.3500/-
09176 22599 29884 36658 66544
82627 93184 95953 96404 97392
4th Prize Rs.200/-
0054 0075 0278 1623 2691 2983 3860
4267 6589 7924
5th Prize Rs.100/-
1035 2062 2695 2892 4877 5308 5518
8358 9158 9557
6th Prize Rs.50/-
0248 2055 2875 3974 5857 8099 9303
0361 2078 2921 4060 5979 8162 9363
0477 2110 2967 4299 6003 8464 9375
0503 2169 3028 4526 6005 8598 9401
0595 2197 3063 4553 6116 8706 9428
0702 2257 3072 4566 6370 8741 9465
0744 2269 3162 4659 6568 8781 9499
0897 2321 3225 4819 6612 8833 9710
1072 2346 3302 4983 6882 8845 9730
1360 2347 3431 5149 7017 8859 9776
1440 2598 3749 5330 7031 8933
1465 2603 3759 5567 7340 8969
1746 2612 3775 5632 7430 9110
1773 2660 3798 5658 7450 9177
1837 2703 3852 5687 7804 9295

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:07/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 947612
2nd Prize Rs.7000/- 26531
3rd Prize Rs.3500/-
02752 38471 42700 44620 51966
53243 64631 69874 75678 92061
4th Prize Rs.200/-
0996 1236 2329 2424 2878 5279 5288
6174 9136 9671
5th Prize Rs.100/-
0460 1738 4162 4351 6052 6888 7519
7688 7871 8817
6th Prize Rs.50/-
0090 1589 2685 4504 5950 7116 8991
0148 1637 2692 4651 6019 7261 9090
0208 1806 2931 4677 6104 7263 9360
0252 1873 3062 4837 6210 7706 9416
0273 1881 3161 4883 6307 7744 9621
0417 1946 3204 4905 6442 7756 9638
0724 1995 3388 4990 6467 7805 9877
0802 2178 3712 5026 6476 7820 9896
0831 2322 3764 5100 6491 7897 9932
0887 2440 3905 5159 6523 8131 9957
0910 2441 4065 5599 6768 8313
0962 2493 4072 5619 6813 8376
1220 2529 4275 5623 6843 8653
1231 2606 4286 5816 6934 8796
1531 2653 4292 5937 7088 8958

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 454670
2nd Prize Rs.7000/- 45707
3rd Prize Rs.3500/-
03784 26536 28822 72800 78429
81476 82799 90555 94658 95112
4th Prize Rs.200/-
0519 1103 1763 1782 3357 7352 7387
7708 8016 8783
5th Prize Rs.100/-
0689 0783 1303 2109 4157 5452 7062
7626 7991 9894
6th Prize Rs.50/-
0015 1394 3169 4755 6527 7452 9124
0050 1450 3201 5076 6550 7527 9250
0291 1480 3254 5079 6566 7662 9264
0763 1669 3275 5214 6573 7882 9419
0889 1707 3318 5277 6580 8072 9427
0916 1885 3330 5366 6585 8158 9530
0994 2270 3518 5416 6613 8187 9613
1109 2307 3801 5605 6650 8192 9616
1166 2518 3883 5669 6832 8389 9827
1200 2702 3901 5713 6945 8458 9842
1203 2840 4283 5805 6993 8509
1309 2921 4339 6115 7054 8646
1311 2929 4340 6211 7117 8746
1332 3012 4372 6244 7232 8936
1366 3023 4483 6355 7412 9098

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:07/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 328967
2nd Prize Rs.7000/- 57259
3rd Prize Rs.3500/-
01608 04052 19307 28158 28725
61165 72058 81516 87794 98583
4th Prize Rs.200/-
1706 2179 2273 2527 3027 3372 8209
8305 8743 8922
5th Prize Rs.100/-
0311 1162 1220 4597 5460 7053 7262
8040 9702 9997
6th Prize Rs.50/-
0193 1399 3078 4304 5903 7669 8986
0208 1738 3161 4531 5911 7786 9216
0225 1787 3282 4545 6006 8015 9225
0240 2158 3317 4587 6432 8090 9228
0391 2265 3327 4924 6510 8130 9323
0449 2284 3333 5029 6625 8266 9325
0452 2371 3352 5204 6741 8281 9358
0474 2400 3356 5264 6796 8297 9649
0579 2415 3358 5343 6870 8377 9757
0794 2473 3483 5369 6934 8469 9969
0994 2520 3614 5414 6961 8513
1033 2832 3733 5463 7242 8756
1217 2848 3791 5606 7245 8833
1259 2883 3842 5774 7272 8897
1325 2955 4144 5792 7429 8954

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 536353
2nd Prize Rs.7000/- 62378
3rd Prize Rs.3500/-
01640 09937 25169 46735 62041
68027 71020 81814 83607 93095
4th Prize Rs.200/-
0025 0281 0343 2363 3920 4427 5693
8603 8682 9312
5th Prize Rs.100/-
0020 1017 1862 2196 4123 4944 5827
7118 8187 9517
6th Prize Rs.50/-
0103 2194 3671 4633 5559 7915 9159
0130 2234 3741 4654 5690 7935 9194
0188 2355 3748 4710 5949 8069 9235
0275 2373 3810 4723 6078 8080 9272
0987 2616 3934 4813 6303 8191 9325
1331 2862 4081 4879 6687 8372 9343
1390 2916 4112 4911 6704 8480 9365
1456 2929 4127 4932 6927 8525 9383
1509 3058 4143 4969 7157 8675 9433
1541 3142 4163 5259 7258 8746 9962
1687 3219 4183 5283 7332 8870
1925 3379 4186 5316 7429 8925
1998 3397 4235 5342 7448 8952
2002 3527 4241 5413 7505 8972
2130 3582 4282 5504 7704 9149

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:07/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 929522
2nd Prize Rs.7000/- 42947
3rd Prize Rs.3500/-
18284 18731 29851 31698 53148
64375 75596 86320 97209 97632
4th Prize Rs.200/-
0313 0419 0846 2732 3564 3807 4557
4701 5342 6651
5th Prize Rs.100/-
0880 2582 3391 4499 5682 5986 7366
7699 8407 9234
6th Prize Rs.50/-
0000 1570 2749 4125 5932 7588 9227
0030 1675 2817 4262 6117 7753 9249
0222 1786 2915 4462 6148 7827 9264
0559 1926 3127 4467 6153 8188 9273
0674 2030 3236 4541 6199 8526 9462
0685 2041 3355 4572 6204 8640 9470
0732 2108 3398 4661 6271 8708 9488
0770 2215 3589 4823 6325 8710 9581
0970 2307 3598 4833 6389 8820 9615
0975 2449 3659 4851 6699 8848 9707
1006 2464 3664 4886 6820 8867
1220 2551 3696 5528 7210 8921
1239 2643 3763 5730 7260 9044
1307 2644 3838 5821 7293 9068
1403 2659 3971 5835 7333 9136

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 139257
2nd Prize Rs.7000/- 52934
3rd Prize Rs.3500/-
17266 17713 28550 39648 41476
52385 63348 74653 85331 96854
4th Prize Rs.200/-
1919 2279 2611 2972 4465 6959 6965
7843 8008 8897
5th Prize Rs.100/-
0109 0217 0548 1861 3305 3416 5397
5862 6513 7152
6th Prize Rs.50/-
0000 1566 2948 4345 6709 8075 9269
0005 1605 2975 4582 6874 8385 9288
0278 1608 3018 4595 6914 8399 9321
0420 1782 3041 4877 7019 8406 9475
0456 1853 3052 5046 7096 8425 9494
0539 1978 3116 5100 7142 8465 9596
0792 2106 3412 5114 7200 8519 9662
0881 2154 3560 5249 7235 8525 9810
0889 2476 3778 5265 7326 8555 9821
1064 2627 3935 5394 7364 8679 9992
1111 2660 3988 5702 7375 8734
1137 2756 4039 5853 7460 8764
1144 2796 4106 5878 7494 8801
1276 2804 4176 5958 7603 9115
1455 2877 4192 6098 7754 9267

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# బాలల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయండి : కలెక్టర్ వెంకటేష్



ప్రభాతవార్త–ఏలూరు : జిల్లాలో బాలల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో 'బాలల హక్కుల రక్షణ చట్టం–మిషన్ వాత్సల్య' పై ముద్రించిన గోడపత్రికను శుక్రవారం జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ చైల్డ్ లైన్ , మహిళాభివృద్ధి శిశు సంక్షేమ లను అనుసంధానం చేసారని, ఈ సందర్భంగా బాలల రక్షణ చట్టం పటిష్టంగా అమలయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆపదలో ఉన్న బాలలు 1098 నెంబర్ కు కాల్ చేసి సహాయం పొందవచ్చని, ఈ టోల్ ఫ్రీ నెంబర్ కు విస్తృతమైన ప్రచారం కల్పించాలన్నారు. గోడప్రతులను జిల్లాలోని గ్రామ/వార్డ్ సచివాలయాలు, అంగన్వాడీ కేంద్రాలలో ప్రజలకు తెలిసేలా ప్రదర్శించాలన్నారు. బాల్య వివాహాలు అరికట్టడానికి, అత్యాచారాలకు గురైన, వదిలివేయబడిన, ఆనాధలు, బడి మానివేసిన, బాల కార్మికులకు గుర్తించి వారిని సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారు కెపివిఎల్. పద్మావతి, జిల్లా బాలల సంరక్షణ అధికారి సి హెచ్. సూర్యచక్రవేణి, చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వైవి.రాజు, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

# శ్రీ మావుళ్ళమ్మకు అషాడమాస సారె

## కార్యక్రమంలో డిప్యూటీ సిఎం కొట్టు, కలెక్టర్ ప్రశాంతి



భీమవరం జులై 7 ప్రభాతవార్త : గురువారం భీమవరం త్యాగరాజ భవనం నుంచి పట్టు వస్త్రాలు, వివిధ రకాల స్వీట్స్, పండ్లు, పువ్వులతో దేవస్థానం వరకు అషాడమాస సారెను ఉప ముఖ్య మంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, శాసన సభ్యులు గ్రంధి శ్రీనివాస్ ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం అలయ ప్రధనార్చకులు మద్దిరాల మల్లిఖార్జున శర్మ అధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అషాడమాస సారెను ఉప ముఖ్య మంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, శాసన సభ్యులు గ్రంధి శ్రీనివాస్ అందజేశారు. ఊరేగింపు కంటే ముందుగా కోలాట నృత్యాలు, కేరళ డప్పు వాయిద్యాలు,, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను అతి వైభవంగా నిర్వహించారు. మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులకు, స్థానిక శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ లకు వేద పండితులు ఆశీర్వచనం పలకగా, ఆలయ అధికారులు అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేయడం జరిగింది. అనంతరం ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ సనాతన ధర్మం కాపాడాలని, ధర్మం నిలబడాలని, అన్ని దేవాలయాల్లో ధర్మ పరిపాలన చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రజలకు సంతృప్తి పాలన అందిస్తున్నామని, రాష్ట్రానికి అమ్మవారి కరుణ కటాక్షాలు మెండుగా ఉండాలని, సకాలంలో వర్షాలు పడాలని, పంటలు బాగా పండి, రైతులు ఆనందంగా ఉండాలని కోరామన్నారు. అమ్మవారికి ప్రత్యేకంగా అషాడమాస సారె సమర్పిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అమ్మ వార్ల దేవాలయాల్లో ఆషాడ సారె కార్యక్రమాలు జరపాలని ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారన్నారు. ఒకప్పుడు రాజులు, మహారాజులు ఇటువంటి కార్యక్రమాలు చేసేవారని, ఇప్పుడు మన ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఇటువంటి దైవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని ఉప ముఖ్య మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు.. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఆర్ జెసి ఇ.సురేష్ బాబు, డిప్యూటీ కమిషనరు విజయ రాజు, ఆర్ డివో దాసి రాజు, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కుమారి డిఅఖిల, మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం ఈవో యర్రంశెట్టి భద్రాజీ, చైర్మన్ మానేపల్లి నాగన్నబాబు, నగరంలోని వివిధ దేవస్థానాల ఈవోలు దండు వెంకట కృష్ణంరాజు, రుద్రరాజు గంగాశ్రీదేవి, తోట శ్రీనివాస్, గొట్టుముక్కల సీతారామరాజు, రుద్రరాజు ఫణి కిషోర్, సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కోడే విజయలక్ష్మి, పాలకవర్గ సభ్యులు మావూరి సుందరరావు, ముత్యాల రావు, చెల్లంకి గిరి, భాగ్యలక్ష్మి, రామాయణం సత్యనారయణ, కోడే యుగంధర్, ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు, ఉద్దరాజు కాశీ విశ్వనాధ రాజు, మంతెన రామ్ కుమార్ రాజు, తోట బోగయ్య, భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా పొన్నపల్లి ఏటుగట్టు పనులు

## పరిశీలించిన ప్రసాదరాజు



నరసాపురం : ప్రభాతవార్త : పొన్నపల్లి ఏటిగట్టు నిర్మాణం పనులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు...

27 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న పొన్నపల్లి ఏటిగట్టు పనులను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కన్జర్వెన్సీ అధికారులకు పలు సూచనలు సలహాలు జారీ చేశారు. నాలుగు నెలల క్రితం వరదల సమయంలో ఇబ్బంది లేకుండా యుద్ధప్రాతిపదికన 56 లక్షల రూపాయలతో తాత్కాలికంగా పనులు చేపట్టామని ఆయన తెలిపారు. ఇప్పుడు శాశ్వత పరిష్కారం కోసం రివెట్మెంట్ , గ్రోయింగ్స్ తో ఏటిగట్టు కోతకు గురికాకుండా మున్సిపాలిటీ పరిధిలో సుమారు 450 మీటర్లు వరకు నిర్మాణం పనులు వేగవతంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. దర్భరేవు, నవరసాపురం, మాధవాయిపాలెంలో ఉన్న తూములు, లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఏటిగట్టులు పటిష్టతకు సుమారు 8 కోట్ల నిధులు మంజూరు చేసి, టెండర్లు ప్రక్రియ పూర్తి చేసుకున్నామని ఆయన తెలిపారు. పొన్నపల్లి ఏటిగట్టు పనులు ఇంతవరకు 30 శాతం పూర్తి చేశారని, వరదలు రాకమునుపే ఆగస్టు 1వ తేదీ లోపు పూర్తిస్థాయిలో నిర్మాణం పనులు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పొన్నపల్లి ఏటిగట్టు ప్రాంతంలో నివాసాలకు సంభందించి డ్రైనేజ్ వ్యవస్థ గోదావరి నదిలోకి పెట్టారని, ఏటిగట్టు నిర్మాణం పనులు పూర్తయితే డ్రైనేజీ పారుదలకు ఇబ్బంది వస్తుందని, వాటిని తొలగించడానికి ప్రత్యామ్నాయ చర్యలకు పురపాలక సంఘం అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ సమస్యలు కూడా పూర్తిస్థాయిలో పరిష్కరించాలని ఆయన అన్నారు. పొన్నపల్లి ప్రారంభం స్మశాన వాటిక నుండి రైతు బజారు చివరి వరకు ఏటిగట్టు ప్రతిష్టత తో పాటు జరుగుతున్న బిటి రహదారి నిర్మాణం పనులను కూడా ఆయన పరిశీలించారు. శేషవతారం వియర్ ఛానల్ కు సుమారు 35 కోట్లు రూపాయలు మంజూరు చేశారని, టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి వెనువెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను



ఆదేశించారు. చీఫ్ విప్ వెంట మున్సిపల్ చైర్పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు, బర్రి శంకర్, ఏడిద కోట సత్యనారాయణ వైకేస్ , మల్లాడి బుజ్జి, కేసర గంగరాజు, వల్లభుని శంకర్, కావలి నాని, కోటిపల్లి దొరయ్య, రెడ్డప్ప దవేజీ, సంబంధిత శాఖ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాడి వేడిగా మండల పరిషత్ సమావేశం


## - అధికారులు తీరుపై దేశ రెడ్డి ఆగ్రహం



చాట్రాయి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం వాడి వేడిగా జరిగింది. మండల పరిషత్ కార్యాలయంలోఎంపీపీ లంక నిర్మల అధ్యక్షతన సమావేశం నిర్వహించగా అధికారుల తీరును దేశిరెడ్డి ఎండగట్టారు. ఉపాధి హామీ ఏపీవో లక్ష్మి కుమారి మాట్లాడుతుండగా పథకాలు గ్రామాల్లో ఎలా అమలు అవుతున్నాయని మీకు తెలుస్తుందా అని అడిగారు. మండలంలో ప్రతి గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నప్పటికీ కొత్త పథకాలు వస్తే కనీసం ప్రజాప్రతినిధులు కూడా చెప్పటం లేదని ప్రజలకు ఏం తెలుస్తాయని ప్రశ్నించారు. ఉపాధి హామీ ద్వారా కోట్లాది రూపాయలు నిధులు వస్తున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం కారణంగా వృధా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఉపయోగపడే పనులు కూడా తెలియకపోతే ప్రయోజనం ఏముంటుందని మీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఏం పని చేస్తున్నారో మీకు తెలుస్తుందా అని నిలదీశారు. ఉద్యానవన శాఖ అధికారిని హేమ మాట్లాడుతుండగా పండ్ల తోటలకు సబ్సిడీపై ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని చెప్పడంతో దేశి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యానవన శాఖ తరపున చాట్రాయి మండలంలో ఎంతమంది పనిచేస్తున్నారని ప్రశ్నించగా 11 మంది అని బదులిచ్చారు. గ్రామాల్లో పనిచేసే సిబ్బంది ఏరోజైనా సర్పంచిని గాని ఎంపిటిసిని గాని కలిశారా అని ప్రశ్నించారు. ఉద్యానవన శాఖ ద్వారా కూరగాయ పాదులు పెట్టుకునే వారికి ప్రభుత్వం సబ్సిడీపై ఎరువులు సరఫరా చేస్తుందని చెప్పారు. పండ్ల తోటలు వేసుకునే వారికి మొక్కలతో పాటు మూడు సంవత్సరాల పాటు ఎరువులు సరఫరా చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు తెలియకుండా మీరు మీటింగులకు వచ్చినపుడు చెప్పి వెళ్ళిపోతే ఎలా తెలుస్తాయని గ్రామాల్లో ప్రజాప్రతినిధులకు తెలియజేస్తే రైతులు సద్వినియోగం చేసుకుంటారని అధికారులు బాధ్యతగా పనిచేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఉన్న 11 మంది ఉద్యానవన శాఖ సిబ్బందితో ప్రజా ప్రతినిధులతో కలిపి సమావేశం ఏర్పాటు చేయాలని ఒక తేదీ నిర్ణయించాలని చెప్పారు. అంగన్వాడి సూపర్వైజర్ నూరాని మాట్లాడుతూ ప్రభుత్వం చిన్నారుల కోసం ఎన్నో పథకాలను అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు. బాల్య వివాహాలు జరుగుతున్నాయని వీటిని ప్రజాప్రతినిధులే ఆపాలని ఆమె కోరారు. బాలికలకు, మహిళా రక్షణకు ప్రభుత్వం 1098 టోల్ ఫ్రీ నెంబర్ ను ఇచ్చిందని దీని ద్వారా మహిళలు రక్షణ పొందవచ్చు అని చెప్పారు. మహిళలు గృహహింసకు గురి అయిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని కోరారు. దీనిపై దేశ రెడ్డి ప్రశ్నిస్తూ మండలంలో ఎన్ని అంగన్వాడీ కేంద్రాలకు భవనాలు నిర్మించారని మిగిలిన గ్రామాల్లో ఎప్పుడు నిర్మిస్తారని ప్రశ్నించారు. దీనిపై సరైన సమాచారం లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మచారి మాట్లాడుతూ మండలంలో 49 మంది ఉపాధ్యాయులు పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చెలికాని అనూష, ఎండిఓ దుర్గాప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ నాగార్జున, వైద్యాధికారిని విజయలక్ష్మి, ఇఓఆర్ డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ రిప్రజెంట్లకు కనీస వేతనం అమలు చేయాలి : కార్మిక శాఖ వద్ద సిఐటియు ధర్నా

ప్రభాతవార్త–ఏలూరు : మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ కు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని మెడికల్ సేల్స్ రిప్రజెంటిటీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వివిఎన్. ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏలూరులోని జాయింట్ లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద ఏపీ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటిటీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు యూనియన్ కార్యదర్శి సిహెచ్ సీతయ్య అధ్యక్షుల వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఫార్మా రంగంలో పనిచేస్తున్న మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ ను ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 1976 సేల్స్ ప్రమోషన్ చట్టాన్ని ఫార్మా కంపెనీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని ఫార్మా కంపెనీలు మెడికల్ సేల్స్



రిప్రజెంటిటీలకు మేడే సెలవును అమలు చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ రిప్రజెంటిటీలకు అన్ని కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ స్కీమును అమలు చేయాలని, మహిళ రిప్రజెంటిటీలకు వేతనంతో కూడిన మెటర్నటీ లీవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిప్రజెండేటివ్లపై ఫార్మా కంపెనీల వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు పి కిషోర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉన్న కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ గా మార్చిందని విమర్శించారు. దీనివల్ల ప్రైవేటు కంపెనీలలో పని చేస్తున్న కోట్లాదిమంది కార్మికులు తమ హక్కులను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మెడికల్ రిప్రజెంటేటివ్లకు కొన్ని కంపెనీలు మేడే సెలవును వర్తింప చేయకపోవడాన్ని తప్పు పట్టారు. కార్మిక రంగంలో పిఎఫ్, ఈఎస్ఐ తదితర వెల్ఫేర్ స్కీమ్స్ అన్నింటిని మెడికల్ రిప్రజెంటేటివ్లకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఉమా మహేష్, ఏ సోమేశ్వరరావు, కే శివ, గణేష్, రేవంత్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం లేబర్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

# టీడీపీ విజయానికి అందరూ కృషి చేయాలి



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంగా ఉండి పార్టీ విజయానికి కృషి చేయాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కోరారు. మంగళగిరిలో శుక్రవారం పోలవరం నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి పార్టీ ముఖ్య నాయకులతో కలిసి 15మందితో సమావేశం జరిగింది. తొలుత సీనియర్ నాయకుడు నక్కా ఆనందబాబు విడివిడిగా నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితి, విభేదాలు గురించి ఏ అభ్యర్థి అయితే విజయం వరిస్తుంది తదితర అంశాలపై వారి అభిప్రాయాలు సేకరించినట్లు తెలిసింది. 15మంది నాయకులు రాబోయే ఎన్నికలకు టీడీపీ అభ్యర్థిగా బొరగం శ్రీనివాస్‌ను ఎంపిక చేస్తే విజయం ఖాయమని చెప్పినట్లు తెలిసింది. అనంతరం నక్కా ఆనందబాబు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడుతో కలిసి చంద్రబాబును కలిసి నియోజకవర్గంలోని నాయకుల అభిప్రాయాలను ఆయన ముందుంచినట్లు తెలిసింది. 15మంది నాయకులతో చంద్రబాబు సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు విభేదాలను విడనాడి, పార్టీ విజయానికి సంయుక్తంగా కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. పార్టీ విజయానికి కృషిచేసి వారికి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన గుర్తింపు తప్పనిసరిగా లభిస్తుందని చెప్పినట్లు సమాచారం. సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావుతో పార్టీ విజయానికి విభేదాలను విస్మరించి పనిచేయాలని సూచించినట్లు తెలిసింది. అధికారంలోకి వచ్చిన తర్వాత మొడియం శ్రీనివాసరావుకు తగిన గుర్తింపు లభిస్తుందని, పోలవరం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్‌గా ఉన్న బొరగం శ్రీనివాసుతో కలిసి పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించినట్లు ప్రభాతవార్తకు అందిన సమాచారం. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు శీలం వెంకటేశ్వరరావు, జయవరపు శ్రీరామ్మూర్తి ఉన్నారు. ఇదిలా ఉండగా, పోలవరం టీడీపీ అభ్యర్థిగా బొరగం శ్రీనివాస్‌నే ఎంపిక చేసినట్లుగా నాయకులు భావిస్తున్నారు. అతి త్వరలోనే టీడీపీ అభ్యర్థిని ప్రకటించడం జరుగుతుందని చంద్రబాబు చెప్పినట్లు సమాచారం.

# అర్హులైన ప్రతిఒక్కరికి ఓటుహక్కు




భీమవరం జూలై 7 ప్రభాతవార్త :అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడంతోపాటు, మరణించిన వారి ఓట్లు తొలగింపు కూడా వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి సంబంధిత ఇఆర్వోలను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి సంయుక్తంగా ఎలక్షన్స్, రీ సర్వే, జగనన్న సురక్ష, గృహ నిర్మాణం అంశాలపై సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి మాట్లాడుతూ కొత్త ఓటర్లు నమోదు ఎంత ముఖ్యమో, మరణించిన వారి ఓట్లు తొలగింపు కూడా అంతే ముఖ్యమన్నారు. ట్రాన్స్ జెండర్స్, హెూం లెస్ పీపుల్, సెట్లర్స్ ఓట్లు నమోదుపై ప్రత్యేకత దృష్టి సారించాలన్నారు. 18 సంవత్సరాలు నిండి కొత్తగా ఓటు నమోదు చేసుకున్న వారికి మాత్రమే %టశీతీఎ%–6 వినియోగించాలని, మిగిలిన వారికి ఫారం–8 లో ఓటు నమోదుకు స్వీకరించాలన్నారు. ఒకే ఇంటి నెంబర్ పై ఎక్కువ ఓట్లు నమోదు అయితే నోటీసు జారీ చేసి, తప్పుగా నమోదైన వాటిని వెంటనే తొలగించాలన్నారు. కొత్త ఓట్లు నమోదుకు కళాశాలల్లో ప్రత్యేక క్యాంపులు ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వేపై సమీక్షిస్తూ ఇప్పటి వరకు 90 ఓ.ఆర్.ఐ లను పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన గ్రామాలకు కూడా ఈ నెలాఖరులో పూర్తి చేయాలని తహాసిల్దారులు, సర్వే సిబ్బంది పూర్తిస్థాయిలో ప్రణాళికలు తయారు చేసుకొని అందుకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రైతుకు నోటీస్ అందజేయాలని వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని తహాసిల్దార్లను, మండల సర్వేయర్లను ఆదేశించారు. గ్రామాలలో గ్రౌండ్ ట్రూత్కింగ్ జరుగునప్పుడు తహాసిల్దార్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. 100 సంవత్సరాల తరువాత జరుగుచున్న ఈ సర్వే ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతంగా పూర్తి చేయాలని ఎమ్మార్వోలను, సర్వే అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సమీక్షిస్తూ జగనన్న సురక్ష క్యాంపుల లక్ష్యం కచ్చితంగా నెరవేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఒక్క జ్యుడీషియల్ సర్వీస్ కూడా నమోదు కాకపోవడం పై అధికారుల ప్రశ్నించారు. ఖచ్చితమైన సర్వీసులు అందించకపోతే కార్యక్రమం లక్ష్యం దెబ్బతింటుందన్నారు. అన్ని సర్వీసులపై అధికారులు దృష్టి సారించాలన్నారు. గృహ నిర్మాణం పై సమీక్షిస్తూ లే ఓట్ల కోర్టు కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. ఇబ్బందులు తొలగిన లేఔట్లకు సంబంధించి పట్టాలను లబ్ధిదారులకు వెంటనే అందజేయాలనీ ఆదేశించారు. అధికారులు నిబద్దతతో పనిచేస్తేనే ఏ కార్యక్రమమైనా విజయవంతమవుతుందని, అలాగే ప్రజలకు మంచి సేవలు అందించిన వారమవుతారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క అధికారి కష్టించి పని చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి కె.కృష్ణవేణి, సబ్ కలెక్టర్ ఎం.సూర్య తేజ, ఆర్ డి ఓ దాసిరాజు, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ డి. అఖిల, జిల్లాలోని తహసీల్దారులు, ఇఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు

## నేడే తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం

మొగల్తూరు జూలై 7 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం ఎదురుగా ఉన్న తోట మల్లికార్జున గారి ఆవరణలో శనివారం సాయంత్రం నాలుగు గంటలకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించామని మొగల్తూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి అయిన నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు పాల్గొని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో దిశా నిర్దేశం చేసిన పార్టీ యొక్క సందేశాలు వివరిస్తారు ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా తరలివచ్చి ఈ సమావేశాని విజయవంతం చేయాలని కోరారు

## చాక్లెట్ అంటే ఇష్టపడని పిల్లలుండరూ .. మణిరాజ్




భీమవరం జులై 7 ప్రభాతవార్త : చాక్లెట్ అంటే ఇష్టపడని పిల్లలు ఎవరు ఉండరని లూథరన్ హైస్కూల్ ప్రదానోపాధ్యాయులు మణిరాజ్ అన్నారు. ప్రపంచ చాక్లెట్ దినోత్సవాన్ని శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో భీమవరం లూథరన్ హైస్కూల్లో నిర్వహించారు. నేడు చాక్లెట్స్ వ్యాపారంతో ఎంతోమంది జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. చిన్నపిల్లలు అమితంగా చాక్లెట్స్ ను ఇష్టపడతారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ రోజూ వేడుకలో చాక్లెట్ ఉపయోగం ఉంటుందని, 1550 ఐరోపాలో మొదటిసారిగా చాక్లెట్ తయారయిందని ఆధారాలు లభించాయని, దానికి గుర్తింపుగా తొలిసారిగా 2009 ప్రపంచ చాక్లెట్ దినోత్సవాన్ని నిర్వహించారని తెలిపారు. అనంతరం హైస్కూల్ నుంచి ప్రకాశం చౌక్ సెంటర్ వరకు చాక్లెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నరహరిశెట్టి కృష్ణ ఉండపల్లి రమేష్ నాయుడు, భట్టిప్రోలు శ్రీనివాస్, కొంద్రు శ్రీనివాస్, కే శిరీష, నీలాతి పోతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర బధిర ఉన్నత పాఠశాలలో పుస్తకాలు పంపిణీ



భీమవరం జులై 7 ప్రభాతవార్త : తిరుమల తిరుపతి దేవస్థానం చేస్తున్న మహోన్నత కార్యక్రమంలో ఈ అభాగ్యుల సేవ, అద్వితీయమని, మూడు ప్రాంతాల్లో (భీమవరం, తిరుపతి, వరంగల్) ఈ పాఠశాలలను నిర్వహిస్తున్నారని, వారికి దాతలు అందిస్తున్న సహకారం వెలకట్టలేనివని బాధిర పాఠశాలల పర్యవేక్షకురాలు కే లక్ష్మీ నరసమ్మ (వరంగల్) అన్నారు. శ్రీవెంకటేశ్వర బధిర ఉన్నత పాఠశాలలో శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ చేశారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ అరసవల్లి ఈశ్వరమ్మ వెంకట చారి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో బధిర విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను అందించామని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ టి తిరుపతిరావు, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, అరసవల్లి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పద్మనాభ రాజు, గాయత్రి, హరిప్రియ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాతోనే గిరిజనుల అభివృద్ధి - తోట సీతారామలక్ష్మి.


భీమవరం జులై 7 ప్రభాతవార్త :తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో గిరిజన పల్లెలు అభివృద్ధికి విశేష కృషి చేశారని మారుమూల గ్రామాల ప్రాంతాలకు సిమెంట్ రోడ్లు కరెంటు సరఫరా మంచినీటి సరఫరా ద్వారా గిరిజనులకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలుచేసి వారికి సబ్సిడీతో ఆర్థిక రుణసాహాయం అందించారని తెలిపారు. ఈరోజు జిల్లా టిడిపి కార్యాలయంలో భీమవరం నియోజకవర్గ ఎస్టీ సెల్ కార్యవర్గం నియామకం సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు సీతారామలక్ష్మీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే గిరిజనుల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. భీమవరం నియోజకవర్గ పరిశీలకుడు రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ వైయస్ జగన్ ప్రతిపక్ష నేతగా తాను అధికారంలోకి వస్తే గిరిజనుల ప్రాంతాలను అభివృద్ధి చేస్తానని అధికారంలోకి వచ్చాక వారి ప్రాంతాలలో ఇసుక మట్టి గనుల మాఫియాల ద్వారా గిరిజనల అభివృద్ధిని నిర్వీరం చేశారని విమర్శించారు. జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బండి రాజేష్ మాట్లాడుతూ ఎస్టి కులాలలోని అనేక జాతులకు టిడిపిలో పదవులు ఇచ్చినటువంటి తోట సీతారామలక్ష్మికు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ వీరవాసరం మండల అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ ఉపాధ్యాక్షుడు యరకరాజు గోపాలకృష్ణరాజు భీమవరం మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు రేవు వెంకన్న కౌరు పృథ్వీశంకర్ ఐటీడీపీ అధ్యక్షుడు బొడ్డు మోహన్ భీమవరం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రమణ్య రాజు గూడూరు సుబ్బారావు భీమవరం నియోజవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బండి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిగా నలగొండల ఏసు మరియు 17 మంది కార్యవర్గ సభ్యులు నియమితులయ్యారు.

## పశుకిసాన్ కార్డులు వెంటనే అందచేద్దాం



భీమవరం జూలై 7 : పాడి రైతులకు పశు కిసాన్ కార్డులు అందజేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి డి.ఆర్.డి.ఎ, పశు సంవర్ధక శాఖ, బ్యాంక్ అధికారులతో సమావేశమై అమూల్ పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చేయూత లబ్ధిదారులు వద్ద ఎన్ని పశువులు వున్నాయి, వారిలో ఎంతమంది అమూల్ కు పాలు పోస్తున్నారు అనేది ఒకసారి తనిఖీ చేయాలన్నారు. చేయూత పథకం వారి జీవనోపాధికి అందజేయడం జరిగిందన్న విషయాన్ని వారికి గుర్తుచేస్తూ అవగాహన కల్పించాలన్నారు. కొత్త పాడి పశువులను కొనుగోలు చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. నరసాపురం, యలమంచిలి, తాడేపల్లిగూడెం లలో అమూల్ కేంద్రాలకు పాలుపోసే రైతులకు వర్కింగ్ క్యాపిటల్ అందజేయడానికి, కొత్తగా పశువుల కొనుగోలు చేసే రైతులకు డి సి సి బి ద్వారా కొత్తగా రుణాలు అందజేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో తాడేప్లిగూడెంలో -10, యలమంచిలి, నరసాపురం, పాలకొల్లులలో 7 చొప్పున మొత్తం 31 అమూల్ కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం 940 మంది పాడి రైతులు రోజుకు 3,112 లీటర్లు పాలను అందజేస్తున్నట్లు తెలిపారు. చేయూత పథకం పొందిన ప్రతి పాడి రైతు అమూల్ కేంద్రానికే పాలను ఖచ్చితంగా అందచేసేలా చూడాలన్నారు. అమూల్ కి పాలుపోసేవారి సంఖ్య రోజు రోజుకు పెరగాలని, అమూల్ కి పాలను అందజేయడం ద్వారా కలిగే అదనపు ప్రయోజనాన్ని రైతులకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ పి.డి ఎన్ఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మురళీ కృష్ణ, డిసిఓ రవికుమార్, డి.ఆర్.డి.ఎ ఎపీఎమ్స్, పశుసంవర్ధక శాఖ డిడిలు, ఎడీలు, డిసిసిబి, లీడ్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కూరగాయలుతో శ్రీ కనకదుర్గమ్మకు అలంకరణ



పెనుమంట్ర, జులై-07, ప్రభాతవార్త: మండలంలో మార్టేరు గ్రామంలో పాలకొల్లు రోడ్డులో వేంచేసియున్న శివరావు పేట శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారిని శుక్రవారం కాయగూరలు తో అలంకరణ చేశారు. ఆషాఢ మాసం సందర్భంగా కనకదుర్గమ్మ ను అనేక రకాల కాయగూరలు తో ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక అలంకరణ చేశారు. తెల్లవారు జామున నుండి అమ్మవారిని భక్తులు పెద్దఎత్తున దర్శించుకున్నారు. పూజారి శ్రీను ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ వారు ఈ శాకాంబరి అలంకరణకు సహకరించన భక్తులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కమిటీ సభ్యులు చిర్ల రామకృష్ణ రెడ్డి, ప్రతికాయల రమణ ప్రతాప్, పిసిని రామ సత్యనారాయణ, తాటిపూడి కుమారి, చిర్ల సత్యనారాయణ రెడ్డి, ఈఓ మన్నే శ్రీనివాసరావు ఏర్పాట్లు దగ్గర నుండి చేసుకొన్నారు.

## తెదేపా బస్సు యాత్ర విజయవంతం చేద్దాం - తోట



భీమవరం జులై 7 ప్రభాతవార్త :తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించిన భవిష్యత్తు గ్యారంటీ బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా దిగ్విజయంగా కొనసాగుతుందని ప.గో.జిల్లా పార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు. ఈరోజు వారి కార్యాలయంలో నిర్వహించిన భీమవరం నియోజకవర్గలోని పార్టీ అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతూ త్వరలో భీమవరం నియోజకవర్గానికి రానున్న భవిష్యత్తు గ్యారెంటీ బస్సుయాత్ర ద్వారా ప్రజలలోకివెళ్లి చంద్రబాబు ప్రకటించిన ఆరు వథకాలను విస్తృత ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిశీలకుడు రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ బస్సుయాత్ర ర్యాలీలో ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త నాయకులు తన వంతు కర్తవ్యంగా పాల్గొనాలని బస్సుయాత్ర బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలను ఆహ్వానించాలని తెలియజేశారు. ఈసమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ వీరవాసరం మండల అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ ఉపాధ్యాక్షుడు యరకరాజు గోపాలకృష్ణరాజు భీమవరం మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు రేవు వెంకన్న కౌరు పృథ్వీశంకర్ ఐటీడీపీ అధ్యక్షుడు బొడ్డు మోహన్ భీమవరం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రమణ్య రాజు గూడూరు సుబ్బారావు ముఖ్య నాయకులు పాల్గొన్నార

## నూకాలమ్మ ఆలయానికి విరాళం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం నూకాలమ్మ వారి ఆలయానికి శుక్రవారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని పూజలు జరిపించారు. ఆలయ కమిటి చైర్మన్ రాజాన సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి బుట్టాయగూడెంకు చెందిన ముదునూరి కృష్ణంరాజు - లక్ష్మీ దంపతులు రూ.10,116లు విరాళంగా అందజేశారన్నారు. దాతలను ఘనంగా సత్కరించారు. ఆషాఢ మాసం సందర్భంగా అమ్మవారు శాకాంబరిగా ఉంటారని, భక్తులందరూ అమ్మ వారిని దర్శించుకోవాలని ఆలయ ప్రధానార్చకులు మనోజ్ శర్మ తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్, గొట్టుముక్కల వంశీరాజు, రొంగల నాగేశ్వరరావు, ఆలపాటి దుర్గాప్రసాద్ (నాని), పోలుపర్తి రాము తదితరులు పాల్గొన్నారని ఆలయ మేనేజర్ చిటికెల రాంబాబు తెలిపారు.

## ప్రమాదకరంగా కరెంటు స్తంభం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలోని గంగానమ్మ గుడి వెనుక గల రోడ్డులో ఉన్న ఒక కరెంటు స్తంభం ప్రమాదకరంగా ఉండటంతో ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. వ్యాపార కూడలిలో ఉన్న ఈ కరెంటు స్తంభం ఒక పక్కకు ఒరిగిపోయి ఉండటమే కాకుండా స్తంభం మధ్యకు విరిగిపోయి ఉండటంతో ఏ వాహనం ఈస్తంభాన్ని ఢీకొన్నా పడిపోయే ప్రమాదం ఉందని ఆ ప్రాంత వ్యాపారస్తులు భయపడుతున్నారు. ఈరోడ్డులో గంగానమ్మ గుడి, ఆంజనేయస్వామి ఆలయాలు ఉండటమే కాకుండా పలువురు ప్రముఖుల నివాసాలు ఉన్నాయి. ఇప్పటికైనా విరిగిపోయి, వంగిపోయి ప్రమాదకరంగా ఉన్న ఈ కరెంటు స్తంభం స్థానే మరొక కొత్త స్తంభాన్ని వేయించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## నిరుపేదల కళ్ళల్లో సంతోషం చూడటమే ప్రభుత్వ లక్ష్యం : జడ్పీ చైర్మన్ పద్మశ్రీ



ప్రభాతవార్త-ఏలూరు : నిరుపేదల కళ్ళల్లో సంతోషం చూడడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. పెదపాడు మండలం వట్లూరు పంచాయతీలోని సీతారామపురం గ్రామంలోని 3వ నెంబర్ గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో పాల్గొని ప్రజలను ధ్రువీకరణ పత్రాలను చైర్ పర్సన్ అందించారు. ఈ సందర్భంగా ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ ప్రతీ పేదవాడి కళ్ళల్లో ఆనందాన్ని చూడడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నూరుశాతం మంది ప్రజలకు అందాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, అర్హత ఉండీ నిర్దేశించిన ధ్రువీకరణ పత్రాలు లేని కారణంగా కొంతమంది ప్రజలు సంక్షేమ కార్యక్రమాలు పొందలేకపోతున్నారన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్కరూ మిగిలిపోకూడదన్న ఉద్దేశ్యంతో ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారుల ఇంటికే ఉచితంగా అందించేందుకు 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పేదప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించడమే 'జగనన్న సురక్ష' కార్యక్రమం లక్ష్యమన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు ఎటువంటి అభివృద్ధి లేక శిథిలావస్థకు చేరుకున్నాయని, సమాజంలో విద్య ఆవశ్యకత, విద్యార్థుల ఇబ్బందులను తెలుసుకున్న ముఖ్యమంత్రి విద్యారంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు ప్రవేశపెట్టి కార్పొరేట్ స్థాయికి ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారన్నారు. వైఎస్ఆర్సిపి బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు మాట్లాడుతూ 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో ప్రజలకు రూపాయి ఖర్చులేకుండా అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలను ప్రభుత్వం ప్రజల ఇంటివద్దకు అందిస్తున్నదన్నారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆళ్ళ సతీష్ చౌదరి మాట్లాడుతూ వట్లూరు గ్రామ పంచాయతీలో ప్రభుత్వం కోట్లాది రూపాయలతో రోడ్లు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించిందన్నారు. ఇళ్ళు లేని నిరుపేదలందరికీ పక్కా గృహాలు అందించారన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కెపి.చంద్రశేఖర్, తహసీల్దార్ విజయకుమార్ రాజు, ఎంపిడిఓ ఎస్.నిర్మల జ్యోతి, మండలాధ్యక్షురాలు బత్తుల రత్నకుమారి, సర్పంచ్ జి. రత్నకుమారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు అప్పన్న ప్రసాద్, మండల సచివాలయాల కన్వీనర్ గోపి, ప్రభృతులు ప్రసంగించారు.

## అర్హులకు న్యాయం కోసం జగనన్న సురక్ష



నిడమర్రు, జులై 7, ప్రభాతవార్త : అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారికి న్యాయంచేసేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తుందని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. శుక్రవారం నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ వలంటీర్లు, గృహసారథులు ఇంటింటికి తిరిగి ప్రజల అవసరాలను తెలుసుకోవాలన్నారు. తద్వారా వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అనంతరం పలువురికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిలారి సత్యవతి, ఎంపీడీవో విజయ్‌కుమార్, వైసీపీ నాయకులు, గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం మండల మానవత అధ్యక్షుడిగా కేదారేశ్వరరెడ్డి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండల మానవత నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం ఈ నెల 9వ తేదిన గుర్వాయిగూడెంలోని మానవత కమ్యూనిటీ హాలులో జరగనుందని మండల మానవత అధ్యక్షుడు మహంకాళి రంగప్రసాద్ తెలిపారు. మానవత జిల్లా అధ్యక్షుడు రామిశెట్టి గంగాధర్, మానవత జిల్లా రక్తనిధి చైర్మన్ అయినాల రమణమూర్తి, వివిధ విభాగాల్లో ఉన్న మానవతమూర్తులు పాల్గొంటున్నారని ఆయన వివరించారు. మానవత మండల శాఖకు నూతన అధ్యక్షుడిగా దల్లి కేదారేశ్వరరెడ్డి కార్యదర్శిగా గద్దే సత్యనారాయణ, కోశాధికారిగా ఇమ్మంది మాధవరావు, ఉపాధ్యక్షుడిగా రాసాబత్తుల రాంబాబు, సంయుక్త కార్యదర్శిగా బల్లే అప్పారావు, కార్యవర్గ సభ్యులుగా ఖండవల్లి ఆశీర్వాదం (ఈసీ అవేర్‌నెస్0, లంకా రఘురామ్ (ఈసీ ఎడ్యుకేషన్0, వందనపు రామబ్రహ్మం (ఈసీ ఎమర్జెన్సీ), దోరేపల్లి విజయ (ఈసీ హెల్త్)లు 2023-24వ సంవత్సరానికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని మానవత అధ్యక్షుడు రంగప్రసాద్ తెలిపారు. నూతన మానవత అధ్యక్షుడు కేదారేశ్వరరెడ్డి రిటైర్డ్ స్కూలు అసిస్టెంట్‌గా, ఎన్‌సీసీ అధికారిగా సేవలందించారు. ప్రస్తుతం జంగారెడ్డిగూడెం మండలం సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శిగా ఉన్నారు.

## ఘనంగా ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం



పెనుమంట్ర, జులై-07, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు లో ఎమ్మార్పిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం మార్టేరు టౌన్ కమిటీ అధ్యక్షులు ఉండ్రాజవరపు సురేష్ అధ్యక్షన ఘనంగా శుక్రవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి పలివెల పైడియ్య మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ ఉద్యమం 28 సంవత్సరాలు పూర్తి చేసుకుని 29వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఎమ్మార్పిఎస్ ఉద్యమం 29 సంవత్సరాల సుదీర్ఘమైన పోరాటంలో ఒక మాదిగలు కోసమే ఎస్సీ వర్గీకరణ కోసమే కాకుండా అన్ని సామాజిక వర్గాలను కలుపుకుంటూ అన్ని సామాజిక వర్గాలకూ ఉద్యమ ఫలాలను అందించిందని అన్నారు. దీనిలో భాగంగా ఆరోగ్యశ్రీ రావడానికి కారణం ఎంఆర్పిఎఫ్ అని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును ఎమ్మార్పిఎస్ ఉద్యమమే కాపాడిందని అన్నారు. అలాగే వృద్ధులకు వితంతువులకు రూ. 3000/- రూపాయలు పెన్షన్ పెంచిన ఘనత ఎమ్మార్పిఎస్ ఉద్యమం అని అన్నారు. ఇలా అన్ని విషయాల్లోనూ ఎమ్మార్పిఎస్ ఉద్యమం అన్ని సామాజిక వర్గాలకు ఉపయోగపడిందన్నారు. ఎమ్మార్పిఎస్ ఉద్యమం వల్ల ఎవరూ కూడా నష్టపోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉందుర్తి చిరంజీవి, ఉందుర్తి శ్రీను, ఉందూర్తి నాగరాజు, చదలవాడ కొండ, వరప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కైకలూరు అసెంబ్లీలో అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలు, ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణం ఆపాలి : సిపిఎం డిమాండ్

### -ఎమ్మెల్యే దూలం అండతోనే యథేచ్ఛగా అక్రమ తవ్వకాలంటూ ఆరోపణ



**ప్రభాతవార్త-ఏలూరు** : జిల్లాలో కైకలూరునియోజకవర్గంలో అక్రమ ఆక్వాచెరువుల తవ్వకాలు తక్షణం ఆపాలని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్ చేశారు. కైకలూరు ఎమ్మెల్యే డి.నాగేశ్వరరావు అండతోనే అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలు, ఫిషరీస్ ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణం సాగుతున్నాయని ప్రజలు చెప్పినట్లు వివరించారు. ఈ వ్యవహారంలో ఎమ్మెల్యే అనుచరులు యజమానుల నుండి లక్షల్లో లంచాలు తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా చెరువుల తవ్వకాలు, ప్లాంట్ నిర్మాణానికి అధికారులను అడ్డురానీయకుండా చూస్తున్నారని ప్రజల నుండి ఆరోపణలు వచ్చినట్లు చెప్పారు. శుక్రవారం సిపిఎం కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు డివిక్విడి.ప్రసాద్, పళ్లెం కిషోర్, జిల్లా నాయకులు కె.శ్రీనివాస్, ఎం.మహంకాళి, అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలు వ్యతిరేక పోరాట గ్రామాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. తమ బృందం ఈనెల 6వ తేదీన గురువారం కైకలూరు, మండవల్లి, ముదినేపల్లి, కలిదిండి మండలాల్లోని అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలు జరిగే గ్రామాలు, కైకలూరు మండలం నర్సాయపాలెంలో నిర్మిస్తున్న ఫిషరీస్ ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణ ప్రదేశాన్ని సిపిఎం జిల్లా బృందం పర్యటించిందన్నారు. తాము పర్యటించిన గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా యదేచ్ఛగా అక్రమంగా ఆక్వా చెరువులు తవ్వుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆక్వాపై వచ్చే ఆదాయానికి ఆశించి విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా ఆక్వా చెరువుల తవ్వకాలకు అనుమతులు ఇచ్చి ప్రజారోగ్యాన్ని విస్మరిస్తుందని ఆరోపించారు. మండవల్లి మండలంలోని కానుకొల్లు గ్రామంలో దళితపేటకు చేర్చి ప్రభుత్వ స్థలాలు, మాజీ సైనికులకు చెందిన భూముల్లో వైసీపీ నాయకుడు చెరువులు తవ్విస్తున్నాడన్నారు. మురికిబోదేను సైతం మూసివేసి కాలిబాటను సైతం ఆక్రమింపచూస్తున్నారని ఆరోపించారు. కలిదిండి మండలంలోని సీతారాంపురం అగ్రహారంలో ఆరు గ్రామాలకు చెందిన మూడువేల మందికి మంచినీటిని అందించే ఏడు ఎకరాల మంచినీటి చెరువు ప్రక్కన 20 ఎకరాల్లో ఆక్వా చెరువులు తవ్వుతున్నారన్నారు. కొండంగి గ్రామంలో ఎత్తిపోతల పథకంకు చెందిన మూడు ఎకరాల భూమి కబ్జా చేసి పెదలంక రోడ్డును నష్టపరిచేలా ఆక్వా చెరువులు తవ్వుతున్నారని ఆరోపించారు. సానారుద్రవరంలో దళితపేటలకు ఆనుకొని ఏడు ఎకరాల్లో చెరువులు తవ్వుతున్నారని అలాగే ముదినేపల్లి మండలం దేవపూడి, ఊటుకూరు గ్రామాల్లో పంటచేలు, చెరువులకు ఆనుకుని అక్రమంగా ఆక్వా చెరువులు తవ్వుతున్నారని వివరించారు. ఇదే కాకుండా నియోజకవర్గమంతా పలుచోట్ల నిబంధనలకు విరుద్ధంగా ఈ అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయన్నారని ఆరోపించారు. ఇప్పటికే వ్యవసాయ పనులు పూర్తిగా తగ్గిపోయి ఉపాధి కరువైందని మంచినీరు కలుషితమై కిడ్నీలో రాళ్లు, క్యాన్సర్ వంటి రోగాలబారిన ప్రజలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పంట చేలు చౌడు బారిపోతున్నాయని దీంతో వరి వ్యవసాయం చేసే పేద రైతులు సాగుచేయలేక చేతులెత్తేస్తున్నారని చెప్పారు. ప్రజల అభిప్రాయాలకు వ్యతిరేకంగా కైకలూరు మండలం పల్లెవాడ రెవిన్యూ నర్సాయపాలెంలో నిర్మిస్తున్న ఫిషరీస్ ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణం తక్షణం ఆపాలని, కొల్లేరు ఐదో కాంటూరు పరిధిలో మంచినీటి చెరువు, జగనన్న ఇళ్లకాలనీకి చేర్చి నిర్మిస్తున్న ఈప్లాంట్ ప్రజారోగ్యానికి, పర్యావరణానికి చేటు కలిగిస్తుందన్నారు. ఈ విషయమై ట్రైనీ కలెక్టర్ సమక్షంలో జరిగిన గ్రామ సభలో ప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకించారని గుర్తు చేశారు. ఈ విషయంపై మచిలీపట్నం అర్బన్ అథారిటీ సంస్థ పర్యటించి ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటామని చెప్పారన్నారు. అయితే ప్రస్తుతం ప్రజల అభిప్రాయాన్ని లెక్క చేయకుండా ప్లాంట్ నిర్మాణాన్ని కొనసాగించడం పట్ల సిపిఎం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్లాంట్ వ్యర్థాలు, మంచినీటి చెరువులోకి, గ్రామాల్లో చేరి తమప్రాణాలకు హాని కలుగుతుందని స్థానికులు వాపోతున్నా అధికారు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. పంటపొలాలు, ఆవాసాలకు చేర్చి ఆక్వాచెరువులు, ప్లాంటు నిర్మించకూడదన్న జీవో నెంబర్ 7,14, ఇతర నిబంధనలను సైతం ప్రభుత్వ అధికారులు ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. ముదినేపల్లిలో తొలుత అక్రమ చెరువుల తవ్వకాలు అధికారులు అడ్డుకొని తర్వాత అనుమతులు ఇచ్చేశారని ఎద్దేవా చేశారు. నిర్మాణంలో మూడా, ఫ్యాక్టరీ, కాలుష్య నియంత్రణమండలి, రెవెన్యూ అధికారులు సైతం ముందు ఐదో కాంటూరులో ఉన్న దీనికి అనుమతి ఇవ్వమని అంటూనే ఇప్పుడు ఇది ఐదో కాంటూర్లోకి రాదంటూ మాటమారుస్తున్నారని విమర్శించారు. చెరువులు, ప్లాంట్లు యజమానులు ఇచ్చే లంచాలకు కక్కుర్తిపడి అధికారులు చట్టాలకు విరుద్ధంగా చెరువుల తవ్వకాలు ప్లాంట్ నిర్మాణానికి సహకరిస్తూ ప్రజల్ని నోరెత్తనీయకుండా అణచాలని చూస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రమేయం లేకుండానే కైకలూరు సర్కిల్లోని పోలీసు యంత్రాంగం, తహసిల్దార్లు, జిల్లా ఫిషరీస్ అధికారులు ఈ రకంగా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. కొందరు తాసిల్దార్లు సైతం తమచేతుల్లో ఏమీలేదని ఎమ్మెల్యేతో మాట్లాడుకోండని చెప్పడాన్ని బట్టి ఎమ్మెల్యే పాత్ర ఏ స్థాయిలో ఉందనేది వెల్లడవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఖరి మార్చుకోకుంటే అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలకు వ్యతిరేకంగా గ్రామస్థాయిలో జరుగుతున్న ఉద్యమాన్ని జిల్లావ్యాప్త ఉద్యమంగా మారుతుందని హెచ్చరించారు.

## నర్సాపురం డిపో నుండి అరుణాచలం యాత్రకు ప్రత్యేక బస్సు



పెనుమంట్ర, జులై-07, ప్రభాతవార్త: అరుణాచలం తిరువన్నామలై యాత్రకు నరసాపురం ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సును నడపటం పట్ల ప్రయాణికుల నుండి విశేష స్పందన వస్తుందని డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసాపురం డిపో నుండి ఈనెల 30వ తారీకు పౌర్ణమి రోజున అరుణాచలేశ్వరుని దర్శనం చేసుకునే విధంగా అలానే శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీపురం,మీదుగా అరుణాచలం చేరుకుని అక్కడ గిరిప్రదక్షిణ అనంతరం తిరిగి బయలుదేరే విధంగా నరసాపురం నుండి హైటెక్ వీడియో కోచ్ బస్సును అత్యంత క్రమశిక్షణ అనుభవం కలిగిన సిబ్బందితో తక్కువ ఛార్జీలతో ప్రయాణికులకు మంచి సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి తెలియజేశారు. కావున ముందుగానే రిజర్వేషన్ చేసుకొని ప్రయాణిక భక్తులందరూ ఈ యొక్క సదవకాశాన్ని వినియోగించుకుని ఆ అరుణాచలేశ్వరుని ఆశీస్సులు పొందవలసిందిగా తెలిపారు. అలాగే ప్రయాణికుల రిజర్వేషన్లను అనుసరించి వారి అవసరాలకు తగ్గట్టుగా ప్రతి పౌర్ణమికి అరుణాచల యాత్రకు బస్సులను ఏర్పాటు చేయగలమని తెలియజేశారు.

# ఘనంగా సంకట చతుర్దశి



పెనుమంట్ర, జులై-07, ప్రభాతవార్త: పెనుమంట్ర గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో గురువారం సాయంత్రం సంకట చతుర్దశి సందర్భంగా స్వామివారికి విశేష అభిషేకములు మరియు స్వామివారికి శాఖాంబర అలంకరణ చేయడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో భూపతిరాజు రవీంద్ర రాజు రాధాదేవి, కుమారుడు సంజయ్ వర్మ కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పూజా కార్యక్రమంలో బత్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, నల్లిమిల్లి గోపి రెడ్డి గారు, విజయ్ కుమార్, అరటి కట్లసత్యనారాయణ, నాగిరెడ్డి, మధు, రాము, రాంబాబు, శ్రీనివాసరాజు పాల్గొనడం జరిగింది.

### కాకర్లమూడిలో జగనన్న సురక్ష కార్యక్రమం



ఉంగుటూరు (నిడమర్రు), జులై 7, ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం కాకర్లమూడి గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్యోద్దేశ్యాన్ని వివరించారు. అనంతరం మొక్కలు నాటారు. అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిడమర్రు జెడ్పీహెచ్‌కు వాటర్ ట్యాంకులు బహూకరణ



నిడమర్రు, జులై 7, ప్రభాతవార్త : నిడమర్రు మండలం అడవికొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బేతేల్ ప్రార్థనా మందిరం తరపున కోరుకొల్లు విల్సన్‌రాజు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు మధుసూదనరావు, అనూరాధ, విద్యార్థులు పాల్గొన్నారు.

### నిరుపేష్‌ను ఆశీర్వదించిన ధర్మరాజు



ఉంగుటూరు (నిడమర్రు), జులై 7, ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం గోపీనాథపట్నం గ్రామానికి చెందిన కొరపాటి పెద్దిరాజు మనుమడు నిరుపేష్ మొదటి పుట్టిన రోజు సందర్భంగా చిన్నారిని జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు ఆశీర్వదించారు. ఆయన వెంట జనసేన నాయకులు కామిశెట్టి శేషు, చిటికిన అంజిబాబు, బొబ్బిలి రాధాకృష్ణ, పత్స రమేష్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రం నుంచి తరిమికొట్టక తప్పదు



ఉంగుటూరు (నిడమర్రు), జులై 7, ప్రభాతవార్త : దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే రాష్ట్రం నుంచి తరిమికొట్టక తప్పదని పంచ్ ప్రభాకర్‌నుద్దేశించి టీడీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నేకూరి ఆశీర్వాదం హెచ్చరించారు. ఉంగుటూరు మండలం నారాయణపురంలో టీడీపీ ఎస్సీ సెల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆశీర్వాదం మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాళ్ళ సుజీవరావు, ఘంటా యువరాజు, ఘంటా గోపీ, దూలపల్లి సోమరాజు, ఘంటా గోపీ, ఘంటా శ్రీను, ఎం.రవికుమార్, కె.లక్ష్మణ్‌రావు, జి.సిద్ధూ, ఎ.వంశీ, డి.అరుణ్, ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

పోలవరం ప్రభాతవార్త..07 :రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన తూర్పుగోదావరి జిల్లా ఆరికరేవలా గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం అక్క బత్తుల నాగబాబు (28) ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఆరికరేవుల వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీ కొనడంతో తీవ్ర గాయాలు గాయాలపాలై అక్కడే మృతి చెందాడు. నాగబాబుది ఏలూరు జిల్లా పోలవరం పంచాయితీ ఎడ్లగూడెం గ్రామానికి చెందినవాడు. నాగబాబుకి ఒక తమ్ముడు చెల్లి ఉన్నారు. కొద్దికాలం కిందటే చెల్లికి పెళ్లి కూడా చేశాడు. ఫ్లిప్కార్ట్ లో పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఉదయం 10 గంటలకు రాజమండ్రి బయలుదేరిన అక్క బత్తుల నాగబాబుకు ఆరికిరేవల గ్రామం సమీపంలో ఎదురుగా అతివేగంగా వస్తున్న కారు డీ కొండంతో తీవ్ర గాయాలు పాలై మృత్యువుతో పోరాడి అక్కడకక్కడే మృతి చెందాడు. సమాచారం తెలిసిన వెంటనే తన కుటుంబ సభ్యులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని నాగబాబుని చూచి తీవ్ర ఆవేదనకు గురయ్యారు. శుక్రవారం సాయంత్రం పోస్టుమార్టం అనంతరం మృతుడ మృతదేహం పోలవరం చేరుకుంది. దీంతో ఎడ్లగూడెం గ్రామంలో మృతుడు ఇంటి వద్ద విషాదఛాయలు అలముకున్నాయి.

## నీరు లేక దయనీయంగా తూర్పు తాళ్ళు చెరువు



నరసాపురం రూరల్(వేములదీవి-వెస్ట్) ప్రభాతవార్త : 5 గ్రామాలకు 30 వేల జనాభాకు త్రాగునీరు అందించే తూర్పుతాళ్ళు రక్షిత మంచినీటి పథకం చెరువు పూర్తిగా ఎండిపోవడం సిగ్గుచేటని సి.పి.ఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కవురు పెద్దిరాజు విమర్శించారు.ఈ మేరకు శుక్రవారం వేములదీవి వెస్ట్ గ్రామ సచివాలయం కార్యాలయం వద్ద స్థానిక మహిళలు ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్లే తూర్పుతాళ్ళు కుళాయి చెరువు ఎండిపోయిందని అన్నారు.కాలువ నీటిని చెరువులో నింపకుండా యదేచ్ఛగా కుళాయిలకు సరఫరా చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రజల ఆరోగ్యంపై అలసత్వం తగదని హితవు పలికారు.గొందిమూల ఏరియాలో పైపులైన్లు సక్రమంగా లేకపోవడం వల్ల నెల రోజులుగా నీరు అందడం లేదని అన్నారు.తీర ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చడానికి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కవురు కొండాలమ్మ,పూదిండి అంజమ్మ,బొక్కా సుశీల,ముచ్చు అంజమ్మ,మామిడిశెట్టి పద్మ,తుమ్మా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### పాలకొల్లు లో అల్లూరి ముగింపు సభ





పాలకొల్లు...ప్రభాతవార్త : అల్లూరి సీతారామరాజు ముగింపు ఉత్సవాలలో భాగంగా శుక్రవారం క్షత్రియ కళ్యాణ మండపం నందు కరపత్రాలు పెద్దలతో కలసి విడుదల చేశారు. జూలై 9వ తేదీన అల్లూరి సీతారామరాజు జయంతి ముగింపు ఉత్సవాలు నేపథ్యంలో ఈ కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సత్యనారాయణ రాజు. గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు. డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ. ఆడిటర్ రామరాజు. పొత్తూరి రామాంజనేయ రాజు తదితరులు పాల్గొన్నారు.

## చాట్రాయి ఎస్ఐ గా స్వామి

చాట్రాయి, జులై 7, ప్రభాతవార్త : చాట్రాయి ఎస్సై గా కె.సిహెచ్. స్వామిశుక్రవారం బాధ్యతలు చేపట్టారు. భీమవరంలో ఎస్సైగా పనిచేస్తున్న స్వామి బదిలీపై చాట్రాయి స్టేషన్ కు వచ్చారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మండలంలో కోడిపందాలు పేకాటలపై ఉక్కు పాదం మోపుతామని చెప్పారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని చెప్పారు.

## వై.యస్. రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమంలో పాల్గొనాలి

ఉండి .జులై 7.ప్రభాతవార్త : ఈనెల 8వ తేదీన ఉండి పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జరిగే రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమంలో వైసిపి ప్రజాప్రతినిధులు ,రాజకీయ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని ఉండి నియోజకవర్గ ఇన్చార్జి నరసింహారాజు పిలుపునిచ్చారు . ఈ మేరకు నరసింహారాజు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు . ఉదయం ఎనిమిదిన్నర గంటలకు వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ,పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్దకు సకాలంలో చేరుకోవాలని తెలిపారు .

## ఘనంగా వైసీపీ నాయకుని తనయుడి పుట్టిన రోజు వేడుక




జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంకు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు తల్లాడ సత్తిపండు తనయుడు నేతాజీ శ్రీను పుట్టిన రోజు వేడుక శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకుడు పెంటయ్య, నాయకులు మేడవరపు విద్యాసాగర్, బీవీఆర్.చౌదరి, పిపిఎన్.చంద్రరావు, ముప్పిడి వీరాంజనేయులు, బత్తిన చిన్న, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం నిధులు తోడ్పాటు



కైకలూరు జులై 7(ప్రభాతవార్త) :ప్రజల మౌళిక అవసరాలు తీర్చడంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు తోడ్పాటు నందిస్తున్నాయని కైకలూరు ఎమ్మెల్యే డిఎన్నార్ అన్నారు. శుక్రవారం కైకలూరు వైఎస్ఆర్ కాలనీ లో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.25. 65 లక్షల వ్యయంతో నిర్మించబోయే 6 సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఎంపిపి అడివి వెంకట కృష్ణ మోహన్, సర్పంచ్ నవరత్న కుమారి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జగనన్న.... జయమంగళకు ఎంపీ టికెట్ కేటాయించరూ



కైకలూరు జులై 7 (ప్రభాతవార్త) కొల్లేటి ప్రజలను అత్యంత ఆదరణతో చూస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కొల్లేరు నుంచి జయమంగళ వెంకటరమణకు ఎమ్మెల్సీ ఇచ్చి కొల్లేటి వాసులకు గుర్తింపునిచ్చారని, అదే విధంగా ఏలూరు జిల్లా సమస్యలను,కొల్లేటి ప్రజల కష్టాలను ఢిల్లి గడ్డపై వినిపించేందుకు వచ్చే ఎన్నికల్లో జయమంగళ కు ఏలూరు ఎంపీ టికెట్ కేటాయించాలని వైసీపీ నాయకులు, కొల్లేరు నేత మోరు రామరాజు శుక్రవారం ఓ వీడియో విడుదల చేసి జగనన్నకు విన్నవించుకున్నారు. ఏలూరు జిల్లాలో 7 నియోజకవర్గాలు ఉన్నాయని అందులో 4 నియోజకవర్గాల్లో బడుగు బలహీన వర్గాల ఓట్లు అత్యధికంగా వున్నాయని, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ కు వచ్చే ఎన్నికల్లో ఎంపీ టికెట్ కేటాయిస్తే మేమంతా కలిసికట్టుగా బంపర్ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. అలా అని ప్రస్తుతం ఉన్న ఎంపీని కించపరచడం కాదని మా సమస్యలను తెలుపుకునెందుకే జయమంగళకు ఎంపీ టికెట్ కోరామన్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కొల్లేరు సరస్సులో మూడో కాంటూరు కుదించాలన్నా ఇక్కడ ప్రజలు గొంతును దేశస్థాయిలో వినిపించాలన్నా ఓ నాయకుడు అవసరమని అలాంటి నేతే జయమంగళ వెంకట రమణ అని అలాంటి వ్యక్తికి ఏలూరు ఎంపీ టికెట్ ఇచ్చే విధంగా రాష్ట్రంలోని 151 మంది ఎమ్మెల్యేలు, 23 మంది ఎంపీలు కృషి చేయాలని కొల్లేరు నేత రామరాజు కోరారు.

## నేడు జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీలో అభివృద్ధి పనులకు శ్రీకారం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జంగారెడ్డిగూడెం మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్ శుక్రవారం పాలకవర్గ సభ్యులకు ఆహ్వానం పంపించారు. దీనిలో భాగంగా రోడ్లు,డ్రైయిన్ల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్, చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, మున్సిపల్‌చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి పాల్గొంటారన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే అభివృద్ధి కార్యక్రమాలు మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతాయన్నారు. 12, 11, 9, 10, 7, 6, 26,25, 2వ వార్డులలో సీసీ రోడ్ల ప్రారంభం, శంకుస్థాపనలకు రూ.కోటి 63లక్షల 50వేలతో అభివృద్ధి పనులు జరగనున్నాయి.

**పురపాలక సంఘ కార్యాలయ నామకరణ బోర్డు :**
జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ కార్యాలయ భవనానికి స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి పేరుతో నామకరణ బోరుడ ఏర్పాటు చేయనున్నారని తెలిసింది. అంతే కాకుండా కార్యాలయానికి లిఫ్టు సౌకర్యంతో పాటు కార్యాలయం వద్ద స్టోర్ రూమ్‌లు నిర్మాణానికి రూ.48లక్షలు కేటాయించారు. మొత్తమ్మీద రూ.2.11కోట్లతో అభివృద్ధి పనులకు ఒకే రోజు జరగడం పురపాలక సంఘ చరిత్రలో ఇదే ప్రథమం.

## తెదేపాతోనే గిరిజనుల అభివృద్ధి - తోట సీతారామలక్ష్మి.



భీమవరం జులై 7 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో గిరిజన పల్లెలు అభివృద్ధికి విశేష కృషి చేశారని మారుమూల గ్రామాల ప్రాంతాలకు సిమెంట్ రోడ్లు కరెంటు సరఫరా మంచినీటి సరఫరా ద్వారా గిరిజనులకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలుచేసి వారికి సబ్సిడీతో ఆర్థిక రుణసాహాయం అందించారని తెలిపారు. ఈరోజు జిల్లా టిడిపి కార్యాలయంలో భీమవరం నియోజకవర్గ ఎస్టీ సెల్ కార్యవర్గం నియామకం సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు సీతారామలక్ష్మీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే గిరిజనుల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.భీమవరం నియోజకవర్గ పరిశీలకుడు రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ వైయస్ జగన్ ప్రతిపక్ష నేతగా తాను అధికారంలోకి వస్తే గిరిజనుల ప్రాంతాలను అభివృద్ధి చేస్తానని అధికారంలోకి వచ్చాక వారి ప్రాంతాలలో ఇసుక మట్టి గనుల మాఫియాల ద్వారా గిరిజనల అభివృద్ధిని నిర్వీరం చేశారని విమర్శించారు.జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బండి రాజేష్ మాట్లాడుతూ ఎస్టి కులాలలోని అనేక జాతులకు టిడిపిలో పదవులు ఇచ్చినటువంటి తోట సీతారామలక్ష్మికు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ వీరవాసరం మండల అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ ఉపాధ్యాక్షుడు యరకరాజు గోపాలకృష్ణరాజు భీమవరం మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు రేవు వెంకన్న కౌరు పృథ్వీశంకర్ ఐటీడీపీ అధ్యక్షుడు బొడ్డు మోహన్ భీమవరం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రమణ్య రాజు గూడూరు సుబ్బారావు భీమవరం నియోజవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బండి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిగా నలగొండల ఏసు మరియు 17 మంది కార్యవర్గ సభ్యులు నియమితులయ్యారు.

### మోడీ పాలనలో భారత్ విదేశాలకు ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి చేరింది



**ప్రభాతవార్త-ఏలూరు** :మేకింగ్ ఇన్ ఇండియా ద్వారా దేశంలో పరిశ్రమల స్థాపన పెరిగి తయారైన ఉత్పత్తులు విదేశాలకు పెద్దఎత్తున ఎగుమతులు చేసే స్థాయికి భారత్ చేరిందని మోడీ 9 సంవత్సరాల ప్రచార కమిటీ గోదావరి జోనల్ ఇంచార్జ్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల సేవ, సుపరిపాలన, కార్యక్రమంలో భాగంగా ఏలూరు అంబికా ఫ్లేవర్స్ లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విక్రమ్ కిషోర్ అధ్వర్యంలో జిల్లా స్థాయి వ్యాపారవేత్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తోందని అన్నారు. ప్రతిష్ఠాత్మక “పీఎం గతిశక్తి” ద్వారా 100 లక్ష కోట్ల రూపాయలతో దేశంలోని కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు, వాడరేవుల అభివృద్ధి, రైల్వే లైన్ల విస్తరణ వేగంగా జరుగుతున్నాయని, వర్తకులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నారన్నారు. డిజిటల్ చెల్లింపుల ద్వారా వ్యాపార రంగంలో పెనుమార్పులకు నాంది పలికారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అంబికకృష్ణ మాట్లాడుతూ సులభంగా రుణాలు పొందేందుకు ముద్ర లోన్లు ఏర్పాటు చేయడంతో పాటు వ్యాపారాలు, పరిశ్రమల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో రాయతీలతో కూడిన పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ వ్యాపారవేత్త వేణు గోపాల్ లునాని, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు నేరళ్ళ రాజేంద్ర, బీజేపీ జిల్లా అధ్యక్షులు సుధాకర్ కృష్ణ, మాటూరి ప్రసాద్, పలువురు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## జూట్ మిల్ కార్మికులకు రావాల్సిన నష్టపరిహారం అందించండి : కలెక్టర్ వెంకటేష్



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరులోని శ్రీ కృష్ణ జ్యూట్ మిల్ ను మూసివేసిన కారణంగా కార్మికులకు చట్టపరంగా రావలసిన నష్టపరిహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ యాజమాన్యాన్ని ఆదేశించారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం శ్రీ కృష్ణ జ్యూట్ మిల్ యాజమాన్యం మరియు కార్మిక సంఘాల నాయకులతో కార్మికులకు చెల్లించవలసిన నష్టపరిహారం అంశాలపై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ కార్మిక శాఖ సంయుక్త కమీషనర్ మరియు కార్మిక సంఘాల నాయకులతో 2023వ సంవత్సరం జూన్ 22వ తేదీన కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి కార్మికులకు నష్ట పరిహారం అందించాలన్నారు. శ్రీ కృష్ణ జ్యూట్ మిల్ లో ఉద్యోగం కోల్పోయిన వారిలో ఆసక్తి ఉన్నవారికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తామని, వారికి కొత్తూరు జ్యూట్ మిల్ లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని యాజమాన్యాన్ని కలెక్టర్ కోరారు. కార్మిక శాఖ ఉప కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ 2023 జూన్ 1 వ తేది వ తేదీ నాటికి కంపెనీ మాస్టారు రోల్స్ లో ఉన్న కార్మికులకు ఈ ఒప్పందం వర్తిస్తుందని, పర్మినెంట్, రెజోయిన్డ్ కార్మికులకు చెల్లించాలవేసిన పిఎఫ్, గ్రాట్యుటీలతో పాటు మూడున్నర నెలల జీతం (ఫిబ్రవరి, 2022 చెల్లించిన జీతంతో కలుపుకొని) మరియు సంవత్సరానికి 3 వేల రూపాయలు చొప్పున పనిచేసిన కాలానికి సర్వీస్ కాంపెన్సేషన్ గా చెల్లించాలన్నారు. బదిలీ కార్మికులకు వీటిలో 50 శాతం చెల్లించాలన్నారు. వీటితో పాటు మరికొన్ని అంశాలపై అంగీకారం కుదిరిందని, వీటిని అంగీకారం కుదిరిన తేదీ నుండి కార్మికులకు 2 నెలలలోగా కార్మికులకు నగదు చెల్లించుటకు సమయం ఇవ్వడం జరిగిందన్నారు. సమావేశంలో సంస్థ డైరెక్టర్ శివశంకర్ లునాని, మేనేజర్ ఎన్ఏ .సురేష్, హరి, కార్మిక సంఘాల నాయకులు పులి శ్రీరాములు, యు.వెంకటేశ్వరరావు, పాలడుగు మురళీశ్యాం, కొలపల్లి ఉమా శంకర్, బండి వెంకటేశ్వరరావు, జగన్నాధ రావు తదితరులు పాల్గొన్నారు.

## మండవల్లి గ్రామసభ'కు మరోమారు నిరసనసెగ



మండవల్లి జులై 7( ప్రభాతవార్త) : పేదల ఇళ్ల స్థలాల పూడికపై"గ్రామసభ'కు మరోమారు నిరసనసెగ తగిలింది. మండల కేంద్రమైన మండవల్లి గ్రామపంచాయతీ గ్రామసభ సర్పంచ్ వెంద రఘాన్సీ అధ్యక్షతన శుక్రవారం నాగేంద్రస్వామికళ్యాణమండ పం నందునిర్వహించారు. 17 ఏళ్ల క్రితం మండవల్లిలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల పూడికపై, అధికారులు, ప్రజాప్రతినిధులు ఇస్తున్న హామీలు నెరవేర్చ కపోవడం పై లబ్ధిదారులు మూకుమ్మడిగా సభలో ప్రశ్నించడంతో సభ రసాబాసాగా మారింది. స్థలాలను మెరక చెయ్య మని అడుగుతుంటే, అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామానికి దూరంగా ప్రత్తిపాడు గ్రామ సమీపంలో స్థలా లు కేటాయిస్తాం అక్కడకు వెళ్ళండని అంటున్నారని, జాతీయ రహదారి ప్రక్కన ఉన్న స్థలాల్లో పేదలు ఇల్లు నిర్మాణం జరగటం కొందరికి ఇష్టంగా లేదని వాపోయా రు. ఉన్నతాధి కారులుఎవరూ గ్రామసభకు రాకపోవ డంతో ఆవేదన వ్యక్తపరిచి, అధికారులు రానప్పుడు గ్రామసభ వాయిదా వేయాలని,స్థలాల లబ్ధిదారులు, మహిళలు, ప్రజలు సర్పంచిని,కార్యదర్శిని నిలదీశారు. స్థలాలను పూడిక విషయం సరే, ముందు హౌసింగ్ వారి వద్ద ఉన్న ఇళ్ల స్థలాల ఒరిజినల్ పట్టాలను మా కు 13వ తేదీన,జగనన్న సురక్షకార్యక్రమంలోఇప్పిం చాలని డిమాండ్ చేశారు. గత గ్రామసభలో ఇచ్చిన సమస్యలు ఎంతవరకు పరిష్కరించారు. మిగిలినవి ఎప్పుడు పరిష్కరిస్తారు అని సమాధానాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీకి వచ్చిన నిధు లు, జమాకచ్చులపై ఆరాతీశారు.సంత పాట సంవత్స రం కాలంగా నిర్వహించక పోవటంపైన, ప్రకటన హో ర్డింగులు, సెల్ టవర్లపై, పన్నువేయకపోవడంపై, ఇం టి,కొళాయి పన్నులు వసూలుచేయకపోవడంపైపంచా యితీకి వచ్చే ఆదాయం కోల్పోతున్నామనిపలువురు ఆవేదన వ్యక్తం చేశారు. హరిజనవాడలో అభివృద్ధి జరగలేదని పలువురు ధ్వజమెత్తారు. గ్రంథాలయాని కి కేటాయించిన స్థలం ఎన్నో సంవత్సరాలుగా కోర్టు వివాదంలో ఉందని, పోలీస్ స్టేషన్ భవన నిర్మా ణానికి కేటాయించిన ప్రభుత్వం భూమి పక్కనే, గ్రంథా లయా నికి స్థలం కేటాయించాలని, అంబేద్కర్ పేరున కమిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయిస్తూ పంచాయతీ తీర్మానం చేయాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేది క బాధ్యులు ఎల్.ఎస్.భాస్కరరావు,టి అప్పారావు కో రారు.ఎన్ హెచ్ విస్తరణలో3 నెలల నుండి ఆపు చేసి న డ్రైనేజీ నిర్మాణాలను వెంటనే ప్రారంభించడానికి తగు చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీ వ్యవస్థ లేక వీధులు దుర్వాసనతో నిండిన రోడ్లు అపరిశుభ్రంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలు వురు ఆరోపించారు. కార్యదర్శి తోట శ్రీనివాసరావు ప్రారంభించిన గ్రామ సభలో పి ఏ సి ఎస్ అధ్యక్షుడు బి.గోకర్ణ యాదవ్, మెడికల్ ఆఫీసర్, వెటర్నరీ అధికా రి, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితర అధికారులు. గ్రామ ఓటర్లైన, బండి రంగారావు, గ్రామ ప్రముఖుడు మెండ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అండ ఉంటే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



కోటపాడు( చాట్రాయి ) జులై 7, ప్రభాతవార్త : ప్రజల అండదండలు పుష్కలంగా ఉంటే కోటపాడు గ్రామాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతానని గ్రామ సర్పంచ్ పర్సా సత్యనారాయణ చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వహించగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో తనకు ఏకగ్రీవసర్పంచిగా ఎన్నిక చేశారని గ్రామస్తులకు రుణపడి ఉంటారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టడమే కాకుండా అమలు చేస్తున్నారని దీన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని అయితే ఇంకా చేయాల్సింది చాలా ఉందని ప్రభుత్వం సహాయం కోసం అర్జీలు సమర్పించానని చెప్పారు. ముఖ్యంగా గ్రామాల్లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని ఈ సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నానని చెప్పారు. సంక్షేమ పథకాలు అమలులో పార్టీలతో పని లేకుండా చేస్తున్నామని ఎవరికైనా అందకుంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల ప్రజలకు అందాల్సినవి కొంతమందికి అందట్లేదని వాటిని పరిష్కరించాలని అధికారులను కోరారు. నాడు నేడు పేరుతో పాఠశాలలో రూపు మారిపోయాయని తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు. ప్రభుత్వం పుస్తకాలతో పాటు, యూనిఫారం, బూట్లు ఇస్తున్నారని,చక్కని భోజనం కూడా పెడుతున్నారని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చానని ఉన్నత చదువు చదివినప్పటికీ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఉన్నానని చెప్పారు. గ్రామంలో రెవెన్యూ సమస్యలు కొద్దిగా ఉన్నాయని ఒక వారం రోజులు పాటు సర్వేర్ ని రెవెన్యూ కార్యదర్శిని తమ గ్రామానికి కేటాయించాలని కోరారు. రైతుల సమస్యలు పరిష్కరిస్తే రైతు భరోసా పడుతుందని దీనికి తాసిల్దార్ అనుమతి ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన తహసిల్దార్ విశ్వనాధరావు మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు లేకుండా చేస్తానని అధికారులను నియమిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నెహ్రూ బాబు, ఎండిఓ దుర్గాప్రసాద్, వైద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో లక్ష్మి కుమారి, ఏపిఎం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.